# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




## ఆరోగ్య ఉద్యమంలా
# యోగాంధ్ర

- జిల్లాకో ప్రత్యేక థీమ్... టూరిజం ప్రాంతాల్లోనూ వేదికలు
- యోగా నెలగా జూన్
- ఈ నెల 7 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు
- 21న కోటి మందితో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం



3

సంపూర్ణ శారీరక, మానసిక దృఢత్వమే ప్రగతికి అసలైన మూలస్తంభం. 'ఆరోగ్యాంధ్ర' లేనిదే 'స్వర్ణాంధ్రప్రదేశ్' సాధ్యం కాదు... అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా 'యోగాం ధ్ర-2026' మహోత్కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నట్టు ఆయన ప్రకటించారు. ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని... 'యోగా ఫర్ హెల్తీ ఏజింగ్' (ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా) అనే ప్రత్యేక థీమ్‌తో నిర్వహించబోయే భారీ కార్యాచరణను బుధవారం ఆయన అమరావతిలో మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సాగే ఈ మెగా డ్రైవ్‌లో కనీసం కోటి మంది భాగస్వామ్యమయ్యేలా ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. రాజధాని అమరావతి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేస్తూ కృష్ణా నది వెస్ట్ బైపాస్ రోడ్డుపై 25వేల మందితో మెగా ఈవెంట్ నిర్వహిస్తామన్నారు. ప్రతి జిల్లాకు ఒక థీమ్‌తో పాటు ఉండవల్లి గుహలు, శ్రీశైలం వంటి ప్రముఖ పర్యాటక, చరిత్రాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక వేదికలు ఏర్పాటు చేసి 'యోగా-టూరిజాన్ని' ప్రోత్సహిస్తామని సీఎం చెప్పారు.



# మాస్కోలో మంత్రి నారా లోకేష్

## రష్యా దిగ్గజాలతో వరుస భేటీలు

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక భవిష్యత్తును మార్చే సరికొత్త సాంకేతిక విప్లవానికి మాస్కో వేదికగా ఐటీ, విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పునాది వేశారు. రష్యా పర్యటనలో భాగంగా కేవలం పెట్టుబడుల సేకరణే కాకుండా ఆ దేశంలో ఉన్న ప్రపంచ స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీ కండక్టర్లు, రోబోటిక్స్, అధునాతన రవాణా సాంకేతికతలను ఏపీకి తీసుకురావడమే లక్ష్యంగా అడుగులు వేశారు. అమరావతి స్మార్ట్ సిటీ, వైజాగ్ హైటెక్ కారిడార్, నెల్లూరు-తిరుపతి పారిశ్రామిక క్లస్టర్లలో రష్యన్ భాగస్వామ్యం కోసం ఆయా రంగాల్లో అగ్రగామి సంస్థలైన స్బేర్ బ్యాంక్, రస్‌కెమ్, ఎలిమెంట్ గ్రూపుల అధినేతలు, సీఈవోలతో భేటీ అయ్యారు. మాస్కోలోని అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్టు డెవలప్‌మెంట్ సెంటర్‌ను సందర్శించి పనితీరు అద్భుతమని ప్రశంసించారు.

- వివరాలు లోపల పేజీల్లో..

# హెల్తీ సిటిజన్స్‌తోనే వెల్తీ నేషన్ నిర్మాణం

- ఇంటి దగ్గరకే అత్యుత్తమ వైద్య సేవలు అందించేలా 'సంజీవని'
- కార్పొరేట్ ఆస్పత్రుల్లో యోగా శిక్షణకు ప్రత్యేక సెల్
- యూరియా వాడకం తగ్గితే మెరుగ్గా ప్రజారోగ్యం
- లలితా పీవీఎస్ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు

2





## ప్రపంచ సైకిల్ దినోత్సవ శుభాకాంక్షలు

ప్రపంచవ్యాప్తంగా ఉన్న సైక్లిస్టులకు, సైక్లింగ్ ప్రేమికులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. సరళమైన, అందరికీ అందుబాటులో ఉండే, అత్యంత నమ్మకమైన, పర్యావరణ అనుకూలమైన రవాణా సాధనంగా సైకిల్ గొప్పతనాన్ని ఈ రోజు చాటిచెబుతోంది. మెరుగైన ఆరోగ్యం, పచ్చని భవిష్యత్తు కోసం సైకిల్ పాత్ర ఎంతో కీలకమైనది.
'ఎక్స్'లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

## టూరిజం హబ్‌గా పోలవరం ప్రాజెక్ట్



- స్పిల్ వేకు దిగువున బ్రిడ్జి నిర్మాణం
- ఏలూరు, కొవ్వూరు, రాజమండ్రి
- హైవే కనెక్టివిటీకి రూపకల్పన
- పుష్కరాల నాటికి పనులు పూర్తి
- మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష

- వివరాలు 9 లో..

## జీవ వైవిధ్య మండలి కీలక నిర్ణయాలు



- పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ప్రగతిపై కార్యాచరణ
- పట్టణ ప్రాంతాల కూడళ్ల వద్ద మైక్రో ఫారెస్ట్‌లు
- మంగళగిరి, తిరుపతిల్లో జీవ వైవిధ్య పార్కులు

9

## గొడ్డలి పోటు... వెన్నుపోటు...
# పేటెంట్ జగన్‌దే

గొడ్డలి పార్టీకి నరకడం, చంపడం, వేట్లు వేయడం బాగా తెలుసు. నాడు గద్దెనెక్కడం కోసం సొంత బాబాయినే లేపేసి, గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించిన వాళ్లు... నేడు అసూయ, ద్వేషంతో డైవర్షన్ కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధిపై వక్రభాష్యాలతో మరో ఫేక్ బుక్‌లెట్ విడుదల చేసి ప్రజల్ని బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త.!



7



# హెల్తీ సిటిజన్స్‌తోనే వెల్తీ నేషన్ నిర్మాణం

- ఇంటి దగ్గరకే అత్యుత్తమ వైద్య సేవలు అందించేలా 'సంజీవని'
- కార్పొరేట్ ఆస్పత్రుల్లో యోగా శిక్షణకు ప్రత్యేక సెల్
- యూరియా వాడకం తగ్గితే మెరుగ్గా ప్రజారోగ్యం
- లలితా పీవీఎస్ ఆస్పత్రి ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



గుంటూరు (చైతన్యరథం): హెల్తీ సిటిజన్సే.. వెల్తీ నేషన్ నిర్మించగలరని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. అందుకే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధనలో ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. బుధవారం సీఎం గుంటూరు జిల్లాలో పర్యటించారు. లలితా పీవీఎస్ హాస్పిటల్‌ను ప్రారంభించి పరిశీలించారు. 600 పడకలతో అత్యాధునిక టెక్నాలజీతో నిర్మించిన లలితా ఆసుపత్రి యాజమాన్యాన్ని అభినందించారు. మొత్తంగా 32 విభాగాలకు సంబంధించి ఒకేచోట వైద్య సేవలు అందించేలా ఆస్పత్రి నిర్మించడంపై హర్షం వ్యక్తం చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రారంభోత్సవంలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... 'ఆరోగ్యానికి మించిన ఆస్తి ఉండదు. సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నవారే నిజమైన ధనవంతులు. వేల కోట్ల రూపాయలున్నా, భవంతులున్నా, ఆరోగ్యం లేకపోతే ఉపయోగం లేదు. సంజీవని ప్రాజెక్టును ప్రభుత్వం త్వరలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తుంది. పైలెట్ ప్రాజెక్టును చిత్తూరు జిల్లాలో ఇప్పటికే అమలు చేస్తున్నాం. ఇది కంప్లీట్ హెల్త్ కేర్ ప్రోగ్రాం. ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ రికార్డులు తీసుకొస్తున్నాం. అత్యుత్తమ వైద్య విధానాలను ప్రజల ఇళ్ల దగ్గరకే అందుబాటులోకి తెచ్చేలా సంజీవని పనిచేస్తుంది. ప్రిడెక్టివ్, ప్రివెంటివ్, క్యూరేటివ్ విధానాన్ని అమలు చేస్తున్నాం. 42 రకాల వైద్య పరీక్షలను ఇంటి దగ్గరే చేస్తాం. ఏ మందులు వేసుకోవాలి, ఎప్పుడు ఆసుపత్రులకు రావాలనే అంశాలను కూడా సంజీవని ద్వారా ప్రజలకు గైడ్ చేస్తాం. త్వరలో యూనివర్సిల్ హెల్త్ పాలసీ తీసుకొస్తున్నాం. ఒకొక్కరికి రూ. 2.50 లక్షల విలువైన వైద్యం ఉచితంగా అందిస్తాం.' అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి రాకూడదు

'తినే తిండి, మన పరిసరాలు, మన ఆలోచనా విధానం చాలా ముఖ్యం. ప్రభుత్వం ఎన్ని వైద్య సేవలు అందించినా, ఆసుపత్రులు కట్టినా ప్రజలు సరైన ఆహార నియమాలు పాటించాలి. అప్పుడే అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కావు. మంచి అలవాట్లు, ఆహారం, వ్యాయామం ఆరోగ్యానికి పనికొస్తాయి. ఫుడ్ మెడిసిన్... కిచెన్ ఫార్మసీ. మనం తినే ఆహారమే మనల్ని రక్షిస్తుంది. ఒకప్పుడు కావాల్సిన పంటలను ఎరువులు లేకుండా పండించారు. కానీ ఈరోజు మొత్తం యూరియా వాడుతున్న ఆహారం తీసుకుంటున్నాం. ఇది ఆరోగ్యానికి మంచిది కాదు. తెలిసీతెలియక ఎక్కువగా క్రిమి సంహారక మందులు వినియోగిస్తున్నారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం కారణంగా చాలా మందికి ఆరోగ్య సమస్యలు వచ్చాయి. ప్రజల జీవితాలతో చెలగాటమాడారు.' అని చంద్రబాబు చెప్పారు.

## రాష్ట్రంలో అత్యుత్తమ ఆరోగ్య సేవలు అందిస్తాం

'హైదరాబాద్‌లో ఒకప్పుడు నిమ్స్, ఉస్మానియా, గాంధీ ఆసుపత్రులతో పాటు ఇతర చిన్న ఆసుపత్రులు మాత్రమే ఉండేవి. హైదరాబాద్‌లో మెరుగైన వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు... నాడు హెల్త్ టూరిజాన్ని ప్రమోట్ చేశాం. దేశంలో ఎక్కడినుంచైనా ఇప్పుడు హైదరాబాద్ వచ్చి ట్రీట్మెంట్ చేయించుకునే పరిస్థితి నెలకొంది. ఏపీని కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. బెస్ట్ హాస్పటళ్లను రాష్ట్రానికి రప్పిస్తున్నాం. టెక్నాలజీతో వైద్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నాం. హైదరాబాద్ తరహాలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు మెరుగైన వైద్య చికిత్స కోసం అమరావతి వచ్చేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. కార్పొరేట్ ఆస్పత్రుల్లో యోగా శిక్షణ ఇచ్చేందుకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయాలి. ప్రజలకు వైద్యారోగ్య సేవలు అందించే విషయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ చక్కగా పని చేస్తున్నారు. టెక్నాలజీని వైద్యారోగ్య రంగానికి అనుసంధానం చేసేలా ఆయన కృషి చేస్తున్నారు. హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాల్లో కాకుండా అమరావతిలో ఆస్పత్రి నెలకొల్పిన లలితా హాస్పిటల్స్ యజమాన్యాన్ని అభినందిస్తున్నాను. దశాబ్దాలుగా వైద్య రంగంలో లలితా గ్రూప్ ఉంది. గుంటూరులో ఇలాంటి అత్యాధునిక ఆసుపత్రిని ప్రారంభించుకోవడం సంతోషకరం. బ్రాండ్ ఎస్టాబ్లిష్ చేస్తే దానికి తిరుగుండదు అనడానికి లలితా ఆసుపత్రే ఒక నిదర్శనం. ప్రజల్లో నమ్మకం, విశ్వసనీయత కలగాలి... అప్పుడే ఏ వ్యవస్థకైనా మనుగడ. ఏడు ఎకరాల్లో 600 పడకలతో లలితా ఆసుపత్రి ఏర్పాటైంది. 32 విభాగాలకు సేవలందించే ఏకైక సెంటర్. కార్డియాలిజీ, న్యూరాలజీ, జాయింట్ రీప్లేస్మెంట్ వంటి సేవలను ఇక్కడ అందిస్తారు. ల్యాండ్ మార్క్ సంస్థగా లలితా ఆసుపత్రి మారుతుంది.' అని ముఖ్యమంత్రి అన్నారు.











# ఆరోగ్య ఉద్యమంలా 'యోగాంధ్ర'

- జిల్లాకో ప్రత్యేక థీమ్... టూరిజం ప్రాంతాల్లోనూ వేదికలు
- యోగా నెలగా జూన్
- ఈ నెల 7 నుంచి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు
- 21న కోటి మందితో 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం
- పవన్‌కళ్యాణ్‌పై తెలంగాణ నేతల వ్యాఖ్యలు సరికావు
- తమిళనాడులో నాతో సహా వివిధ రాష్ట్రాల నేతలు ప్రచారం చేయలేదా?
- ఏ ప్రాంతానికి ఎవరేం చేశారో ప్రజలకు తెలుసు
- డీఎస్సీ నిర్వహణ టీడీపీ బ్రాండ్
- మంచి పనులపై బురదచల్లడమే కొందరు పనిగా పెట్టుకున్నారు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. కోటి మందితో ఈ నెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా యోగా డే నిర్వహిస్తామని వెల్లడించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర-2026 నిర్వహణపై సీఎం బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఇటీవల జరుగుతున్న పరిణామాలపై అడిగిన ప్రశ్నలకు స్పందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... 'భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన జీవన విధానం యోగా. జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడి, ఆందోళనలు, అనారోగ్య సమస్యలకు యోగా బెస్ట్ మెడిసిన్. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఆధ్యాత్మిక వికాసాన్ని అందించే సమగ్ర ఆరోగ్య సాధన యోగా. యోగాను మన జీవన విధానంలో భాగం చేసేందుకు యోగాంధ్ర ద్వారా ప్రయత్నిస్తున్నాం. ఈ ఏడాది కూడా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'యోగాంధ్ర-2026' నిర్వహిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా కోటి మందిని భాగస్వామ్యం చేయడమే లక్ష్యం. ఈ ఏడాది 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవ థీమ్ Yoga for Healthy Aging. వృద్ధాప్యంలోనూ ఆరోగ్యంగా జీవించేందుకు యోగాను అనుసరించాలని చెప్పడమే దీని ఉద్దేశం. ఇది ఒక్కరోజు కార్యక్రమం కాదు. ప్రతి ఇంట్లో, ప్రతి వ్యక్తి నిత్య సాధనగా అలవాటు చేసుకోవాలి. ఆరోగ్యవంతమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి యోగా ఒక శక్తివంతమైన ఉద్యమంగా మారాలి. యోగాంధ్ర-2026ను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాం. గతేడాది స్ఫూర్తిని కొనసాగించాలి. జూన్ 7 నుంచి 20 వరకు 14 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తాం. అమరావతిలో జరిగే ప్రధాన కార్యక్రమంలో కృష్ణానది వెస్ట్ బైపాస్ వంతెనపై 25వేల మందితో యోగా ప్రదర్శన నిర్వహిస్తాం. ప్రతి జిల్లాకు ప్రత్యేక థీమ్ నిర్ణయించాం. ఎన్టీఆర్ జిల్లాలో పోలీసు సిబ్బంది, కోనసీమలో రైతులు వంటి ప్రత్యేక వర్గాలతో కార్యక్రమాలు నిర్వహిస్తాం. ప్రతి జిల్లా కేంద్రంలో 2-3 వేల మంది పాల్గొనేలా కార్యక్రమాలు నిర్వహిస్తాం. రాష్ట్రంలోని 56 ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లోనూ ప్రత్యేక యోగా కార్యక్రమాలు నిర్వహించి యోగా - టూరిజాన్ని ప్రోత్సహిస్తాం. ఉండవల్లి గుహలు, శ్రీశైలం వంటి చారిత్రక ప్రాంతాలు వేదికలుగా ఈ యోగా కార్యక్రమం చేపడుతున్నాం." అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

## విద్యాభ్యాసంతోపాటు యోగాభ్యాసానికి ప్రాధాన్యం

"యువత, మహిళలు, విద్యార్థుల్లో యోగా పట్ల ఆసక్తి పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాం. స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా యోగాను ప్రజారోగ్య ఉద్యమంగా తీర్చిదిద్దుతున్నాం. రాష్ట్రంలో 10లక్షల మంది సర్టిఫైడ్ యోగా సాధకులను తయారు చేస్తాం. ప్రస్తుతం ఉన్న ట్రైనర్ల సంఖ్యను 2.50 లక్షలకు పెంచేందుకు కార్యాచరణ చేపట్టాం. యోగాంధ్ర-2026 విజయవంతం కోసం రూ.10 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాం. జిల్లా స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రచారం, నిర్వహణ ఏర్పాట్లకు ఈ నిధులు వినియోగిస్తాం. అన్ని జిల్లాల కలెక్టర్లకు ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేశాం. యోగాను ఒక్కరోజు కార్యక్రమంగా పరిమితం చేయకుండా 365 రోజుల ఉద్యమంగా కొనసాగిస్తాం. రాష్ట్రంలో ఒక కోటి మంది క్రమం తప్పకుండా యోగా చేసేలా చర్యలు తీసుకుంటాం. ఏపీ యోగా ప్రచార పరిషత్, సంజీవని యాప్, హ్యాబిల్డ్ వాట్సాప్ కమ్యూనిటీల ద్వారా నిరంతర శిక్షణ చేపడుతున్నాం. జూన్ మొత్తాన్ని 'యోగా నెల'గా ప్రకటించాం. దీనిని సక్సెస్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణరాజు సాయం తీసుకుంటున్నాం. ప్రతి ఇంటికీ యోగా చేరేలా ఆయన ప్రత్యేక వీడియోలు రూపొందించారు. సాధారణ యోగా ఆసనాలు, వ్యాధి నివారణ, రోజువారీ సాధన, యోగా సందేహాలకు సమాధానాలు వంటి అంశాలపై 168కు పైగా వీడియోలు అందుబాటులో ఉన్నాయి. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు, టీవీ ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్లు ఉచితంగా ప్రజలకు చేరువ చేయాలి. వాట్సాప్ నెంబరు 81424 04888కు Hi అని మెసేజ్ పంపిస్తే యోగా వీడియోలు వస్తాయి. స్కూళ్లు, కాలేజీల్లో యోగాను చదువులో భాగం చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. చిన్న వయసు నుంచే యోగా అలవాటు చేయగలిగితే ఆరోగ్యవంతమైన తరాన్ని తీర్చిదిద్దగలం. యోగాంధ్ర-2026 కోసం యోగాంధ్ర పోర్టల్‌ను ప్రారంభించాం. yogandhra.ap.gov.in ద్వారా కార్యక్రమాల వివరాలు, వీడియోలు, నమోదు ప్రక్రియ తదితర సమాచారం అందుబాటులో ఉంటుంది. మహిళలు, విద్యార్థుల్లో యోగాపై ప్రత్యేకంగా అవగాహన కల్పిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని సంజీవని ప్రాజెక్టుకు కూడా లింక్ చేసేలా చర్యలు చేపడుతున్నాం. ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఈషా ఫౌండేషన్ సద్గురు జగ్గీవాసుదేవ్, బ్రహ్మకుమారీస్, దాజీ, బాబా రామ్‌దేవ్‌లాంటి విశిష్ట వ్యక్తుల భాగస్వామ్యం తీసుకుంటున్నాం. ప్రకృతి ఆశ్రమం నిర్వహిస్తున్న మంతెన సత్యనారాయణరాజు సేవలను కూడా వినియోగించుకుని యోగాను ఇంటిగ్రేట్ చేస్తాం. మీడియా, సామాజిక మాధ్యమాల ద్వారా ఈ యోగా విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లేలా కార్యాచరణ చేపడుతున్నాం. గత ఏడాది యోగాంధ్ర కార్యక్రమంతో దేశం, ప్రపంచం మొత్తం మనవైపు చూసేలా చేశాం. విశాఖలో ప్రధాని మోదీ సమక్షంలో నిర్వహించిన యోగాంధ్రతో రికార్డులు సృష్టించాం. గతేడాది 2.44 కోట్ల మంది యోగాంధ్రలో పేర్లు నమోదు చేసుకున్నారు. 1.91 కోట్ల మందికి సర్టిఫికెట్లు అందించాం. 1.33లక్షల వేదికలపై 1.53 లక్షల మంది ట్రైనర్లతో నిర్వహించాం. 2.18 కోట్ల మంది వెల్‌నెస్ సెంటర్లు, ఆయుష్ కేంద్రాల ద్వారా క్రమం తప్పకుండా యోగా చేస్తున్నారు. రెండు రాష్ట్రాల్లోని తెలుగువారు ఉపయోగించుకునేలా యోగాంధ్ర పోర్టల్ ఏర్పాటు చేస్తున్నాం. నాణ్యమైన జీవనానికి యోగా మనకు వారసత్వంగా అందిన ఓ అమూల్యమైన సంపద... దానిని అంతా అందిపుచ్చుకోవాలి. ఏపీలో చేస్తున్న ప్రకృతి సేద్యానికి అంతర్జాతీయంగా గుర్తింపు వచ్చింది. ఈ విజ్ఞానాన్ని మనం ప్రపంచానికి అందించేలా చర్యలు చేపడుతున్నాం."అని సీఎం చంద్రబాబు చెప్పారు.

## ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం ఇప్పుడు సాధ్యం కాదు

"తెలంగాణలో పవన్‌కళ్యాణ్‌పై చేసిన వ్యాఖ్యలు సరికాదు. ఇలాంటివి మాట్లాడి లేనిపోని సమస్యలు సృష్టించకూడదు. విభజన జరిగి 12 ఏళ్లు అయ్యింది. రెండు రాష్ట్రాలుగా విడిపోయాం. తెలంగాణలోని కొందరు నాయకులు ఇప్పుడు మాట్లాడి విద్వేషాలు రెచ్చగొట్టలేరు. ఏ ప్రాంతానికి ఎవరేం చేశారో ప్రజలకు తెలుసు. తెలంగాణలోని కొందరు నాయకులు అనవసర అంశాలు మాట్లాడుతున్నారు. నేను తమిళనాడులో ఎన్నికల ప్రచారం చేశాను. అక్కడకి కర్నాటక సహా వివిధ ప్రాంతాలకు చెందిన వారు, జాతీయ స్థాయి నేతలు వచ్చారు. కర్ణాటక నుంచి డీకే శివకుమార్ కూడా వచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతో పాటు బీఆర్ఎస్ ఉంది. బీఆర్ఎస్ నేషనల్ పార్టీ అని ఆంధ్రప్రదేశ్ లో కూడా ఆ పార్టీ శాఖను పెట్టారు. విస్తరిస్తాం అన్నారు. మరి ఇప్పుడు ఎందుకు ఇలా మాట్లాడుతున్నారో అర్థం కావట్లేదు. ఇది కరెక్ట్ కాదు. అమెరికా, ఆస్ట్రేలియా, యూకేల్లో తెలుగువాళ్లు రాజ్యాంగ పదవుల్లో ఉన్నారు. ప్రపంచంలో అన్ని దేశాల్లో మన వాళ్లు పదవులు చేపడుతున్నారు. అక్కడి రాజ్యాంగాల ప్రకారం పని చేస్తున్నారు. ప్రజలకు ఎవరు మంచిగా సేవలందిస్తారో... వాళ్లు ఆయా ప్రాంతాల్లో నాయకులు అవుతున్నారు. అభివృద్ధిలో, ప్రజా సేవలో పోటీ పడాలి. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. ప్రజలకు మంచి చేయడంలో పోటీ పడాలి తప్ప... ప్రజల మధ్య విబేధాలు తేవడం సరికాదు. రెండు ప్రాంతాల్లోనూ అభివృద్ధి జరగాలి. అనసవరంగా వివాదాలు సృష్టించఒం ఎవరికీ మంచిది కాదు."అని చంద్రబాబు చెప్పారు.

## బాగు చేస్తుంటే బురద చల్లుతారు... ఇదీ గొడ్డలి పార్టీ నైజం

"గొడ్డలి పార్టీకి విమర్శలు, విధ్వంసం తప్ప ఏమీ చేతకాదు. ఆరోగ్యకరమైన రాజకీయాలు చేయలేని వారిని ప్రజలు బహిష్కరించాలి. అసత్యాన్ని పదేపదే చెబితే ప్రజలు విశ్వసిస్తారని కొందరు అనుకుంటున్నారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాల నియామకానికి టీడీపీ ఓ బ్రాండ్. ఎన్నికల్లో ప్రకటించి అధికారంలోకి రాగానే మొదటి సంతకం చేసి అత్యంత కట్టుదిట్టంగా నియామకాలు చేపట్టాం. స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు అంటున్నారు. కానీ వారికి క్రీడల్లో ఏమేమి ఉన్నాయో కూడా తెలియకుండా మాట్లాడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కేటగిరీల ఆధారంగా స్పోర్ట్స్ కోటాలో నియామకాలు జరిగాయి. వాళ్ల పేటీఎం బ్యాచ్‌ల ద్వారా లేనిపోని దుష్ప్రచారం చేస్తున్నారు. కొందరు చేస్తున్న దద్దమ్మ పనులకు ప్రజలు ఇబ్బందిపడాలా...? పారదర్శకంగా చేసిన నియామకాలపై దుష్ప్రచారం చేస్తున్నారు. బాధ్యత కలిగిన రాజకీయ పార్టీగా అధ్యయనం చేసి ఆ తర్వాతే మాట్లాడాలి. సాక్ష్యాలు, నిజాలతో అసెంబ్లీలో గట్టిగా పోరాడిన ఘటనలు ఉన్నాయి. కొందరు ఏదేదో మాట్లాడేసి బురద చల్లుతామంటే ఎవరు విశ్వసిస్తారు..? యోగాంధ్ర నిర్వహణకు రూ.10 కోట్లు బడ్జెట్ కేటాయించాం. దానిపైనా విమర్శలా... ప్రభుత్వం చేస్తున్న ప్రతీ మంచి పనినీ విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. దీనికి ప్రజల్లో చైతన్యం తీసుకురావటం తప్ప మరోమార్గం లేదు." అని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

## స్బేర్ బ్యాంక్ గిగావాట్ ఎల్ఎల్ఎం సేవలను

# భారత్‌లో విస్తరించండి



- యాంటీ-ఫ్రాడ్ నెట్‌వర్క్ కోసం సాంకేతిక సహకారం అందించండి
- ఏపీలో ఫార్మా, అగ్రి ఎక్స్‌పోర్టర్లకు వ్యవస్థీకృత రుణాలు అందించండి
- స్బేర్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్ అల్బర్ట్ యెఫిమోవ్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ

మాస్కో: రష్యా ప్రభుత్వ నియంత్రిత ప్రముఖ రిటైల్ బ్యాంకింగ్ సంస్థ స్బేర్ బ్యాంక్ (Sber bank) సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ యెఫిమోవ్ (Mr Albert Yefimov)తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మాస్కోలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... "వెస్ట్రన్ ప్లాట్‌ఫాంలకు సురక్షితమైన లోకలైజ్డ్ జనరేటివ్ ఏఐ ప్రత్యామ్నాయ వ్యవస్థను అందించిన తరహాలోనే భారతదేశంలో బ్యాంకింగ్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్,రిటైల్ రంగాలకు స్బేర్‌బ్యాంక్ గిగాచాట్ ఎల్ఎల్ఎంను విస్తరించండి. జాతీయ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (UPI) నెట్‌వర్క్ భద్రతను పటిష్టం చేస్తూ స్బేర్ బ్యాంక్ యొక్క అడ్వాన్స్డ్ వాయిస్ రికగ్నిషన్ & బయోమెట్రిక్ యాంటీ-ఫ్రాడ్ నెట్‌వర్క్‌ను భారతదేశ బ్యాంకింగ్ మౌలిక సదుపాయాల్లో ఇంటిగ్రేట్ చేసేలా సాంకేతికసహకారం అందించండి. భారత్‌లో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యకలాపాలను ఆప్టిమైజ్ చేయడానికి కొనసాగుతున్న స్మార్ట్ సిటీ మిషన్‌లో భాగంగా స్బేర్ బ్యాంక్ ప్రిడిక్టివ్ అనలిటిక్స్, స్మార్ట్ ట్రాన్సిట్ సర్వైలెన్స్, డిజిటల్ సేఫ్టీ సిస్టమ్‌లను విస్తరించండి. ప్రపంచస్థాయి సాఫ్ట్‌వేర్, ఏఐ ఇంజనీర్లకు వేగంగా శిక్షణ ఇవ్వడానికి స్బేర్ బ్యాంక్ గేమిఫైడ్, పీర్-టు-పీర్ "స్కూల్ 21" కోడింగ్ అకాడమీలను భారతదేశంలోని ప్రధాన విద్యా కేంద్రాల్లో ఏర్పాటు చేయండి. వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నంలో ఫార్మా, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతిదారుల సౌలభ్యం కోసం దూర ప్రాంతాలకు రూపాయి- రూబుల్ వాణిజ్య అనుమతులు, వ్యవస్థీకృత రుణాలు అందించాలి" అని విజ్ఞప్తి చేశారు.

ఇందుకు స్బేర్ బ్యాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్ యెఫిమోవ్ స్పందిస్తూ... తమ బ్యాంక్ భారత్‌లోని న్యూఢిల్లీ కార్యాలయం ద్వారా ద్వైపాక్షిక కమర్షియల్ ఫైనాన్స్, కార్పొరేట్ బ్యాంకింగ్ కార్యకలాపాలు, భారత్-రష్యా క్లయింట్ డెలివరీ సేవలు అందిస్తోందని చెప్పారు. బెంగళూరులోని తమ ఐటీ హబ్ సరిహద్దు వాణిజ్య పరిష్కారాలు, రూపాయి-రూబుల్ యంత్రాంగాలకు సమన్వయ కేంద్రంగా పనిచేస్తోందన్నారు. న్యూఢిల్లీ, ముంబైల్లోని శాఖలు వ్యూహాత్మక వాణిజ్య కారిడార్లలో మౌలిక సదుపాయాల పెట్టుబడికి గేట్‌వేలుగా పనిచేస్తున్నాయని తెలిపారు. కీలక వాణిజ్య డెస్కల ట్రెజరీ కార్యకలాపాలు, కార్పొరేట్ రుణాల మంజూరు, ఎంటర్‌ప్రైజ్ క్లయింట్ల కోసం ఏఐ-ఆధారిత డేటా విశ్లేషణలను నిర్వహిస్తున్నామన్నారు. స్బేర్ బ్యాంక్ గ్లోబల్ బ్యాంకింగ్ నెట్‌వర్క్ ద్వారా మాసివ్ లిక్విడిటీ, అడ్వాన్స్డ్ డిజిటల్ సెక్యూరిటీ, ఇంటర్నేషనల్ ట్రేడ్ కన్సల్టెన్సీ సేవలను అందిస్తున్నామని చెప్పారు. మంత్రి నారా లోకేష్ చేసిన ప్రతిపాదనలను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు.


### స్బేర్ బ్యాంక్ గురించి...

స్బేర్ బ్యాంక్... రిటైల్ బ్యాంకింగ్, క్లౌడ్ సేవలు, ఏఐ రంగాలకు విస్తరించిన ప్రభుత్వ నియంత్రణలోని ఒక ప్రధాన బ్యాంకు. మాస్కో కేంద్ర కార్యాలయంగా పనిచేస్తున్న ఈ బ్యాంకు 110 మిలియన్లకు పైగా రిటైల్, 3.5 మిలియన్ల కార్పొరేట్ ఖాతాదారులను కలిగి ఉంది. ప్రపంచవ్యాప్తంగా 2.87 లక్షల మంది ఉద్యోగులున్న ఈ బ్యాంకు 2025 ఆర్థిక సంవత్సరంలో 15.6 ట్రిలియన్ రూబుల్స్ (రూ.2.07 లక్షల కోట్లు) ఆదాయాన్ని ఆర్జించింది. 12వేల శాఖలు కలిగిన స్బేర్ బ్యాంక్ ప్రతిరోజూ 8కోట్లకు పైగా డిజిటల్ వినియోగదారులకు సేవలు అందిస్తోంది.









# సీఎం చంద్రబాబుతో ఓఎన్జీసీ చైర్మన్ మర్యాదపూర్వక భేటీ

## రాష్ట్రంలో ఆ సంస్థ కార్యకలాపాలపై ఇద్దరి మధ్య చర్చ





అమరావతి (చైతన్యరథం): ఓఎన్జీసీ చైర్మన్ అరుణ్‌కుమార్ సింగ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. రాష్ట్ర సచివాలయానికి వచ్చిన ఆయన రాష్ట్రంలో ఓఎన్జీసీ చేపడుతున్న ప్రాజెక్టులు, భవిష్యత్ కార్యకలాపాలను ముఖ్యమంత్రికి వివరించారు. కృష్ణా-గోదావరి డెల్టా బేసిన్‌లో సహజవాయువు, చమురు అన్వేషణ, వెలికితీత పనుల పురోగతి సహా వివిధ అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రంలో ఇంధన రంగం అభివృద్ధికి తమ సంస్థ చేస్తున్న కృషిని, తదుపరి విస్తరణ ప్రణాళికలను అరుణ్‌కుమార్ సింగ్ సీఎంకు వివరించారు. ఓఎన్జీసీ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రానికి సమకూరే ఆదాయం, ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థపై వాటి ప్రభావంలపై సీఎం మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, ఓఎన్జీసీ మధ్య మెరుగైన సమన్వయం ఉండేలా చూడాలని, తద్వారా ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ఇంధన భద్రతను పెంపొందించడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. సామాజిక బాధ్యతగా ఓఎన్జీసీ సీఎస్ఆర్ నిధులను ఆయా గ్రామాల్లో ఖర్చు పెట్టాలని చంద్రబాబు సూచించారు. చమురు, సహజవాయువు తవ్వకాలు జరుపుతున్న ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. దీనికి స్పందించిన ఓఎన్జీసీ చైర్మన్... కేన్సర్ చికిత్సకు వినియోగించే అధునాతన యంత్రాలను కాకినాడ, గుంటూరుల్లోని ఆస్పత్రులకు సమకూరుస్తున్నట్టు సీఎంకు వివరించారు. రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల కల్పన శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, ఓఎన్జీసీ అధికారులు పాల్గొన్నారు.

# మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్ట్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి లోకేష్

- మాస్కో రవాణా శాఖ ఉన్నతాధికారుల ఘన స్వాగతం
- ఇటువంటి వ్యవస్థలు భారత్‌లో రావాల్సి ఉందని వ్యాఖ్య







మాస్కో: రష్యా పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్... రెండోరోజు మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్టు డెవలప్‌మెంట్ సెంటర్‌ను సందర్శించారు. లోకేష్ బృందానికి మాస్కో ట్రాన్స్‌పోర్టు కాంప్లెక్స్‌లోని సమాచార సాంకేతిక వ్యవస్థ, కమ్యూనికేషన్ డైరెక్టరేట్, అటానమస్ ట్రాన్స్ పోర్టు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ విభాగాధిపతి పావెల్ బోక్షా (Pavel Boksha), సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఎఫైర్స్ హెడ్ ఓల్గా పిచికోవా (Olga Pishchikova), డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ (మాస్కో) సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్ అలెగ్జాండర్ సువోరోవ్ (Alexander Suvorov), మాస్కో ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్ డైరక్టర్ జనరల్ సలహాదారు మస్తిస్లావ్ ఇసాకోవ్ (Mstislav Isakov) ఘన స్వాగతం పలికారు.

### టికెటింగ్ సిస్టమ్స్‌ను పరిశీలించిన లోకేష్ బృందం

అనంతరం యాంపీ థియేటర్‌లో మాస్కో అటానమస్ ట్రాన్స్ పోర్టు సెంటర్ అభివృద్ధి గురించి పావెల్ బోక్షా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మాస్కో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సెంటర్ కార్యకలాపాలు, పనితీరును మస్తిస్లావ్ ఇసాకోవ్ తెలియజేశారు. తర్వాత పక్కనే ఉన్న అధునాతన టికెటింగ్ సిస్టమ్స్, డెవలప్‌మెంట్ లేబొరేటరీని లోకేష్ పరిశీలించారు.

### మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్టు సెంటర్ పనితీరు అద్భుతం: లోకేష్


ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజా రవాణా వ్యవస్థల్లో మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్ట్ సెంటర్ ఒకటిగా ఉంది. ఇది రవాణా నెట్‌వర్క్ నిర్వహణ, డిజిటలైజేషన్, ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక సాంకేతిక వ్యవస్థ కలిగి ఉంది. ఇక్కడ మెట్రో, బస్సులు, ట్రాలీలు, ఎలక్ట్రిక్ రైళ్లు, బైక్-షేరింగ్, స్కూటర్లు అన్నిటినీ ఒకే పర్యావరణ వ్యవస్థ కిందకు తీసుకు వచ్చారు. వీటిని ప్రయాణికులు ఒకే మొబైల్ అప్లికేషన్ ద్వారా సులభంగా ఉపయోగించుకోవచ్చు. సబర్బన్ ప్రాంతాలను ప్రధాన కేంద్రంతో అనుసంధానించే అత్యాధునిక రైలు ప్రాజెక్టు మాస్కో సెంట్రల్ డయామీటర్స్ (MCD) ఇందులో అంతర్భాగంగా ఉంది. ఇది నగరంలో మెట్రో రద్దీని తగ్గించడానికి ఎంతో దోహదపడుతోంది. మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ కంట్రోల్ సెంటర్, ట్రాన్స్‌పోర్ట్ సెక్యూరిటీ మేనేజ్‌మెంట్ సెంటర్లు కృత్రిమ మేథస్సు (AI), సీసీ కెమెరాల ద్వారా నగరంలోని ట్రాఫిక్, భద్రతను పర్యవేక్షిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడానికి ఇది సహాయపడుతోంది. మాస్కో అడ్వాన్స్‌డ్ ట్రాన్స్‌పోర్టు డెవలప్‌మెంట్ సెంటర్ పనితీరు అద్భుతం. భారత్ లో కూడా ఇటువంటి వ్యవస్థలు రావాల్సి ఉంది.





# భారత తూర్పు తీరంలో కెమికల్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయండి

- **పోర్టు ఆధారిత కెమికల్ లాజిస్టిక్స్ హబ్‌ల నిర్మాణంలో భాగస్వామ్యం వహించండి**
- **రస్‌కెమ్ గ్రూప్ డిప్యూటీ సీఈవో ఇల్యా కోసిహ్‌తో మంత్రి లోకేష్ భేటీ**




మాస్కో: రష్యాలో గ్యాస్ ఫీల్డ్స్, డౌన్ స్ట్రీమ్ మిథనాల్ కెమికల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు నిర్వహిస్తున్న ప్రముఖ కన్సార్షియమ్ రస్‌కెమ్ గ్రూప్ (Ruschem Group) డిప్యూటీ సీఈవో ఇల్యా కోసిహ్ (Mr.Ilya Kosyh), ఇంటర్నేషనల్ బిజినెస్ హెడ్ దర్యా అషానియా (Ms.Darya Ashanina)లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మాస్కోలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత్ దిగుమతి చేసుకునే పెట్రో కెమికల్, స్పెషాలిటీ కెమికల్స్ ఫీడ్ స్టాక్‌లను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రాసెస్ చేసేందుకు వీలుగా భారత తూర్పు తీరంలోని విశాఖ-కాకినాడ పీసీపీఐఆర్ (పెట్రోలియం, కెమికల్ అండ్ పెట్రో కెమికల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్) పరిధిలో రస్‌కెమ్ ఆధ్వర్యంలో ఒక అధునాతన ప్రాసెసింగ్ ప్లాంట్ నిర్మాణం చేపట్టండి. భారత పోర్టుల్లో బల్క్ కెమికల్ స్టోరేజీ, పంపిణీ మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రత్యేకమైన వాటర్ ఫ్రంట్ బెర్త్‌ల నిర్మాణం, పోర్టు ఆధారిత కెమికల్ లాజిస్టిక్స్ హబ్‌ల నిర్మాణంలో భాగస్వామ్యం వహించండి. రెడీ టు యూజ్ ప్లగ్ అండ్ ప్లే స్పేస్‌లు, సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించుకుంటూ భారత్‌లో ఒక ప్రధాన కొలాబరేటివ్ పాలిమర్ అప్లికేషన్, మెటీరియల్ సైన్స్ పరిశోధనా కేంద్రం(ఆర్ & డీ సెంటర్) ఏర్పాటు చేయండి. రస్‌కెమ్ ప్రొడక్షన్ టెక్నాలజీ ఉపయోగించి భారత్‌లోని రెన్యువబుల్ ఎనర్జీ కారిడార్లను అనుసంధానిస్తూ లో-కార్బన్ రసాయనాల మానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలి' అని విజ్ఞప్తి చేశారు.

రస్‌కెమ్ గ్రూప్ డిప్యూటీ సీఈవో ఇల్యా కోసిహ్ స్పందిస్తూ... కార్పొరేట్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా భారత్‌లో ప్రత్యేకమైన ఎస్‌పీవీలు, హోల్‌సేల్ కెమికల్ డిస్ట్రిబ్యూషన్ మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నట్టు చెప్పారు. ఇండస్ట్రియల్ పోర్టుఫోలియో, మౌలిక సదుపాయాల కోసం ప్రీమియం రా మెటీరియల్స్, సాల్వెంట్స్, అడ్వాన్స్‌డ్ పాలిమర్ మాడిఫైర్లను అందిస్తుందని తెలిపారు. లోకలైజ్డ్ ట్రేడ్ స్ట్రాటజీలో భాగంగా హైవాల్యూ కెమికల్ సప్లయ్ పెంచడానికి రస్‌కెమ్ నియంత్రణలో పనిచేయడానికి ఆసక్తిచూపే సంస్థలతో కలిసి పని చేస్తుందన్నారు. ముంబయి, కాన్పూరుల్లోని కీలక పంపిణీ కేంద్రాలు అత్యధిక స్వచ్ఛత కలిగిన హెక్సామైన్, టైటానియం డయాక్సైడ్‌ను కర్మాగారాలకు చేరవేస్తాయని చెప్పారు. గ్లోబల్ ఎకో సిస్టమ్, ఖాతాదారులకు స్థిరమైన లార్జ్ స్కేల్ సప్లయ్ చైన్‌లకు హామీ ఇచ్చేందుకు భారత్‌లోని భారీ పెట్రో కెమికల్ ప్లాంట్లను రస్‌కెమ్ ఉపయోగించుకుంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని రీజనల్ సప్లయ్ నోడ్ కీలకమైన కెమికల్ కాంపొనెంట్లను విశాఖపట్నం, కాకినాడల్లోని ఫార్మా, మ్యానుఫాక్చరింగ్ జోన్లకు చేరవేస్తుందన్నారు. మంత్రి నారా లోకేష్ చేసిన ప్రతిపాదనలపై సంస్థ ఉన్నత స్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఈవో చెప్పారు.

# విశాఖలో ఎలక్ట్రానిక్ కాంపొనెంట్ అసెంబ్లీ యూనిట్ ఏర్పాటు చేయండి

- **నెల్లూరులో సెమీ కండక్టర్ పరికరాల తయారీ యూనిట్ స్థాపించండి**
- **శ్రీసిటీలో రోబోటిక్స్, ఆటోమేషన్ సేవలను విస్తరించండి**
- **ఎలిమెంట్ గ్రూప్ ప్రెసిడెంట్ ఖజోవ్ ఒలెగ్‌తో మంత్రి నారా లోకేష్ భేటీ**



మాస్కో: రష్యాకు చెందిన ప్రీమియర్ సెమీ కండక్టర్స్ తయారీ సంస్థ ఎలిమెంట్ గ్రూప్ (Element Group) ప్రెసిడెంట్ ఖజోవ్ ఒలెగ్ (Mr.Khazov Oleg), డైరెక్టర్ (ఎక్స్‌టర్నల్ రిలేషన్స్) కాన్‌స్టాంటిన్ గోర్కోవ్ (Mr.Konstantin Gorshkov), ఇంటర్నేషనల్-కమర్షియల్ ప్రాజెక్ట్స్ హెడ్ జఖరోవ్ ఆంటోన్ (Mr.Zakharov Anton), చీఫ్ ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ స్పెషలిస్ట్ సిడోరుక్ ఎలిజవెటా (Ms. Sidoruk Elizaveta)లతో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ మాస్కోలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో విస్తరిస్తున్న డిజిటల్ రవాణా, బ్యాంకింగ్ కార్డ్ వ్యవస్థలకు అవసరమైన సురక్షితమైన RFID ట్యాగ్‌లు, స్మార్ట్ కార్డ్ మైక్రోచిప్‌లను స్థానికంగా తయారు చేసేందుకు విశాఖపట్నంలో ఒక ఎలక్ట్రానిక్ కాంపోనెంట్ అసెంబ్లీ యూనిట్ ఏర్పాటు చేయాలని కోరారు. భారత్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈవీ పవర్‌ట్రెయిన్, సోలార్ కన్వర్టర్ మార్కెట్లకు సరఫరా చేయడానికి, ఎలిమెంట్ టెక్నాలజీని ఉపయోగించి భాగస్వామ్య సంస్థలతో కలసి నెల్లూరులో సిలికాన్ కార్బైడ్, పవర్ సెమీ కండక్టర్ పరికరాల తయారీ విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

స్థానిక ఆటోమోటివ్, అసెంబ్లింగ్ లైన్లను ఆటోమేట్ చేయడానికి ఇప్పటికే శ్రీసిటీ (తిరుపతి జిల్లా)లో ఉన్న తయారీ దిగ్గజాలకు సమీపంలో జాయింట్ ఇండస్ట్రియల్ మోటార్ - సర్వో మోటార్ ప్రొడక్షన్ ఫెసిలిటీ ఏర్పాటు కాబోతోంది. అక్కడ రోబోటిక్స్ సేవల కోసం రోబోటిక్స్ & ఆటోమేషన్ డివిజన్ ఏర్పాటు చేయాలన్నారు. కమ్యూనికేషన్, నావిగేషన్, ఏరోస్పేస్ ఆన్-బోర్డ్ టెలిమెట్రీ సిస్టమ్‌ల కోసం మాడ్యులర్ కాంపోనెంట్‌లపై దృష్టి సారిస్తూ, వైజాగ్ హై-టెక్ కారిడార్‌లో ఒక సహకార మైక్రో ఎలక్ట్రానిక్స్ డిజైన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయమన్నారు. అమరావతి స్మార్ట్ సిటీ ఫ్రేమ్‌వర్క్‌లో భాగంగా స్మార్ట్ సిటీ హార్డ్‌వేర్ & ఐఓటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంటిగ్రేషన్ చేపట్టాల్సి ఉంది. ఇందులో భాగంగా అమరావతి రాజధాని నిర్మాణానికి ఎలిమెంట్ గ్రూప్ ఆధ్వర్యాన లోకలైజ్డ్ మైక్రో కంట్రోలర్లు, డేటా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, హార్డ్‌వేర్ సరఫరా చేసే అంశాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు.

ఎలిమెంట్ గ్రూప్ ప్రెసిడెంట్ ఖజోవ్ ఒలెగ్ స్పందిస్తూ... కార్పొరేట్ విస్తరణలో భాగంగా భారత్‌లో రష్యన్ మైక్రో ఎలక్ట్రానిక్స్ డిజైన్ హౌస్‌లు, భారతీయ టెక్ సంస్థల సాంకేతిక భాగస్వామ్యంతో సెమీ కండక్టర్ పంపిణీ నెట్‌వర్క్‌లను నడిపిస్తున్నట్టు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ ఎలక్ట్రానిక్ పోర్ట్‌ఫోలియో, సురక్షితమైన RFID మైక్రోచిప్‌లు, స్మార్ట్ కార్డ్ మాడ్యూల్స్, ట్రాన్స్‌పోర్ట్ కార్డ్ టెక్నాలజీలను దక్షిణాసియా ఆర్థిక రంగానికి ఎగుమతి చేయడంపై దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు. ద్వైపాక్షిక టెక్ వ్యూహంలో భాగంగా తమ గ్రూపు అధునాతన పవర్ ఎలక్ట్రానిక్స్, మైక్రో కంట్రోలర్లు IoT హార్డ్‌వేర్‌లను పంపిణీ చేయడానికి భారతీయ హార్డ్‌వేర్ డెవలపర్లతో కలిసి పని చేస్తున్నామన్నారు. కీలకమైన వాణిజ్య విభాగాలు, దేశీయ టెలికాం, పారిశ్రామిక ఆటోమేషన్ తయారీదారుల కోసం కాంపోనెంట్ సోర్సింగ్, కాంపోనెంట్ లైసెన్సింగ్, సప్లయ్ చైన్ లాజిస్టిక్స్ నిర్వహిస్తున్నామని చెప్పారు. సంస్థ ఉన్నత స్థాయి బృందంతో చర్చించి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఎలిమెంట్ గ్రూపు ప్రతినిధులు పేర్కొన్నారు.

మాస్కో ప్రధాన కేంద్రంగా 2019లో ఏర్పాటైన ప్రీమియర్ సెమీ కండక్టర్స్ సంస్థ ఎలిమెంట్ గ్రూప్ 30కి పైగా డిజైనింగ్, మానుఫ్యాక్చరింగ్ సెంటర్లను కలిగి ఉంది. ప్రస్తుతం ఈ సంస్థలో 9వేల మందికి పైగా నిపుణులు పనిచేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో ఎలిమెంట్ గ్రూప్ 38.5 బిలియన్ రూబుల్స్ (రూ.5,090 కోట్లు) ఆదాయాన్ని ఆర్జించింది.

# 'ఫుడ్ ప్లానెట్ ప్రైజ్-2026' ఏపీకి లభించడం గర్వకారణం

***ఆంధ్రప్రదేశ్ రైతులు ప్రపంచ వేదికపై సరికొత్త చరిత్ర సృష్టించడం మనకందరికీ ఎంతో గర్వకారణం!***



అమరావతి (చైతన్యరథం): ప్రపంచం లోనే అతిపెద్ద పర్యావరణ అవార్డుగా గుర్తింపు పొందిన ప్రతిష్టాత్మక"2026 ఫుడ్‌ప్లానెట్ ప్రైజ్" ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (APCNF-ప్రకృతి వ్యవసాయం)కు దక్కింది. వ్యవసాయ రంగంలో పర్యావరణ అనుకూల పద్ధతులు అవలంబిస్తూ ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన మార్పునకు నేతృత్వం వహిస్తున్నందుకు ఈ అంతర్జాతీయ గుర్తింపు లభించింది.


ప్రస్తుతం 18 లక్షల (1.8 మిలియన్) మంది రైతులతో విస్తరించి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంగా ఒక ప్రజా ఉద్యమంలా సాగుతున్న APCNFను గుర్తించినందుకు 'ఫుడ్ ప్లానెట్ ప్రైజ్' సంస్థకు హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ అవార్డు అందుకోవడం భారత దేశంలోనే ఇది మొదటిసారి కావడం విశేషం.

మన ప్రయాణం ఇక్కడితో ఆగదు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 100% ప్రకృతి వ్యవసాయ రాష్ట్రంగా మార్చడమే మా సంకల్పం. దీని ద్వారా మన సహజ వనరులను పునరుద్ధరించడం, భూసారాన్ని పెంచడం, రైతుల సంక్షేమాన్ని బలోపేతం చేయడం, ఆరోగ్యకరమైన భూగోళం కోసం మన వంతు సహకారాన్ని అందించడమే మా లక్ష్యం.

ఈ ప్రయాణంలో మేము నేర్చుకున్న అనుభవాలను పంచుకుంటూ భారత దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయం విస్తరించడానికి మా వంతు మద్దతు అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము. ఈ అసాధారణ విజయానికి కారణమైన మన అన్నదాతలకు, మహిళా స్వయం సహాయక సంఘాలకు, క్షేత్రస్థాయి బృందాలకు, శాస్త్రవేత్తలకు... ఈ ఉద్యమంతో ముడిపడి ఉన్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక అభినందనలు సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

# తోతాపురి మామిడి రైతులకు అండగా ఉంటాం

- న్యాయమైన ధర లభించేలా చర్యలు
- నిరంతర కొనుగోళ్లు ఉండేలా చూసుకుంటాం
- నాణ్యమైన ప్రతి పండును కొనుగోలు చేస్తాం
- ప్రాసెసింగ్ యూనిట్లు నేరుగా తీసుకోవాలి
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి(చైతన్యరథం): తోతాపురి మామిడి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని రాష్ట్ర వ్యవసా య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. తోతాపురి మామిడి ప్రస్తుత సీజన్ పరిస్థితులు, మామిడి గుజ్జు (పల్ప్) ప్రాసెసింగ్, కొనుగోలు ఏర్పాట్లపై బుధవారం విజయ వాడ క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా సమీక్ష నిర్వ హించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు 78 వేల హెక్టార్లలో తోతాపురి సాగు జరుగుతోందని, ఈ పంటపై వేలాది మంది రైతుల జీవనోపాధి ఆధారపడి ఉందన్నారు. గత సీజన్‌లో కోకాకోలా, పార్లే, పెప్సీ వంటి ప్రముఖ పానీయాల సంస్థలు పెద్ద ఎత్తున మామిడి పల్ప్ కొనుగోలు చేయడం ద్వారా రైతులకు మేలు జరిగిందని అభినందించారు. ఈ ఏడాది కూడా గత సంవత్సరం మాదిరిగానే కొనుగోలు ఆర్డర్లు ఇవ్వాలని ఆయా సంస్థలను కోరారు. మామిడి పల్ప్ ప్రాసెసింగ్ యూనిట్లు వ్యాపా రుల ద్వారా కాకుండా నేరుగా రైతుల నుంచే పండ్లను కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. పూర్తిగా పరిపక్వత చెందిన నాణ్యమైన ప్రతి పండును కొనుగోలు చేస్తామని, చివరి పండు వరకు రైతుల కు మార్కెట్ సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుం టామని తెలిపారు. పండ్ల నాణ్యత మెరుగుదలకు తోడ్పడే ఫ్రూట్ కవర్ల వినియోగాన్ని విస్తృత స్థాయిలో ప్రోత్సహించాలని తెలిపారు. తమిళనాడులోని కృష్ణగిరి మార్కెట్‌లో తక్కువ ధరలు నమోదవుతున్న అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా పరిగణి స్తోందని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం తమిళనాడు రాష్ట్ర అధికారులతో చర్చలు జరిపి మూడు రాష్ట్రాల్లో (ఏపీ, తమిళ నాడు, కర్ణాటక) సమాన ధరల విధానం అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ప్రస్తుత సీజన్ ముగిసే వరకు జిల్లా యంత్రాంగం పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవే క్షించాలని, కొనుగోళ్లలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తోతాపురి రైతులకు అండగా నిలుస్తామని పల్ప్ ప్రాసెసింగ్ పరిశ్రమల ప్రతినిధులు మంత్రికి హామీ ఇచ్చారు. ఈ ఏడాది ముందస్తుగానే కొనుగోలు ప్రణాళికలు రూపొందించామని, గత సంవత్సరం మాదిరిగా ఒకేసారి కొనుగోళ్లు జరగకుండా ఎక్కువ రోజులు కొనుగోలు ప్రక్రియ కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# విట్‌లో ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్




- రాష్ట్ర క్రీడారంగానికి గర్వకారణం
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- వాలంటీర్లకు ప్రశంసాపత్రాలు

అమరావతి(చైతన్యరథం): రాజధాని అమరావతి విట్ వర్సిటీ లో నిర్వహిస్తున్న మొట్టమొదటి ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్ 2026లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆవరణలో మంత్రి మొక్క నాటారు, అనంతరం చిన్నారితో కలిసి చదరంగ ఆడారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయి చెస్ టోర్నమెంట్లు యువ క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసి ప్రపంచ స్థాయికి తీసు కెళ్లే వేదికలుగా నిలుస్తాయని అన్నారు. వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం, ఆంధ్ర చెస్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ చెస్ ఉత్సవం రాష్ట్ర క్రీడారంగానికి గర్వకారణమని పేర్కొ న్నారు. దేశ విదేశాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొ నడం ద్వారా అమరావతికి అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని తెలిపారు. యువతలో మేధో వికాసం, క్రమశిక్షణ, నిర్ణయాత్మక సామర్థ్యాలను పెంపొందించడంలో చెస్ కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి, ప్రతిభా వంతులైన క్రీడాకారులకు అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుం దని తెలిపారు. ఈ కార్యక్రమం ఏసీఏ చైర్మన్ కె.వి.శర్మ, ప్రెసిడెం ట్ ఏ.సురేష్, కార్యదర్శి కే.జగదీష్, ఖాదర్‌బాషా, పలువురు చెస్ ఆటగాళ్లు పాల్గొన్నారు.

## గొడ్డలి పోటు... వెన్నుపోటు...

# పేటెంట్ జగన్‌దే



*గొడ్డలి పార్టీకి నరకడం, చంపడం, వేట్లు వేయడం బాగా తెలుసు. నాడు గద్దెనెక్కటం కోసం*

*సొంత బాబాయినే లేపేసి, గొడ్డలిపోటును గుండె పోటుగా చిత్రీకరించిన వాళ్లు... నేడు అసూయ, ద్వేషంతో డైవర్షన్ కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమాభివృద్ధిపై వక్రభాష్యాలతో*

*మరో ఫేక్ బుక్ లెట్ విడుదల చేసి ప్రజల్ని బురిడి కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు. తస్మాత్ జాగ్రత్త.!*

1. మహానాడుపై అసూయ, ద్వేషంతో డైవర్షన్ కోసం మరో ఫేక్ బుక్ లెట్ విడుదల చేసిన జగన్. జగనాసుర రక్త చరిత్ర నుంచి కూడా డైవర్షన్ కోసమే ఈ ఫేక్ బుక్ లెట్.
2. గొడ్డలి పోటుకు... వెన్నుపోటుకు నిలువెత్తు రూపం జగన్.

a) బాబాయి వివేకానంద రెడ్డిని గొడ్డలితో నరికి నరికి హత్య చేసిన నరహంతకుల్ని కాపాడుతున్న జగనే వెన్నుపోటుకు నిలువెత్తు రూపం.

b) తెలంగాణకు చెందిన శివకుమార్ స్థాపించిన వైసీపీని కబ్జా చేసిన జగనే నిజమైన వెన్నుపోటు దారు.

c) తల్లికి... చెల్లికి వెన్నుపోటు పొడిచింది జగనే. తండ్రి ఆస్తిలో చెల్లికి సమాన భాగం ఇవ్వాలనే మహిళా ఆస్తి హక్కు చట్టానికి వెన్నుపోటు పొడిచింది జగనే... ఇలా ఎన్నో... ఎన్నెన్నో ఉన్నాయి.

- తన అవలక్షణాల్ని ఎదుటివారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ నైజం
- అందులో భాగమే మహానాడు రోజే మరో ఫేక్ బుక్ లెట్ విడుదల చేశారు.

### సూపర్ సిక్స్ - సూపర్ హిట్

a) కేవలం రెండేళ్లల్లోనే 90శాతం హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేసింది.

b) వైసీపీ మేనిఫెస్టో హామీలు, జగన్ పాదయాత్ర హామీల్లో 85% ఎగనామం పెట్టారు.

| సూపర్ సిక్స్ | నవరత్నాలు కాదు నవ మోసాలు |
|---|---|
| **తల్లికి వందనం** | **అమ్మఒడి** |
| 1. హామీ ప్రకారం ఉన్న బిడ్డలందరికీ తల్లికి వందనం అమలు - ఒక్కో బిడ్డకు రూ.15 వేలు అమ్మఒడి | 1. ఇద్దరు బిడ్డలకు అమ్మఒడి ఇస్తామని హామీ ఇచ్చి మాటతప్పి, మడమ తిప్పారు - ఒక్కబిడ్డకే పరిమితం చేసి మోసం చేశారు. |
| **అన్నదాత సుఖీభవ** | **రైతు భరోసా** |
| 2. హామీ మేరకు రాష్ట్ర నిధుల నుంచి రూ.14 వేలు అన్నదాత సుఖీభవకు ఇచ్చాం -- కేంద్రంతో కలిపి రూ.20 వేలు ఇస్తున్నాం. రైతు భరోసా | 2. రాష్ట్ర నిధుల నుంచి రూ.12,500 ఇస్తామన్న హామీపై మాట తప్పాడు - రాష్ట్ర నిధుల నుండి రైతు భరోసాకు ఇచ్చింది రూ.7,500 మాత్రమే. |
| 3. ఉచిత బస్సు హామీ దిగ్విజయంగా అమలు 67 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగాయి. | 3. RTC బస్సు ఛార్జీలు మూడు సార్లు భారీగా పెంచారు. |
| 4. మీ మరకు ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు అమలు | 4. గ్యాస్ ధరలు భారీగా పెంచిన జగన్ |
| 5. నిరుద్యోగ భృతి - 20 లక్షల ఉద్యోగాల కల్పన<br>A) డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలు<br>B) పోలీస్ ఉద్యోగాలు 6 వేలు<br>C) రెండేళ్లల్లోనే 6.28,000 ఉద్యోగాల కల్పన<br>D) రూ.23 లక్షల కోట్ల పెట్టుబడుల ఆకర్షణ, 24 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు<br>E) 10 వేల ప్రభుత్వ ఉద్యోగాలతో 2026 జాబ్ క్యాలెండర్ విడుదల | 5. 2014-19 మధ్య చంద్రబాబు ఇచ్చిన నిరుద్యోగ భృతి రద్దు చేసిన జగన్.<br>A) మెగా డీఎస్సీపై మాట తప్పారు<br>B) ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా జరపలేదు<br>C) ఏపీపీఎస్సీని అవినీతిమయం చేశారు<br>D) కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేసి పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు<br>E) 5 ఏళ్ల జగన్ పాలనలో 4,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారు.<br>F) గంజాయి, డ్రగ్స్ తో యువతను నిర్వీర్యం చేశారు. |
| 6. ఆడబిడ్డ నిధిలో భాగంగా ఇప్పటికే పీ4 ద్వారా 2.10 లక్షల మహిళలకు లబ్ధి.<br>- ఒక్కో మహిళకు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల లబ్ధి చేకూర్చడమైంది. | 6. పసుపు కుంకుమ రద్దు చేశారు.<br>- పెళ్ళి కానుక రద్దు చేశారు |

7. పెన్షన్లు:

a) ఇప్పటికే పెన్షన్ల రూపంలో రూ.63 వేల కోట్లు ఖర్చు

b) రానున్న 2029 నాటికి ఒక్క పెన్షన్‌లకే కూటమి ప్రభుత్వం రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నది.

c) జగన్ ఐదేళ్ల పాలనలో పెన్షన్లకు ఖర్చు చేసింది కేవలం రూ.84 వేల కోట్లు మాత్రమే

d) రూ.1000 పెన్షన్‌ను చంద్రన్న ఒకేసారి పెంచారు. జగన్ నాలుగు విడతలు చేయడం వల్ల ఒక్కో పెన్షన్ దారుడు రూ.28 వేలు నష్టపోయారు.

8. అన్న క్యాంటీన్లు రద్దు చేసి పేదలకు కడుపు కొట్టిన పేదల ద్రోహి జగన్
9. మద్య నిషేధంపై మాట తప్పి మడమ తిప్పాడు. విష పూరిత మద్యం పోసి 30వేల మంది మహిళల మాంగల్యాలు తెంచారు.
10. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులు ఒక లక్ష 14వేల కోట్లు దారి మళ్లించారు.
   - NCRB నివేదిక ప్రకారం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 1,600 మందికి పైగా హత్య చేయబడ్డారు.
11. ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, ఉద్యోగులు, కాంట్రాక్టర్లకు రూ.2.26లక్షల కోట్లు బకాయిలు పెట్టిన జగన్.
12. సుపరిపాలనపై గొడ్డలి వేటు వేసింది జగన్ మాత్రమే.
   - విధ్వంసం
   - విద్వేషం
   - మితిమీరిన దోపిడీ
   - పచ్చి అబద్ధాలకు... నర హత్యలకు మారు పేరు జగన్ పాలన కాదా?
13. జగన్ అబద్ధాలు నమ్మే తెలివి తక్కువ వారు కాదు ఆంధ్రులు.
14. జగనాసుర రక్త చరిత్రపై వచ్చే విమర్శలకు జగన్ ఎందుకు నోరు మెదపడం లేదు? రక్త చరిత్ర డైవర్షన్‌కు ఫేక్ బుక్ లెట్ విడుదల నిజం కాదా?



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

చైతన్యరథం

## నాడు రాజధాని రైతులపై గొడ్డలి వేటు..

# నేడు వారిపై జగన్‌రెడ్డి మొసలి కన్నీరు

- డైవర్షన్ పాలిటిక్స్‌కు వాడుకోవడం సిగ్గుచేటు
- యువత బాగుపడితే జగన్‌రెడ్డికి అసూయ..
- అందుకే డీఎస్సీపై బురదజల్లుతూ డ్రామాలు
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ధ్వజం



మంగళగిరి(చైతన్యరథం): అమరావతి రాజధానికి మొదట అనుకూలమని చెప్పి అధికారంలోకి రాగానే గొడ్డలి వేటు వేసిన నీచ చరిత్ర జగన్‌రెడ్డిదని బీసీ సంక్షేమ మంత్రి సవిత ధ్వజమెత్తారు. నాడు అక్రమ కేసులతో అమరావతి రైతులను ఇబ్బంది పెట్టి నేడు వారిపై మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. జగన్ డైవర్ట్ పాలిటిక్స్ కోసం అమరావతి రైతులను వాడుకోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. సూర్య చంద్రులు ఉన్నంత కాలం అమరావతి రైతుల త్యాగాలను రాష్ట్ర ప్రజలు మరిచిపోరని స్పష్టం చేశారు. రాష్ట్ర భవిష్యత్ ఆలోచించి చంద్రబాబు పిలుపు మేరకు అమరావతి ప్రాంత రైతులు సుమారు 34 వేల ఎకరాలు ఇచ్చారు. రూపాయి ఖర్చు లేకుండా విజయవంతంగా ల్యాండ్ పూలింగ్ చేసిన ఘనత చంద్రబాబుదే. యువత భవిష్యత్ ఆలో చించి అమరావతి నిర్మాణం ప్రారంభిస్తే.. జగన్‌రెడ్డి మూడు ముక్కలాటతో అటకెక్కించాడు. జగన్ లాంటి వ్యక్తులకు భయపడే అమరావతికి చట్టబద్ధత హోదా తీసుకొచ్చాం. అయినా ఇప్పటికీ రాజధానిపై తన అక్కసును వెళ్లగక్కుతున్నాడు. గతంలో అనంత పురంలో కియా పరిశ్రమ రాకుండా అడ్డుకోవాలని చూశారు. రాష్ట్రానికి పరిశ్రమలు, ఉద్యోగాలు, పెట్టుబడులు రాకుండా చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు.

### ఐదు కోట్ల ఆంధ్రులకు రాజధాని అవసరం లేదా?

జగన్ ఫ్యామిలీ ఉండటానికి మాత్రం వందల ఎకరాల్లో భవనాలు నిర్మించుకోవచ్చు. ఐదు కోట్ల ఆంధ్రులకు మాత్రం రాజధాని వద్దంటూ వితండవాదం చేస్తున్నాడు. జగన్ వాళ్ల భార్య, ఇద్దరు పిల్లలు ఉండటానికి రుషికొండలో రూ.500 కోట్లు ఖర్చు చేస్తాడు. కానీ రాజధాని నిర్మాణానికి అసలు ఖర్చులు ఎందుకని ప్రభుత్వంపై పడి ఏడుస్తున్నాడు. తాడేపల్లిలో 4 ఎకరా ల్లో ఇళ్లు, హైదరాబాద్‌లో 30 ఎకరాలు, పులివెందులలో వందల ఎకరాల్లో ప్యాలెస్‌లు నిర్మించుకోవచ్చు. రాజధానికి మాత్రం కేవలం 400 ఎకరాలు ఉంటే సరిపోతాయని చెప్పి ప్రజలను తప్పుదారి పట్టిస్తూ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నాడు. రాష్ట్రం లో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఏం మాట్లాడడాలో తెలియగా జగన్ డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.

### యువత బాగుపడటం చూడలేక డీఎస్సీపై డ్రామాలు

డీఎస్సీ నిర్వహించి ఏడాది అవుతుంది. డీఎస్సీని ఆపాలని గొడ్డలి పార్టీ ఎన్ని కేసులు వేసినా వాటిని జయించి యువతకు ఇచ్చిన మాట ప్రకారం 16 వేల ఉద్యోగాలు కల్పించాం. ఏడాది తరువాత ఇప్పుడు అవినీతి జరిగిందంటూ ఆరోపణలు చేసి అభ్యర్థులను తీవ్రంగా అవమానిస్తున్నాడు. కూటమి ప్రభుత్వంలో యువతకు భరోసా, మహిళలకు భద్రత కల్పిస్తున్నాం. డీఎస్సీ సృష్టికర్త చంద్రబాబే. 1995, 1996,1998, 2000 ఇలా అనేక డీఎస్సీలు విజయవంతంగా నిర్వహించిన చరిత్ర ఉంది. జగన్ హయాంలో ఒక్క టీచర్ పోస్టు అయినా భర్తీ చేశాడా? నిరుద్యో గులకు జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి వారిని నిలువు మోసం చేశాడు. టీచర్లను వైన్ షాపుల దగ్గర కాపలా పెట్టిన నీచ చరిత్ర ఆయనది. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించడంతో వాటిని డైవర్ట్ చేయడానికే ఇప్పుడు డీఎస్సీలో అక్రమాలు అంటు దొంగ నాటకాలు ఆడుతు న్నారని ధ్వజమెత్తారు.

### రోజుకో డ్రామా.. పూటకో నాటకం

కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్నాం. భోగాపురం విమానాశ్రయం పూర్తి చేశాం. త్వరలోనే ప్రారంభిస్తాం. రాయలసీమలో లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ డెవలప్ చేస్తున్నాం. వైసీపీ పార్టీని ప్రజలు మరిచిపోతున్నారు. అందుకే ఇలా రోజుకో డ్రామాతో ముందుకు వస్తున్నారు. తండ్రి మరణం నుంచి వివేకా హత్య వరకు అనేక డ్రామాలు సృష్టిస్తున్నారు. నంద్యాలలో గొడ్డలి పార్టీ వాళ్లే వైఎస్ విగ్రహం పగలకొట్టి అది మా పార్టీపై నెట్టాలని చూశారు. కడపలో దస్తగిరిని ఎవరు హత్య చేశారో రాష్ట్ర ప్రజల కు తెలుసు. పార్టీలకు అతీతంగా ఈరోజు కూటమి పాలన సాగు తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు చాలా తెలివైన వారు. అవినీతికి, అభివృద్ధికి స్పష్టమైన తేడాను ప్రజలు గమనించారు. 2029 లోనూ కూటమి పార్టీకే పట్టాం కడతారని స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో అలజడులకు

# గొడ్డలి పార్టీ కుట్రలు

- అందులో భాగమే మెగా డీఎస్సీపై దుష్ప్రచారం
- అమరావతి రైతుల పేరుతో డ్రామాలతో కుతంత్రం
- పూటకో నాటకం.. రోజుకో విధ్వంస రచనే లక్ష్యం
- వెన్నుపోటుకు..గొడ్డలివేటుకు అంబాసిడర్ జగన్‌రెడ్డి
- తల్లిని, చెల్లెళ్లను వెన్నుపోటు పొడిచిన నీచుడు ఆయన
- డీఎస్సీపై మాట్లాడే కనీస అర్హత కూడా వారికి లేదు
- పేర్ని నాని అనే బందరు బకరాకు బుర్ర లేదు
- గొడ్డలిపార్టీపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర




మచిలీపట్నం(చైతన్యరథం): వెన్నుపోటు అని మాట్లాడే కనీస అర్హత కూడా జగన్ రెడ్డికి, ఆ పార్టీ నేతలకు మంత్రి కొల్లు రవీం ద్ర ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి హామీని అమలు చేశాం. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశా లు కల్పిస్తున్నాం. పెట్టుబడులు తీసుకొస్తున్నాం. అయినా వైసీపీ నేతలు మేమింకా ఉన్నామని ప్రజల్లో కనిపించడం కోసం చేస్తున్న పోరాటాలు చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. మచిలీపట్నంలో గురువారం మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క డీఎస్సీ విడుదల చేయలేదు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వలేదు. కూటమి అధికారంలోకి రాగానే ముఖ్యమం త్రి చంద్రబాబు తొలి సంతకం మెగా డీఎస్సీపై పెట్టారు. హామీ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. పారదర్శకంగా ఉద్యోగాలు, నిబంధనలకు అనుగుణంగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. ఇదంతా జరిగిన సంవత్సరం తర్వాత డీఎస్సీలో ఏదో జరిగిపో యిందంటూ జగన్‌రెడ్డి చెప్పగానే వైసీపీ నేతలు తానా తందానా అంటూ బయలుదేరుతున్నారని మండిపడ్డారు. మచిలీపట్నం బకరా అయితే ప్రతి విషయానికి మీడియా ముందుకొచ్చి మొర గడమే పనిగా పెట్టుకున్నాడు. ఇలాంటి వ్యక్తి మాకొద్దుని మచిలీ పట్నం ప్రజలు చీ కొట్టినా ఇంకా సిగ్గు రాలేదని హితవుపలికారు. డీఎస్సీపై నిందలేస్తున్న పేర్ని నాని.. నోటిఫికేషన్ వచ్చినపుడు, పరీ క్షలు జరిగినపుడు, నియామకాలు జరిగినపుడు ఏం చేస్తున్నాడు? ఉపాధ్యాయ నియామకాల్లో స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలిస్తే.. పేకాట అంటూ నీతిమాలిన రాజకీయాలు చేస్తున్నాడు. పవన్‌కళ్యాణ్ గురించి ఏదేదో వాగుతున్న పేర్ని నానికి గతంలో గుడివాడలో, హైదరాబాద్‌లో ఏం జరిగిందో గుర్తు చేసుకోవాలి. నోరుందని ఇష్టానుసారం వాగితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చ రించారు. కర్నూలులో వైసీపీ కార్యకర్త వైఎస్ విగ్రహం తల తీసేస్తే దానిపై కూడా రాజకీయం చేయాలనుకుని బొక్కబోర్లా పడ్డారు. గొడ్డలి పార్టీ ఎప్పుడు రాష్ట్రంలో అనిశ్చితి సృష్టించడమే లక్ష్యం అన్న ట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఐదేళ్లు మంత్రిగా ఉన్న పేర్ని నాని జిల్లాకు, నియోజకవర్గానికి ఏం చేశారో సమా ధానం చెప్పగలరా? అని ప్రశ్నించారు. పేర్నినానిని జిల్లా నుండి తరిమికొట్టే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు.

## మూడు ప్రభుత్వ

# ఆసుపత్రుల అభివృద్ధి

- పుష్కరాల్లో వైద్యసేవల కోసం ప్రణాళిక
- కొవ్వూరు, నిడదవోలు, మండపేటలో సౌకర్యాలు
- వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆమోదం



అమరావతి(చైతన్యరథం): గోదావరి పుష్కరాల్లో భారీ స్థాయిలో పాల్గొనే ప్రజల వైద్య అవసరాల నిమిత్తం స్థానికంగా ఉన్న 3 సెకండరీ ఆసుపత్రులను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ దిశగా కొవ్వూరులోని ప్రాంతీయ ఆసుపత్రి, నిడదవోలు మరియు మండపేటలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో అదనపు నిర్మాణాలు, సౌకర్యాల కోసం రూ.5.63 కోట్ల వ్యయంతో ప్రణాళికను మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం ఆమోదించా రు. పుష్కరాల్లో పవిత్ర స్నానాలు చేసేందుకు భారీగా రానున్న ప్రజల అవసరాల మేరకు ఈ మూడు ఆసుపత్రులను తగు రీతిన అభివృద్ధి చేయాలని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ చేసిన విన్న పంపై ఉన్నతాధికారులతో చర్చించి వివిధ ప్రతిపాదనలకు సమ్మతి తెలిపారు. మండపేట సీహెచ్‌సీ అభివృద్ధి కోసం రూ.3.75 కోట్లతో పలు పనులు చేపట్టనున్నారు. ప్రస్తుతం 30 పడకలతో నడుస్తున్న ఈ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసే పనిలో భాగంగా రానున్న పుష్కరాల సందర్భంగా అవస రమైన చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే వి.జోగేశ్వరరావు సూచించారు. ఇందులో భాగంగా ఆసుపత్రి భవన రెండవ ఫ్లోర్ నిర్మాణ పనులను పూర్తి చేయడంతో పాటు అనుబంధ నిర్మాణాలు, సౌకర్యాలను ఏర్పాటు చేస్తారు. నిడదవోలు సీహెచ్‌సీకి సంబం ధించి రూ.కోటి ఖర్చుతో అదనపు ఓపీ కన్సల్టేషన్ గదులు, 8 టాయిలెట్లు, 270 మీటర్ల మేరకు ప్రహారీ గోడ నిర్మాణం, సీసీ రోడ్ల నిర్మాణం, జనరేటర్, బోర్‌వెల్ ఏర్పాటు, వైద్య పరికరాలు మరియు ఫర్నీచర్ కొనుగోలు, నీరు, విద్యుత్ సరఫరా లకు సంబంధించి పనులు చేపడతారు. కొవ్వూరు ప్రభుత్వాసుపత్రిలో రూ.88 లక్షల ఖర్చుతో దెబ్బతిన్న ఫ్లోరింగ్ మార్పిడి పనులు, డ్రైనే జీ వ్యవస్థ అభివృద్ధి, పైకప్పు మరమ్మతులు, ఆసుపత్రి భవనానికి రంగులు వేయడం, కొత్త ట్రాన్స్‌ఫార్మర్, జనరేటర్ ఏర్పాటు, బాత్రూరూంలకు మరమ్మతులు, కొత్తవాటి నిర్మాణం, ఎలక్ట్రికల్ వైరింగ్ పనులు చేపడతారు. పవిత్ర గోదావరి పుష్కరాలు 26-06-2027 నుంచి 07-07-2027 దాకా 12 రోజుల పాటు సాగుతాయి.

చైతన్యరథం



## జీవ వైవిధ్య మండలి కీలక నిర్ణయాలు

- పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ప్రగతిపై కార్యాచరణ
- సీఎస్ఆర్ నిధుల సమీకరణకు సెక్షన్ 8 కంపెనీ
- పట్టణ ప్రాంతాల కూడళ్ల వద్ద మైక్రో ఫారెస్ట్‌లు
- మంగళగిరి, తిరుపతిలో జీవవైవిధ్య పార్కులు

విజయవాడ(చైతన్యరథం): రాష్ట్ర జీవవైవిధ్య మండలి బోర్డు సమావేశం బుధవారం నగరంలోని ఫార్చ్యూన్ మురళి హోటల్‌లో బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయ్‌కుమార్, మెంబర్ సెక్రటరీ పి.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. పర్యావరణ, మున్సిపల్, అటవీ, వ్యవసాయ, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ, పశుసంవర్ధక శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమావే శంలో, రాబోయే కాలానికి సంబంధించిన కీలక అభివృద్ధి పనులపై బోర్డు కీలక నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా జీవ వైవిధ్య పార్కుల అభివృద్ధిపై బోర్డు ప్రత్యేక దృష్టి సారించింది. కడపలో ఏర్పాటు చేస్తున్న జీవవైవిధ్య పార్కు మొదటి దశ పనులు తుది దశకు చేరుకున్నాయని, మంత్రి పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా సెప్టెంబర్ 2026లో దీనిని ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని బోర్డు వెల్లడించింది. మంగళగిరి, తిరుపతిల లో కొత్తగా జీవవైవిధ్య పార్కులను ఏర్పాటు చేయడానికి అటవీ శాఖతో కలిసి సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వీటితో పాటు రద్దీగా ఉండే పట్టణ ప్రాంతాల్లోని కూడళ్ల వద్ద మైక్రో ఫారెస్ట్‌ల ఏర్పాటు, అలాగే అటవీ శాఖకు చెందిన నగరవనాలలో చిన్నపాటి జీవవైవిధ్య పార్కులను అభివృద్ధి చేయడానికి బోర్డు ఆమోదం తెలిపింది. పర్యావరణ సంరక్షణ చర్యలను పటిష్టం చేయాలని, కార్పొరేట్ సంస్థల నుంచి సీఎస్ఆర్ నిధుల సమీకరణ కోసం ప్రత్యేకంగా సెక్షన్ 8 కంపెనీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదించాలని నిర్ణయించారు. తూర్పు కనుమల లో వృక్ష వైవిధ్య సర్వే, సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్‌స్టి ట్యూట్ సహకారంతో సముద్ర తీరప్రాంత జీవవైవిధ్య డాక్యుమెం టేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని బోర్డు నిర్ణయించింది.

### త్వరలో జీవ వైవిధ్య సూచి నివేదికలు

విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, కడప నగరాలకు సంబంధించిన జీవవైవిధ్య సూచీ నివేదికలను త్వరలోనే విడుదల చేయనుంది. సముద్ర జీవ వనరుల యాక్సెస్ అండ్ బెనిఫిట్ షేరింగ్ అంశాలను పర్యవేక్షించడానికి, నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ నిపుణుల కమిటీతో పాటు రాష్ట్రస్థాయిలో మత్స్య సంపద జాబితాను రూపొందించడానికి నిపుణులతో ఒక కమిటీని ఏర్పా టు చేయాలని నిర్ణయించారు. జీవవైవిధ్య నిర్వహణ కమిటీలకు శిక్షణను జిల్లా స్థాయి నుంచి మండల స్థాయికి విస్తరిస్తూ వ్యవసా య, పశుసంవర్ధక, విద్యా శాఖల ప్రతినిధులను కూడా ఇందులో భాగస్వాములను చేస్తున్నారు. విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం కల్పించేందుకు రాష్ట్రస్థాయిలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించాలని నిర్ణయించారు. ఆర్థిక వృద్ధిలో భాగంగా గత ఐదేళ్ల సగటుతో పోలిస్తే 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీవవైవిధ్య మండలి ఏబీఎస్ ద్వారా 200% ఆదాయాన్ని సాధిం చడం ఒక గొప్ప మైలురాయిగా బోర్డు పేర్కొంది. ఇకపై ఎర్రచం దనంతో పాటు, జీవ వనరులను వినియోగించే మరిన్ని పరిశ్రమలను 2025 జీవవైవిధ్య చట్టం పరిధిలోకి తీసుకువచ్చి ఆదాయాన్ని మరింత పెంచాలని బోర్డు లక్ష్యంగా పెట్టుకుంది.

## టూరిజం హబ్‌గా పోలవరం ప్రాజెక్ట్

- స్పిల్ వేకు దిగువన బ్రిడ్జి నిర్మాణం
- ఏలూరు, కొవ్వూరు, రాజమండ్రి
- హైవే కనెక్టివిటీకి రూపకల్పన
- పుష్కరాల నాటికి పనుల పూర్తి
- మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష



అమరావతి(చైతన్యరథం): గోదావరి పుష్కరాల నాటికి పోలవ రం ప్రాజెక్టును టూరిజం హబ్‌గా రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. అందుకు తగ్గట్లే లేఅవుట్ ప్లాన్ డిజైన్ తయారు చేసేందుకు 9,900 ఎకరాల విస్తీర్ణంతో లైడార్ సర్వే కూడా పూర్తి చేశామని స్పష్టం చేశారు. బుధవారం అమరావతి సచివాలయంలో పోలవరం ప్రాజెక్టు పను ల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టును ఏలూరు, కొవ్వూరు, రాజమండ్రిల జాతీయ రహదా రులతో అనుసంధానించేలా పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. స్పిల్ వేకి దిగువన బ్రిడ్జి నిర్మాణ పనులకు సంబంధించి డిజైన్స్ అను మతులు, ఇతర పనుల కోసం షెడ్యూల్ ఇవ్వాలని, ఆ షెడ్యూల్ కు అనుగుణంగా కాలయాపన లేకుండా పనులు చేయాలని అధి కారులను, ఏజెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. ఇప్పటికే పోలవ రం ప్రాజెక్ట్‌లో కీలకమైన ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు గ్యాప్-1లో 45 శాతం, గ్యాప్-2లో 22 శాతం పూర్తయ్యాయని స్పష్టం చేశా రు. పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు ఈ ఏడాది ఆగస్టు నాటికి పూర్తి చేసి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తీసుకెళ తామని తెలిపారు. కుడి, ఎడమ ప్రధాన కాలువల టన్నెల్స్ కనెక్టి విటీల పనులు 90 శాతం పూర్తయ్యాయని వివరించారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, జలవనరుల శాఖ సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, పోలవరం ప్రాజెక్టు ఎస్ఈ రామచంద్రరావు, మేఘా ఇంజనీరింగ్ సంస్థ జాయింట్ సీవోవో అంగర సతీష్‌బాబు, డీజీఎం మురళీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## హాస్టళ్లను, గురుకులాలను సిద్ధం చేయండి

- విద్యాసంవత్సరానికి సన్నద్ధం కండి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశం



అమరావతి(చైతన్యరథం): వచ్చే నెల 12 నుంచి నూతన విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో బీసీ హాస్టళ్లను, గురుకులాల భవనాలను సిద్ధం చేయాలని, విద్యార్థుల సంఖ్య పెంచేలా అడ్మిషన్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సవిత ఆదేశించారు. బీసీ బిడ్డలెవరూ బడి బయట ఉండకూడదని స్పష్టం చేశారు. హాస్టళ్లు, తరగతి, విశ్రాంతి గదులను పరిశుభ్రం చేయాలని, స్వచ్ఛమైన నీరు అందించేలా చూడాలని ఆదేశించారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖాధికారుల తో బుధవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లలో అడ్మిషన్ల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్వో ప్లాంట్లు, కిటికీలు, ద్వారాలకు దోమ తెరల ఏర్పాటు గురించి ఆరా తీశారు. బీసీ బిడ్డలు విద్యకు దూరంగా కాకూడదన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో విద్యతో పాటు ఆరోగ్య, ఆహార భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సన్న బియ్యంతో భోజనం, తల్లికి వందనం, విద్యా మిత్ర కిట్లు అందజేయడంతోపాటు సకాలంలో డైట్, కాస్మోటిక్ ఛార్జీల చెల్లింపు, పరిశుభ్రత, స్వచ్ఛమైన తాగునీటి కల్పనకు ప్రాధాన్యమివ్వడం వల్ల గతంలో ఎన్నడూ లేనంతగా టెన్త్, ఇంటర్‌లో బీసీ హాస్టళ్లు, గురుకులాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ ఏడాది ప్రారంభం నుంచే బోధనపై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని దిశా నిర్దేశం చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలకు విపరీతమైన డిమాండ్ ఉందన్నారు. బీసీ హాస్టళ్లలోనూ అడ్మిషన్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గురువారం గురు కుల పాఠశాల ప్రిన్సిపాళ్లు, హాస్టళ్ల వార్డెన్లు, ఏబీసీడబ్ల్యూవోలు, డీబీసీడబ్ల్యూవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. ఆ కాన్ఫరెన్స్‌లో హాస్టళ్లు, గురుకులాల నిర్వహ ణపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని సూచించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లికార్జున, ఎంజేపీ గురుకులాల కార్యదర్శి మాధవీలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీపై బొత్స దుష్ప్రచారం

- పేకాట ఆడేవాళ్లకు ఉద్యోగాలు ఇచ్చామని ఆయన నిరూపించగలరా?
- ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ అయినా నిర్వహించారా?
- నాడు మంత్రిగా ఉన్నప్పుడు 800 అక్రమ బదిలీలు
- ఒక్కో దానికి రూ.5 నుంచి 7 లక్షలు చేతులు మారాయి
- అందుకే యువత ఓడగొట్టి ఇంటికి పంపారు
- విద్యాశాఖను భ్రష్టు పట్టించిన చరిత్ర గొడ్డలిపార్టీదే
- టీడీపీ హయాంలోనే 13 డీఎస్సీల ద్వారా రికార్డు స్థాయిలో 1,96,000 పోస్టుల భర్తీ
- జాతీయ ప్రమాణాలతో మెగా డీఎస్సీ పరీక్షలు
- విజయనగరం పార్లమెంటు అధ్యక్షుడు నాగార్జున



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ హయాంలో ఇప్పటివరకు 13 డీఎస్సీలు నిర్వహించి రికార్డు స్థాయిలో 1,96,000 పోస్టులను భర్తీ చేసిన ఘన చరిత్ర ఉందని విజయనగరం పార్లమెంట్ అధ్యక్షులు కిమిడి నాగార్జున స్పష్టం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి నారా లోకేష్ యువతకు ఇచ్చిన మాట ప్రకారం 16 వేలకు పైగా పోస్టుల భర్తీ ప్రక్రియను పారదర్శకంగా చేపడితే ఓర్వలేక పథకం ప్రకారం బురదజల్లి తప్పుడు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

### సీబీటీ విధానంలో డీఎస్సీ పరీక్షలు

ఈ డీఎస్సీకి సుమారు 6 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, 3,36,000 మంది అభ్యర్థులు ఎంతో నమ్మకంతో పోటీ పడ్డారు. జాతీయ స్థాయిలో ఐబీపీఎస్, ఆర్ఆర్‌బీ, హైకోర్టు పరీక్షలకు వాడే అత్యంత అధునాతన 'కంప్యూటర్ బేస్డ్ టెస్ట్' విధానాన్ని ఇక్కడా ఉపయోగించాం. పక్కపక్కన కూర్చున్న అభ్యర్థులకు కూడా ప్రశ్నల క్రమం ఒకేలా ఉండదు. డేటా డిలీట్ అయిపోయిందని, మెరిట్ లిస్ట్ పెట్టలేదని వైకాపా నేతలు అడ్డగోలు అబద్ధాలు మాట్లాడుతు న్నారు. గత ఏడాది (22-08-2025) నాడే పూర్తిస్థాయిలో రిజర్వేషన్లు, రోస్టర్ పాయింట్లతో కూడిన మెరిట్ లిస్ట్ విడుదల చేయడం జరిగింది. స్పోర్ట్స్ కోటా కింద వచ్చిన సర్టిఫికెట్లను ఆయా అధికారిక అసోసియేషన్లకు పంపి పూర్తిగా ధృవీకరించిన తర్వాతే పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు.

### నాడు దండుకుంది వాస్తవం కాదా?

మొత్తం 431 పోస్టులకు గానూ అర్హులైన 382 పోస్టులను భర్తీ చేశాం. బ్రిడ్జ్ గేమ్ పేరుతో పేకాట ఆడేవాళ్లకు ఉద్యోగాలు ఇస్తున్నారని బొత్స చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తాము ఇచ్చిన ఉద్యోగాల్లో పేకాట ఆడేవాళ్లు ఎవరికైనా ఉద్యోగం వచ్చినట్లు నిరూపించగలరా అని సవాల్ విసిరారు. వైకాపా అధి కారంలో ఉన్న ఐదేళ్ల కాలంలో ఒక్క డీఎస్సీ అయినా నిర్వహిం చారా అని సూటిగా ప్రశ్నించారు. బొత్స సత్యనారాయణ విద్యా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు 800 అక్రమ బదిలీలు జరిగాయని, ఒక్కో బదిలీకి రూ.5 లక్షల నుంచి రూ.7 లక్షల వరకు చేతులు మారాయనేది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. విద్యాశాఖను భ్రష్టు పట్టించిన చరిత్ర వైకాపాది అయితే..వ్యవస్థలను బలపరిచేది తెలుగుదేశం అని చెప్పారు. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 పరీక్షల్లో అవకతవకల వల్ల అభ్యర్థులు కోర్టుకు వెళ్లిన విషయాన్ని, కోర్టు కూడా ఆ వ్యవహారంలో తప్పులు ఉన్నట్లు గుర్తించిన విషయాన్ని గుర్తుచేశారు. వ్యవస్థలను భ్రష్టు పట్టించిన చరిత్ర వైకాపాది అయితే, వ్యవస్థలను బలపరిచేది తెలుగుదేశం పార్టీ అని చెప్పారు. లోకేష్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకో వాలని డిమాండ్ చేశారు.

చైతన్యరథం

# పీఎం ఆదర్శ గ్రామ యోజన నిధులు పెంచండి

- 58 సంక్షేమ హాస్టళ్లు మంజూరు చేయాలి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- కేంద్ర మంత్రితో జూమ్ మీటింగ్‌లో వినతి

అమరావతి(చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయం-సాధికారత శాఖ మంత్రి కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ ఖతిక్, కేంద్ర మంత్రి రాందాస్ అద్వాలే అధ్యక్షతన జామ్ వేదికగా నేషనల్ కౌన్సిల్ ఫర్ సోషల్ జస్టిస్ సమావేశం బుధవా రం జరిగింది. ఈ సమావేశానికి అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులు జామ్‌లో హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సమావేశంలో మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి పాల్గొని మాట్లాడారు. పీఎం ఆదర్శ గ్రామ యోజనకి అదనంగా రూ.50 లక్షలు పెంచాలని కోరారు. రాష్ట్రానికి నూతనంగా 58 సంక్షేమ హాస్టళ్లు మంజూరు చేయాలని, హాస్టళ్ల నిర్మాణం కోసం ఇచ్చే రూ. 3 లక్షలను రూ.5 లక్షలకు పెంచాలని మంత్రి డిఎస్ బీవీ స్వామి కోరారు. పీఎం అజయ్ కింద ఇచ్చే రుణాలను అధికశాతం మహిళలకు ఇవ్వాలని, రుణాలకు మహిళలకు 50 శాతం సబ్సిడీ వర్తింపచేయాలని కోరారు. ఎస్సీల ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం పని చేస్తుం దన్నారు. ఎస్సీల విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. సమాజంలో ఎస్సీలు అనే విధాల అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మంత్రితో పాటు సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి ఎం.ఎం.నాయక్, డైరెక్టర్ బి.లావణ్యవేణి తదితరులు పాల్గొన్నారు.



# గొడ్డలి పార్టీకి ఓటుతో పోటు

- ఐదేళ్ల దుర్మార్గపు పాలనకు విసిగిపోయి 11సీట్లతో ప్రజలు బుద్ధి చెప్పారు
- ప్రజావేదిక భవనాన్ని కూల్చడంతోనే నాడు దుర్మార్గ పాలన ప్రారంభమైంది
- గొడ్డలి పార్టీ 16 పేజీల పుస్తకంలో ఒక్కటైనా మంచి పని ఉందా?
- దొంగ అంకెలపై ఆర్టీఐ కింద లెక్కలు తేలుస్తాం
- త్వరలోనే జగన్ జైలుకు పోయే రోజొస్తుంది
- టీడీపీ ప్రధాన కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు

మంగళగిరి(చైతన్యరథం): తెలుగుదేశం వర్చువల్ మహానాడు నిర్వహించుకుంటున్న సందర్భాన్ని చూసి ఓర్వలేక అదేరోజున వైసీపీ ఒక రాష్ట్రస్థాయి సమావేశం పెట్టి "వెన్నుపోటుకు రెండేళ్లు" అనే ఒక హాస్యాస్పదమైన పుస్తకాన్ని విడుదల చేయడాన్ని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు తీవ్రంగా తప్పుపట్టారు. ఈ సందర్భంగా పుస్తక రచయితకు, దాన్ని ఆమోదించిన వైసీపీ అధినేత జగన్‌రెడ్డికి ఆయన కొన్ని సూటి ప్రశ్నలు వేశారు. అసలు ఎవరు ఎవరికి వెన్నుపోటు పొడి చారో రాసిన మేధావికి, జగన్‌రెడ్డికి కనీస అవగాహన ఉన్నట్టు లేదు. రెండేళ్ల కిందట జూన్ 2024లో ఈ రాష్ట్రంలో ఏం జరిగింది? సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. చంద్రబాబు మీకో, మీ బాబాయికో, మీ నాన్నకో వెన్నుపోటు పొడవలేదు. మీ ఐదేళ్ల తుగ్లక్ పాలనకు విసిగిపోయి ప్రజలే మీకు ఓటుతో పోటు పొడిచి కోలుకోలేని దెబ్బ కొట్టారు. ఆ విషయాన్ని జగన్‌రెడ్డి ఇంకా గమనించకపోవడం విచారకరమన్నారు. టీడీపీ కేంద్ర కార్యాల యంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడు తూ నవరత్నాలు అని గొప్పగా చెప్పావు..అవి కేవలం 'రాళ్లు' అని అర్థమైంది. అందుకే 11 సీట్లు ఇచ్చి ఇంటికి పంపించారు. రాజకీయాల్లో ఒక ప్రాథమిక సూత్రం ఉంటుంది. మంచి చేస్తే అధికారం ఇస్తారు, తప్పులు చేస్తే ప్రతిపక్షంలో కూర్చోబెడతారు. నీకు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కలేదంటే ఐదేళ్ల కాలంలో నువ్వు ఎంతటి దుర్మార్గపు పరిపాలన సాగించావో అర్థం చేసుకో వచ్చునని హితవుపలికారు.

## గొడ్డలి పార్టీ దుర్మార్గ పాలనకు సాక్ష్యాలు

ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు ఇచ్చిన తీర్పును 'వెన్నుపోటు'గా అభివర్ణించే జగన్‌రెడ్డి భవిష్యత్తులో చరిత్ర హీనుడిగా మిగిలి పోవడం ఖాయం. వైసీపీ విడుదల చేసిన 16 పేజీల పుస్తకంలో కూటమి ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించా రు. అసలు రాష్ట్రంలో దుర్మార్గపు పాలన ఎక్కడ ప్రారంభమైందో, ఐదేళ్లలో జగన్‌రెడ్డి చేసిన చారిత్రక తప్పిదాలు ఏమిటో ఆయన ఆధారాలతో సహా ఎండగట్టారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ సొమ్ముతో నిర్మించిన 'ప్రజావేదిక' భవనాన్ని పగలగొట్టావు. అక్కడితో నీ కక్ష సాధింపు ఆగిందా? తెలుగుదేశం హయాంలో అవినీతి జరిగిందనే నెపంతో ఇసుక పాలసీని రద్దు చేసి దాదాపు ఆరు



నెలల పాటు 40 నుంచి 50 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేశావు. నువ్వు కొత్త పాలసీ తెచ్చే సరికి వర్షాలు పడి ఇసుక అంతా కొట్టుకుపోయింది. కూలీల పొట్టగొ ట్టిన పాపం తగలబట్టే ప్రజలు మిమ్మల్ని 11 సీట్లకు పరిమితం చేశారు. చంద్రబాబు నిన్ను వెన్నుపోటు పొడవలేదు, ఆంధ్రప్రదేశ్ ప్రజలే 'ఓటు' అనే కత్తితో నిన్ను పొడిచి చంపకుండా 11 సీట్లతో వదిలేశారని దుయ్యబట్టారు.

## కరోనాలోనూ దోపిడీ చేశావ్

ప్రపంచం మొత్తం కరోనాతో అల్లాడిపోతుంటే.. 'పారాసిట మాల్ వేసుకోండి, బ్లీచింగ్ పౌడర్ చల్లండి' అని జోకులు వేశావు. ఆ బ్లీచింగ్ పౌడర్ కొనుగోళ్లలోనూ అవినీతికి పాల్పడ్డావు. ఎంతో మంది పోలీసులు, డాక్టర్లు, నర్సులు, సామాన్య ప్రజలు ప్రాణాలు కోల్పోతే వారికి కనీస సాయం చేయలేదు. కరోనాతో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.50 వేల చొప్పున ఇవ్వాలని సుప్రీంకోర్టు చెబితే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రూ.1,300 కోట్లను కూడా నువ్వు నొక్కేశావు. చనిపోయిన వారికి 'సహజ మరణం' అని తప్పుడు సర్టిఫికెట్లు ఇప్పించి ఆ నిధులను నీ స్కీములకు వాడుకున్న ఘను డివి నువ్వు. నువ్వు చేసిన మంచి ఏమిటా అని నీ 16 పేజీల పుస్తకం మొత్తం వెతికాం. ఎక్కడా ఒక్కటంటే ఒక్కటి కూడా కనిపించలేదు. అందులో నువ్వు వేసిన దొంగ అంకెలపై మేము ఆర్టీఐ కింద లెక్కలు తేలుస్తాం. నువ్వు గొప్పగా చెప్పుకునే 'బటన్ నొక్కుడు' వెనుక ఉన్న అసలు నిజం ఏమిటంటే 3 లక్షల మంది లబ్ధిదారులు ఉంటే బటన్ నొక్కిన రోజు లక్ష మందికి మాత్రమే డబ్బులు వెళ్లేవి. మిగిలిన రెండు లక్షల మందికి ఎప్పుడు వెళ్లా యో, అసలు వెళ్లాయో లేదో జూన్ 2024లో మేము అధికారం లోకి వచ్చాకే లెక్కలు తేలుతున్నాయి. ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా చిన్నాభిన్నం చేసి ఏకంగా రూ.10 లక్షల కోట్ల అప్పు మిగిల్చి వెళ్లావు. జూన్ 2024లో కూటమి ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన తర్వాత అసలు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎక్కడ ఉందో, అప్పులు ఎక్కడెక్కడ చేశారో తెలుసుకోవడానికే మాకు ఆరు నెలలకు పైగా సమయం పట్టిందంటే నువ్వు ఎంతటి దారుణమైన ఆర్థిక విధ్వంసానికి పాల్పడ్డావో అర్థం చేసుకోవచ్చు. భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి ఆర్థిక అరాచకం జరగలేదని ధ్వజమెత్తారు.

## రూ. 2.26 లక్షల కోట్ల అప్పులు పెట్టి వెళ్లావు

గొడ్డలిపార్టీ పాలనలో అది ఇచ్చా, ఇది ఇచ్చా అని గొప్పలు చెప్పుకుంటున్న జగన్‌రెడ్డి రాష్ట్రానికి రూ.2.26 లక్షల కోట్ల బాకీలు పెట్టి వెళ్లావు. ఉద్యోగుల జీతాలు, రైతుల ధాన్యం బకాయి లు, కాంట్రాక్టర్ల బిల్లులు, చివరికి ఆరోగ్యశ్రీ బిల్లులు కూడా ఎగ్గొట్టావు. అంతెందుకు స్కూల్ పిల్లలకు సప్లై చేసిన 'చిక్కీల' డబ్బులు కూడా ఇవ్వకుండా నొక్కేసావు. యూనివర్సిటీల దగ్గర ఉన్న నిధులను కూడా 'హై రిటర్న్లు ఇస్తాం' అని మాయమాటలు చెప్పి లాగేసుకున్నావు. భారతదేశంలో ఇలా కూడా ఆర్థిక విధ్వం సం చేయొచ్చని చూపించిన శిల్పివి నువ్వు. భవిష్యత్తులో రాష్ట్రా నికి రాబోయే మద్యం ఆదాయాన్ని ఏకంగా 15 ఏళ్ల పాటు తాకట్టు పెట్టి రూ.23 వేల కోట్లో, 24 వేల కోట్లో అప్పు తెచ్చి పంచావు. దీనిని ఆ రోజు కేంద్ర ప్రభుత్వం కూడా ఒప్పుకోలేదు. ఆఖరికి తహసీల్దారు ఆఫీసులు, కలెక్టరేట్లు, ప్రభుత్వ ఆస్తుల న్నింటినీ తాకట్టు పెట్టిన ఘనుడివి నువ్వు. ఎన్నికల ముందు సీపీఎస్ రద్దు చేస్తానని మాట ఇచ్చి మాట తప్పావు. ఉద్యోగులకు రివర్స్ పీఆర్సీ ఇచ్చి మోసం చేశావు. '2024 ఎన్నికల నాటికి సంపూర్ణ మద్యనిషేధం చేసి మాత్రమే ఓట్లు అడుగుతాను' అని మీడియా సాక్షిగా చెప్పిన నువ్వు మద్యం ఆదాయాన్ని 15 ఏళ్లు తాకట్టు పెట్టడం ఏ రకమైన నీతి? నీ పరిపాలనలో ఏ స్కీమ్ చూసినా అవినీతేనని దుయ్యబట్టారు.

## ఊచలు లెక్కబెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి

దేవుడి ప్రసాదం దగ్గర నుంచి మీ బాబాయ్ మర్డర్ వరకు ప్రతిదానిపైనా సీబీఐ ఎంక్వైరీలు, సిట్ విచారణలు నడుస్తున్నాయి. ప్రపంచంలో క్రైమ్ ఇలా కూడా చేయొచ్చు అనే సరికొత్త విధానా న్ని ప్రవేశపెట్టావు. వీటన్నింటికీ సాక్ష్యాధారాలు సేకరించడానికి మాకు కొంచెం టైం పట్టింది తప్ప.. లేకపోతే ఈపాటికి మొత్తం 'తాడేపల్లి బంగ్లా' అంతా జైల్లో ఉండేది. గతంలో 16 నెలలు జైల్లో లెక్కపెట్టావు, మళ్ళీ లెక్కపెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ప్రజలకు మునిగిపోయే ల్యాండ్స్ ఇచ్చి '30 లక్షల ఇళ్ల స్థలాలు' అని దొంగ ప్రచారం చేసుకున్నావు. అందులో మట్టి తోలకం పేరుతో వేల కోట్లు స్వాహా చేశారు. ఇక పోలవరం ప్రాజెక్టును 'రివర్స్ టెండరింగ్' అని చెప్పి పూర్తిగా దెబ్బతీశావు. నువ్వు పెట్టిన మినిస్టర్‌కి అసలు 'డయాఫ్రమ్ వాల్' అంటే ఏమిటో కూడా తెలియదు. నీ నిర్వాకం వల్ల ఇవాళ మళ్లీ డయాఫ్రమ్ వాల్ కట్టా ల్సిన పరిస్థితి వచ్చింది. నీ హయాంలో స్కామ్ లేని డిపార్ట్‌మెంట్, ప్రాజెక్టు ఒక్కటైనా ఉందా? అని ప్రశ్నించారు.

## అనకొండ కన్నా పెద్ద స్కామ్‌లు చేశారు

నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో సాక్షిగా జగన్ హయాంలో రాష్ట్రంలో 30 వేల మంది ఆడపిల్లలు మిస్ అయ్యారు. బజార్లో ఉల్లిపాయలు అమ్మినట్టు గంజాయి అమ్మించారు. రెడ్ శాండర్స్ స్మగ్లింగ్‌కు అడ్డు అదుపు లేకుండా చేశారు. అంతర్జాతీయ డ్రగ్స్ కంటైనర్లు విజయవాడ అడ్రస్‌కు వచ్చేలా ఏపీని డ్రగ్స్ క్యాపిటల్‌గా మార్చారు. 60 వేల ఎకరాల్లో గంజాయి సాగు చేయించి స్కూల్ పిల్లలకు అలవాటు చేసి యువత భవిష్యత్తును నాశనం చేశారు. గతంలో దేశంలో లాలూప్రసాద్ యాదవ్ గడ్డి స్కామ్, బోఫోర్స్ స్కామ్ వంటివి చూశాం. కానీ జగన్ హయాంలో దాదాపు 15 నుంచి 16 భారీ స్కాములు జరిగాయి. ఇవి అనకొండ కంటే పెద్దవి. 108 వాహనాల దగ్గర నుంచి విద్యార్థుల ట్యాబ్‌లు, చిక్కీల కొనుగోళ్లు, చివరికి దేవుడి ప్రసాదం వరకు దేనినీ వదలకుండా లూటీ చేశారు. సొంత బాబాయ్‌ని చంపించి సీబీఐ ఎంక్వైరీ వద్దు అన్నారు. కానీ సొంత చెల్లి రోడ్డు మీద నిలబడి పోరాడితే ఇవాళ ఆ కేసు ఒక కొలిక్కి వచ్చింది. కన్న తల్లిని, తోడబుట్టిన చెల్లిని ఆదరించని నువ్వు.. మనిషి అనే పదానికి అర్హుడివేనా? డబ్బులు ఉన్నాయి కదా అని వెదవలతో పుస్తకాలు రాయించి 'చంద్రబాబు వెన్నుపోటు' అని అబద్ధాలు ప్రచారం చేస్తే ఎవరూ నమ్మరు. మేము చెబుతున్న ఈ నిజాల్లో ఒక్కటైనా అబద్ధం ఉంటే కోర్టుకు వెళ్లు లేదా సీబీఐ ఎంక్వైరీ వేయించుకో. గతంలో నీకు నచ్చని తీర్పులు ఇచ్చారని సాక్షాత్తు 'చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా'పైనే ఫిర్యాదు చేసిన దుర్మార్గపు చరిత్ర నీది. నీ రాతలు, నీ చేతలు చూసి నీ పార్టీ క్యాడర్ కూడా నీతో ఉండటానికి భయపడుతోంది. ఆ రోజు మీ బాబాయ్ వివేకాని చంపిన రోజు అది ఖచ్చితంగా నరకాసుర వధే. సీబీఐ దర్యాప్తు తుది దశకు వచ్చింది. త్వరలోనే తాడేపల్లి అంతఃపురం పగలడం, ఆ గుమ్మాలు దాటి ఊసల వెనక్కి వెళ్లే రోజులు చాలా దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు.

## ప్రజల ఓటుతో పోటు అని పుస్తకం రాసుకో

నువ్వు నిజాయితీ ఉన్న రాజకీయ నాయకుడివి అయితే 'చంద్రబాబు వెన్నుపోటు' అని కాదు, 'ప్రజల ఓటుతో పోటు' అని పుస్తకం రాసుకుని ఆ గాయాన్ని ఎలా మానిపించుకోవాలో చూడు. నీ దగ్గర నిజంగానే ఆధారాలు ఉంటే కోర్టుకు వెళ్లు. నీకు ఎలాగో ప్రతి దానికి కోర్టుకు వెళ్లడం అలవాటే కదా? కోర్టు కంటెంప్ట్ ఆర్డర్స్ ఇచ్చినా అమలు చేయకుండా సుప్రీంకోర్టు దాకా వెళ్లిన చరిత్ర నీది. ఈ ప్రవర్తన ఇకనైనా మార్చుకోవాలని హితవుపలికా రు. కూటమి ప్రభుత్వం ఒక సిద్ధాంతం ప్రకారం నడుస్తోంది. మాకు కక్షపూరిత చర్యలు తీసుకోవాలనే ఆలోచనే ఉంటే ఈ మూడు నెలల్లోనే మీ పార్టీకి చెందిన 3 వేల మందిపైన చిప్పకూడు తినేవారు. మీ అవినీతికి సహకరించిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారు లతో సహా 3 వేల మందిపై కేసులు సిద్ధంగా ఉన్నాయి. కానీ మీలాగా దుర్మార్గంగా కాకుండా చట్టబద్ధంగా సాక్ష్యాలతో, సిట్ రిపోర్టులతో ఛార్జ్‌షీట్ ఫైల్ చేసి లోపల వేయాలని చూస్తున్నాం. మాది గనుక నీలాంటి పరిపాలన అయి ఉంటే ఈపాటికి వైసీపీ ఆఫీస్ కాదు కదా నీ ఇంటి నీడను కూడా తాకడానికి మీ వాళ్లు భయపడేవాళ్లు. ఇప్పటికీ నీకు జ్ఞానోదయం కాకపోతే నిన్ను ఆ దేవుడు కూడా రక్షించలేదు. ఇటువంటి దొంగ పుస్తకాలు, మోస పూరిత ప్రకటనలను ప్రజలు ఎవరూ నమ్మవద్దని విజ్ఞప్తిచేశారు.

చైతన్యరథం

# వైసీపీ నేతల అండతో 50 ఎకరాలు కబ్జా

- జగనన్న భూ సర్వేలో తిరకాసు
- రికార్డుల్లో భూమి మాయం
- ప్రజావినతుల్లో బాధితుల ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన మంత్రి సవిత



మంగళగిరి(చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై అర్జీలు అందజేశారు. ఏలూరు జిల్లా పెదపాడుకు చెందిన పోతు రాజు తమ భూమికి గత ప్రభుత్వంలో అక్రమంగా పాస్‌పుస్తకాలు జారీ చేశారని ఫిర్యాదుచేశారు. గ్రామంలో తమకు 10 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా గుర్రుడి ప్రసాద్, కామాజాన్ పీటర్ అనే వ్యక్తులు నకిలీ డాక్యుమెంట్లను సృష్టించారని తెలిపారు. వైసీపీ ఎంపీటీసీ, జడ్పీటీసీ, స్థానిక నాయకుల ఒత్తిళ్లకు లొంగి అప్పటి తహసీల్దారు, వీఆర్వోలు విచారణ లేకుండానే ఆ నకిలీ పత్రాల ఆధారంగా భూమిని ఆన్‌లైన్ చేసి వారికి దొంగ పాస్ పుస్తకాలు జారీచేశారని ఫిర్యాదు చేశారు. హైకోర్టును ఆశ్రయించగా కోర్టు తమకుఅనుకూలంగా ఉత్తర్వులు జారీచేసినా భూమిని తిరిగి తమ పేరుపై మార్చాల్సిన తహసీల్దారు, వీఆర్వోలు అవతలి వ్యక్తి ఆర్డీవో దగ్గర వేసిన అప్పీల్ సాకును చూపుతూ కావాలనే కాలయాపన చేస్తున్నారని తెలిపారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. బీసీ సంక్షేమ మంత్రి సవిత, ఏపీ వన్నెకుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ రాజన్ అర్జీలు స్వీకరించారు.



### వైసీపీ నేత అండతో భూ కబ్జా

విజయనగరానికి చెందిన పద్మ లియోని గ్రీవెన్స్ అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తన తల్లి విశాఖపట్నంలో ప్రభుత్వ ఉపాధ్యాయు రాలిగా పనిచేస్తూ 1993లో మరణించారు. ఆమె మరణానంతరం వచ్చిన ఉద్యోగ ప్రయోజనాలు (డెత్ బెనిఫిట్స్) డబ్బుతో తన తండ్రి లేటు సలాది ముత్యాల రాయుడు విజయనగరంలో సుమారు 50 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. తల్లికి ఏకైక సంతానమైన తాను మైనర్‌గా ఉన్నప్పుడు తండ్రి రెండో వివాహం చేసు కున్నారు. 2020లో తండ్రి మరణించిన తర్వాత రెండో భార్య కుమార్తెలు తప్పుడు సమాచారంతో ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ పొంది ఆ భూమిని క్లైమ్ చేయాలని చూశారు. ఆ సమయంలో విజయ నగరా నికి చెందిన రియల్టర్ అప్పలరాజు సహాయం చేస్తా నని నమ్మించాడు.అతని సూచనల మేరకు తహసీల్దార్ కు దరఖాస్తు చేసుకోగా విచారణ జరిపిన అధికారులు రెండో భార్య కుమార్తెల తప్పుడు సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అయితే అప్పలరాజు నమ్మించి ఖాళీ స్టాంప్ పేపర్లపై తన సంతకాలు తీసుకుని తనకు తెలియకుండా 50 ఎకరాల భూమిని ఆక్రమించుకున్నాడు.ఈ 50 ఎకరాలకు తోడు మరికొంత భూమిని కలిపి సుమారు 80 ఎకరాల విస్తీర్ణంలో ఏఆర్ గ్రౌండ్స్ పేరిట ఒక భారీ అక్రమ లేఅవుట్‌ను రాత్రికి రాత్రే సిద్ధంచేశారు. వైసీపీ జిల్లాకు చెందిన ఇతర ముఖ్యనేతల పూర్తిసహకారంతో జిల్లా అధికారులను మభ్యపెట్టి ఈదందా సాగించారు. ఈ లే అవుట్ కోసం ప్రభుత్వ పంట కాలువలు, చిన్న చిన్న చెరువులను సైతం ఆక్రమించారు. వీఎంఆర్‌డీఏ అనుమతి లేకుండా చుట్టూ ప్రహరీ గోడను కూడా నిర్మించారు. ఈఅక్రమ లేఅవుట్ ద్వారా వైసీపీ నేతలు దాదాపు 700కోట్ల రూపాయల లబ్ధి పొందుతున్నారు. వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### సర్వేలో భూమిని తగ్గించి చూపారు

– గుంటూరు జిల్లా తాడికొండ మండలం ప్రత్తిపాడుకు చెందిన చల్లా పరమేశ్వరి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ 70 సెంట్ల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమికి సంబంధించి ప్రస్తుతం కోర్టులో కేసు నడుస్తోంది. జగనన్న భూ సర్వేలో అధికారులు 7 సెంట్లు తగ్గించి కేవలం 63 సెంట్లుగా నమోదు చేశారు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరిం చాలని కోరారు.

– నంద్యాల జిల్లా మహానంది మండలం బవసపురం గ్రామా నికి చెందిన సరోజమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నంబరు 6/2లో మొత్తం 4.96 ఎకరాల భూమి ఉండేది. అందులో నుంచి తాము గతంలో 2.40 ఎకరాల భూమి ని ఇతరులకు విక్రయించాం. ఆ లెక్కన తమకు ఇంకా 2.56 ఎకరాల పొలం మిగిలి ఉండాలి. ఇటీవల రీసర్వే తర్వాత 1.21 ఎకరాలుగా మార్చి తీవ్ర అన్యాయం చేశారు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### భూమిని తప్పుగా నమోదు చేశారు

అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం చల్లవారి పల్లి గ్రామానికి చెందిన చల్లా గోపాల్ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెంబర్లు 99–బీ, 99–సీ, 105–3లలో వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిపై గత 50సంవత్సరాలుగా స్వయంగా తానే వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. అయితే ఇటీవల ఆన్‌లైన్ రికార్డులలో (అడంగల్/ పాస్ బుక్) ఈ సర్వే నెంబర్లకు సంబంధించిన వివరాలను అధికా రులు తప్పుగా నమోదు చేశారు. దీనికి తోడు జములపాడు పరిధిలో ఉన్న తనకు సంబంధించిన మరో 1ఎకరం పొలం ఆన్‌లైన్ రికార్డులకే ఎక్కలేదు. దీని గురించి రెవెన్యూ అధికారులను నిలదీయగా ఆభూమి‘22ఏ’(నిషేధిత జాబితా)లో ఉందని పొంతన లేని సమాధానాలు చెబుతూ తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఈ రికార్డుల తప్పులను సరిచేయా లని స్థానిక విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, తహసీల్దార్ల చుట్టూ అనేకసార్లు తిరిగి అర్జీలు సమర్పించారు. అయినా స్థానిక అధికారులు ఎలాంటి స్పందన చూపలేదు. వారిపై చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

# ప్రజా విజయానికి సరిగ్గా రెండేళ్లు

2024 జూన్ 4 ఈ తేదీ రాష్ట్ర చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోయే రోజు. వైసీపీ పాలనతో విసుగు చెందిన ప్రజలు కూటమి పార్టీలను అఖండ మెజార్టీతో గెలిపించిన రోజు. రాష్ట్ర చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో 175 అసెంబ్లీ స్థానాల్లో 164 చోట్ల కూటమి అభ్యర్థులు విజయ దుందుభి మోగించిన రోజు. ఒక నిరంకుశ పాలకుడి పాలనలో తీవ్ర నిరాశకు గురైన యువత, సాగు సాయం అందని అన్నదాత, తీవ్ర అవమానాలకు గురైన ఉద్యోగస్థులు, కనీసం భద్రత, భరోసా కరవైన మహిళ మూర్తులు వేసిన ఓట్లకు ఫ్యాన్ రెక్కలు విరిగిపోయిన రోజు. ఇది కేవలం ఎన్నికల గెలుపు మాత్రమే కాదు.. కూటమి పార్టీలపై ప్రజలు పెట్టుకున్న నమ్మకం. ఈ విజయంతో ఐదు కోట్ల ప్రజల ఆకాంక్షలు ఆ రోజు ప్రతిబింబించాయి. అఖండ మెజార్టీతో ఎన్డీయే కూటమిని గెలిపించాయి.

అధికారం అహం తలకెక్కి గర్వంతో పాలన సాగించిన ఓ నియంతకు ఈ విజయం గుణపాఠం. 2019 ఎన్నికల్లో 151 స్థానాల్లో గెలుపు సాధించి ప్రజలు పెట్టుకున్న నమ్మకానికి వైసీపీ తూట్లు పొడిచింది. ప్రజా సంక్షేమాన్ని అటకెక్కించి రాజకీయ కక్ష సాధింపు చర్యలకు ఆ పార్టీ గేట్లు తెరిచింది. ద్వాపరయుగంలో జరిగిన కౌరవ సభకు ఏ మాత్రం తీసిపోని విధంగా ఓ మహిళను నిండు అసెంబ్లీలో తీవ్ర పదజాలంతో దూషించిన ఆ క్షణాలు... సుమారు 70 సంవత్సరాలు పైబడిన ఓ పెద్దాయన కంటి నుంచి జారిన కన్నీరు రాష్ట్ర ప్రజలను తిరుగుబాటు వైపు మరల్చాయి. బహుశా ఆ కన్నీరే ఆ నియంత పార్టీకి ఓ ముని శాపంగా మారింది ఏమో.. అందుకే ఏకంగా 151 స్థానాలు నుంచి 11 సీట్లకు పడి నేల చూపులు చూసింది. ఐదేళ్ల ఆ రాక్షస పాలనలో ప్రజలు విస్తుపోయారు. కొందరి ప్రజా ప్రతినిధులకు బూతులు, తిట్లు కొలమానంగా మంత్రి పదవులు కట్టబెట్టారు. పవిత్ర తిరుమల ప్రసాదం కల్తీ చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారు. అంతర్వేదిలో రథం దగ్ధం నుంచి రామ తీర్థంలో శ్రీ రాముడు విగ్రహం ధ్వంసం వరకు అనేక దాడులకు తెగబడ్డారు. కల్తీ మద్యంతో సుమారు 32వేల మంది ఆడ తల్లుల మంగళ సూత్రలు మంటల్లో కలిపారు. లక్ష మంది వరకు ఆసుపత్రి పాలు చేసి అనేక వేల కుటుంబాలను రోడ్డునా పడేశారు. ఇసుక నుంచి మైన్స్ వరకు దోపిడి చేసి లక్షల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకున్నారు. అడవులను చెరబట్టి మడ అడవులు నుంచి శేషాచలంలోని విలువైన ఎర్ర చందనం వరకు విదేశాలకు యథేచ్ఛగా తరలించారు. చివరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి పేదల భూములను కాజేయాలని చూశారు.

శరీరానికి హృదయం ఎలాగో ఒక రాష్ట్రానికి రాజధాని అలాంటిది. అలాంటి రాజధానిపై అప్పటి ప్రభుత్వం చేయని కుట్ర లేదు. భూములు ఇచ్చిన రైతన్నలను తీవ్ర అవమానాలకు గురి చేసి సుమారు 3000పైగా కేసులు పెట్టారు. 300 మంది మరణానికి కారణమయ్యారు. మూడు రాజధానులు అంటు కాలం వెళ్లదీసి చివరకు రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను ఇండియా మ్యాప్ లో పెట్టారు. డా. బి. ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రాజారెడ్డి రాజ్యాంగాన్ని రాష్ట్రంలో అమలు చేశారు. అక్రమ కేసులతో ప్రతిపక్ష నాయకుల గొంతులను మూశారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా నిలిచే పత్రికలు, మీడియా ఛానెళ్ల బావ ప్రకటన స్వేచ్ఛా హక్కును హరించారు. దేవాలయాలుగా భావించే పార్టీ ఆఫీసులపై ఏకంగా రౌడీలతో దాడులు చేయించారు. ప్రజల ఆకాంక్షలు, ఆశయాలకు వేదికగా నిలిచే అసెంబ్లీని కేవలం వారి సొంత డబ్బా కొట్టుకోవడానికి మాత్రమే ఉపయోగించారు.

ఈ రాక్షస పాలన ఆగడాలు ఇంతటితో ఆగలేదు. కనీసం ఒక్క రూపాయి కూడా అవినీతి లేని స్కిల్ కేసులో నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా ఇరికించి 52 రోజులు జైల్లో పెట్టారు. దోమలతో నిండిన చీకటి గదిలో కనీస సౌకర్యాలను దూరం చేసి జైల్లో నానా ఇబ్బందులకు గురి చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచంలోని అనేక నగరాల్లో నిరసనలు జ్వాలలు రగిలాయి. తెలుగు పౌరులంతా ఒక్కటీగా నిలబడి నారా కుటుంబానికి అండగా నిలబడ్డారు. ఆ సమయంలోనే జనసేనాని పవన్ కల్యాణ్ ఆ నియంత పాలనపై యుద్ధం ప్రకటించారు. 2023 సెప్టెంబర్ 14న రాజమండ్రి జైల్లో ఉన్న చంద్రబాబు నాయుడుని కలిసి భవిష్యత్ రాజకీయాలపై మంతనాలు జరిపారు. వెంటనే బయటకు వచ్చి 2024 ఎన్నికల్లో కూటమిగా పోటీ చేస్తామని ప్రకటించారు. ఆ ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో ఓ కీలక మల్పుగా మారింది. ఓట్లు చీలకుండా చాలా చాకచక్యంగా టీడీపీ, బీజేపీ, జనసేన ఒక్కటై కూటమిగా ఏర్పడి నియంతృత్వ పాలనను కూకటి వేళ్లతో పెకలించాయి.

ప్రజల విశ్వాసం, నమ్మకానికి ప్రతీకగా నిలిచిన 2024 కూటమి గెలుపు రాష్ట్ర ప్రగతికి బాటలు వేసింది. విధ్వంసం పాలనతో 10ఏళ్లు వెనక్కి పోయిన రాష్ట్రాన్ని చంద్రబాబు సంకల్ప సిద్ధితో పునఃనిర్మాణం చేపట్టారు. రాష్ట్ర ప్రజల కలల సౌధం అమరావతికి చట్టబద్ధత కల్పించి ప్రపంచ నగరంగా నిర్మాణం చేపట్టారు. ఆధునిక దేవాలయాలుగా భావించే పోలవరం, బనకచర్ల, వెలిగొండ ప్రాజెక్టుల పనులు పురోగతి సాధించాయి. ఉత్తరాంధ్రుల చిరకాల స్వప్నం భోగాపురం విమానాశ్రయం దాదాపుగా పూర్తి చేసి కొద్ది రోజుల్లో ప్రారంభానికి సిద్ధం చేశారు. అభివృద్ధితో పాటు సంక్షేమం అనే జోడెద్దుల బండితో కూటమి ప్రభుత్వం సవారీ చేస్తోంది. యువతకు ఇచ్చిన మాట ప్రకారం 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటికే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించి.. మన దేశానికి వస్తున్న పెట్టుబడుల్లో 25 శాతం మన రాష్ట్రానికి తీసుకొస్తున్నారు. ఒకటో తేదీకే ఇంటి వద్దకు పింఛన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సాగుబడిలో రూ.20వేలు సాయం, చదువు ఆర్థిక భారం కాకూడదని బడికి వెళ్లే ప్రతీ బిడ్డకు రూ.15వేలు, నేతన్న, మత్స కారులు, వాహన దారులకు ఆర్థిక సాయం, అన్న క్యాంటీన్లలో రూ.5లకే పేదవాడికి కడుపు నిండా అన్నం ఇలా సంక్షేమ పథకాల జాతరతో హోరెత్తిస్తున్నారు. రాష్ట్ర పురోభివృద్ధిని కాంక్షించి కూటమిగా ఏర్పడిన ఎన్డీయే పాలన ఇలానే మరో 15 ఏళ్లు కొనసాగితే ప్రజల కోరుకుంటున్న స్వర్ణాంధ్ర ఫలాలు వేగంగా చేరువవుతాయి.

- ఎన్. నీలం నాయుడు
ఎనలిస్టు, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

# సమన్వయంతో సర్ చేపడితే విజయం మనదే : మంత్రి కొలుసు

నూజివీడు (చైతన్యరథం): నూజివీడు పట్టణంలో నియోజకవర్గస్థాయి బూత్ లెవల్ ఇన్‌ఛార్జ్‌లు మరియు క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియలో భాగంగా, ఓటర్ల జాబితాను సరి చేసే ప్రక్రియలో భాగంగా, ఈ సర్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్నికల కమీషన్ నిర్వహిస్తుందన్నారు. గతంలో 2002 సంవత్సరం జరిగిన ఓట్ల జాబితా సవరణ, మరియు తొలగింపు, తిరిగి ఇన్ని సంవత్సరాల తరువాత మరలా ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం మొదలుపెట్టిందన్నారు. ఈ ప్రక్రియ సుమారు నెల పాటు జరుగుతుందని అన్నారు. దీనికి బూత్ లెవెల్, క్లస్టర్ లెవెల్ ,ఇన్చార్జీలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమంలో కష్టపడి కార్యకర్తలను ఏకతాటి పైకి తీసుకొస్తే 2029లో విజయం సాధిస్తాం అన్నారు. మొన్న జరిగిన నూజివీడు నియోజకవర్గం లో మహానాడులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ సమన్వయంతో, కష్టపడి పని చేసి రాష్ట్రంలో ప్రథమ స్థానం సంపాదించడానికి కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకి పేరు పేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో సుమారు 1877 క్లస్టర్లలో జరిగిన మహానాడుకు సుమారు. 25 లక్షల మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఇంతటి పెద్ద పార్టీ కార్యక్రమం చేసినది బహుశా తెలుగుదేశం పార్టీ ఒకటే అయ్యుంటుందన్నారు. గిన్నిస్‌బుక్‌లో కూడా రికార్డు సంపాదించుకునే సత్తా తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తే స్థానిక ఎన్నికల్లో విజయం సాధ్యం అన్నారు. సర్ ఒక్క ఉద్దేశం దాని యొక్క ఆవశ్యకత మొన్ననే తేటతెల్లమైందన్నారు. మొన్న జరిగిన బీహార్ మరియు పశ్చిమ బెంగాల్లో జరిగిన ఎన్నికల ఫలితమే దీనికి నిదర్శనం అన్నారు. పాత ఓట్ల లెక్కింపు, పాత ఓట్ల లెక్క మరియు కొత్త ఓట్లు చేర్చుట, రెండు చోట్ల ఓటు ఉండడం, వేరే వేరే ప్రాంతాల్లో ఓటు ఉండడం, దొంగ ఓట్లు ఉండడం, వీటన్నింటిని గమనించి పరిశీలించి కొత్త వాటిలో చేర్చడం, దొంగ ఓట్ల తొలగించడం, ఒక్క మనిషి రెండు చోట్ల, వేరే వేరే ఓట్లు కలిగి ఉండడం, ఇదంతా సవరణచేసే ప్రక్రియ వచ్చే జూలై 15 వరకూ జరుగుతుందన్నారు. దీనికి గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు బూత్ మరియు కస్టర్ లెవెల్, ఇన్‌ఛార్జ్‌లు ఈ ప్రక్రియలో అందరూ కష్టపడి పని చేస్తే మరలా వచ్చే 2029లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సంపాదిస్తుందన్నారు. గ్రామ ప్రాంతాల వారిని, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని విదేశాలలో నివసిస్తున్న వారిని అందరిని సమీకరించి, ఒక తాటిపైకి తెచ్చి ఓట్ల సవరణ మరియు ఓట్ల చేర్చుట, ఓటరు పేరులో తప్పులు ఉంటే సరి చేసుకోవడం వల్ల ఓట్ల సంఖ్య పెరగడం, దొంగ ఓట్లు తొలగించడం తగ్గుతుందన్నారు. దానికి ఈ ప్రక్రియ ఒక నెల పాటు జరుగుతుందని నాయకులు కార్యకర్తలు అందరూ సహకరించాలని కోరారు. గొడ్డలి పార్టీ వెన్నుపూట దినోత్సవం అనే కార్యక్రమం చేపడుతుందని నా దృష్టికి వచ్చిందని, అసలు వెన్నుపోటు పార్టీ ఎవరిదని ప్రశ్నించారు.




# జగన్ ఇకనైనా అబద్ధాల రాజకీయాలు ఆపాలి

**●ప్రజల ఓటుతో వచ్చిన తీర్పును వెన్నుపోటుగా చిత్రీకరించడం దారుణం : గుంటూరు జిల్లా టీడీపీ బీసీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్**

గుంటూరు (చైతన్యరథం): వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ఇంకా భ్రమల్లోనే జీవిస్తున్నారని, 2024 ఎన్నికల్లో ప్రజలు మీకు ఇచ్చింది సాధారణ ఓటమి కాదు.. మీ అహంకారం, అవినీతి, దుర్మార్గపు పాలనకు ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక శిక్ష. చంద్రబాబు నాయుడు మీకు వెన్నుపోటు పొడవలేదు.. ఆంధ్రప్రదేశ్ ప్రజలే "ఓటుతో పోటు" పొడిచి రాజకీయంగా నేలకూల్చారు. ఐదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. ఉద్యోగులను మోసం చేశారు. రైతులను మోసం చేశారు, యువత భవిష్యత్తును నాశనం చేశారు. నవరత్నాలు పేరుతో రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి, చివరకు ప్రజల భవిష్యత్తునే తాకట్టు పెట్టారు. అందుకే ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసి చరిత్రలోనే అత్యంత అవమానకరమైన తీర్పు ఇచ్చారు. ప్రజావేదిక కూల్చివేతతో ప్రారంభమైన మీ కక్ష రాజకీయాలు.. రాష్ట్రాన్ని అరాచకానికి, అవినీతికి కేంద్రంగా మార్చాయి. ఇసుక దోపిడి, మద్యం మాఫియా, గంజాయి సంస్కృతి, పోలవరం విధ్వంసం, భూముల దందాలు, బటన్ పేరుతో నాటకాలు.. ప్రజలు అన్నీ గమనించారు. రాష్ట్రాన్ని రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో ముంచి, ఉద్యోగుల జీతాలు, విద్యార్థులకు ఫీ రీయింబర్స్మెంట్, రైతుల బకాయిలు, ఆరోగ్యశ్రీ బిల్లులు కూడా చెల్లించకుండా వెళ్లిపోయారు. మద్యం ఆదాయాన్ని తాకట్టు పెట్టి భవిష్యత్తు తరాలపై భారమేశారు. ఇప్పటికీ అబద్ధపు పుస్తకాలు విడుదల చేసి ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ప్రజలు ఒకసారి మోసపోవచ్చు కానీ ప్రతిసారి కాదు. 11 సీట్లు ప్రజలు కోపంతో ఇచ్చిన హెచ్చరిక మాత్రమే.. ఇంకా మారకపోతే రాజకీయంగా పూర్తిగా సమాధి అయ్యే పరిస్థితి వస్తుంది. ఇకనైనా ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు, అబద్ధపు ప్రచారాలు మానేసి నిజాలను ఒప్పుకోవాలి. లేదంటే ప్రజల కోపం మరోసారి వైసీపీని రాజకీయ పటంలో కనిపించకుండా చేస్తుంది అని హెచ్చరించారు.




# 878 మంది రైతులకు భూ హక్కుల పాస్ పుస్తకాల పంపిణీ

**●రైతు బాగుంటేనే సమాజం బాగుంటుంది : గండేపల్లిలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



నందిగామ (చైతన్యరథం): కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో రీసర్వే ప్రక్రియ అనంతరం 878 మంది రైతులకు మంజూరైన ప్రభుత్వ రాజముద్రతో కూడిన భూ పాస్ పుస్తకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నాయకులతో కలిసి రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతుల సంక్షేమం మరియు భూ హక్కుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతన్న బాగుంటేనే సమాజం బాగుంటుందని, రైతు ఆరు కాలం కష్టపడి తన చెమటను చిందిస్తేనే ప్రతి ఇంటికి పట్టెడు అన్నం అందుతుందని పేర్కొన్నారు.రీసర్వే ప్రక్రియ ద్వారా భూ యాజమాన్యానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించి, రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించడంలో ప్రభుత్వం విజయవంతమైందని ఆమె అన్నారు. రైతుల భూములకు పూర్తి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ, పారదర్శకంగా రీసర్వే నిర్వహించి తక్కువ సమయంలో పాస్ పుస్తకాలను అందించిన కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వ పరిపాలనా దక్షతకు ఈ కార్యక్రమం నిదర్శనమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీల రాష్ట్ర ఉపాధ్యక్షులు కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, సంబంధిత శాఖల అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదం బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆర్థిక సహాయం



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : స్థానిక 49వ డివిజన్ సింహాచలం నగర్‌లో రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదానికి గురై నష్టపోయిన కుటుంబాన్ని పరామర్శించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరఫున రూ. 10,000 ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉన్న సహాయాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ శాఖ అధికారులతో మాట్లాడి అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. అలాగే సామాజిక సేవా సంస్థల సహకారంతో కూడా బాధిత కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పర్యటన సందర్భంగా సింహాచలం నగర్‌లోని డ్రైనేజీ సమస్యలను కూడా పరిశీలించారు. స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను గుర్తించి వేగంగా పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. డివిజన్ ఇంఛార్జి దుత్తరపు గంగాధర్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారమే 'ప్రజాదర్బారు' ప్రధాన ఎజెండా

**● ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే వసంత**



విజయవాడ (చైతన్యరథం): ప్రజాసమస్యల పరిష్కారమే 'ప్రజాదర్బారు' ప్రధాన ఎజెండా అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో బుధవారం ప్రజాదర్బారు నిర్వహించారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి అర్జీలు సమర్పించారు. వివిధ సమస్యలపై వినతులు అందాయి. ప్రతి అర్జీని స్వయంగా పరిశీలించిన ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు సంబంధిత అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. సత్వర పరిష్కారం సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహించవద్దని సిబ్బందికి సూచించారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు నేరుగా సేవలందించడమే లక్ష్యమని తెలిపారు. గ్రామాల వారీగా సమస్యలను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామన్నారు. ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లడంలో భాగంగానే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ ప్రజాదర్బారులో అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కార్యకర్తల మధ్య సమన్వయం ఉండాలి

**● శ్రేణులకు పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సూచన**



పెడన (చైతన్యరథం): పార్టీని మరింత పటిష్ఠ పరిచే దిశగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచించారు. బంటుమిల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం యూనిట్ స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్యకర్తల మధ్య సమన్వయం ఉండాలని, పార్టీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తోటి వారికి ప్రజలకు తెలియపరచడం క్షేత్రస్థాయిలో రాజకీయాలపై పూర్తిస్థాయి అవగాహనతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయడం తరచూ ప్రజల మమేకమవుతుంది వారికి అవసరమైన సేవలు అందించే కార్యక్రమాలు కార్యకర్తలు నిమగ్నం కావాలన్నారు. ఇకపై నిరంతరం పర్యవేక్షణ సమీక్షలతో పార్టీని సంస్థాగతంగా బలపేతం చేస్తూ ముందుకు సాగనున్నట్లు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కార్యకర్తలకు తెలిపారు.

## బయో డిగ్రేడబుల్ ఉత్పత్తులను ప్రోత్సహించండి

**●ఛాంబర్ ఆఫ్ కామర్స్ వారిని కోరిన స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ పట్టాభిరామ్**



విజయవాడ (చైతన్యరథం): బయో డిగ్రేడబుల్ (పర్యావరణ హితంగా భూమిలో కలిసిపోయే) ఉత్పత్తులను ప్రోత్సహించాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ వారిని కోరారు. బందర్ రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో పట్టాభిరామ్ మాట్లాడారు. ఛాంబర్స్ ప్రతినిధులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలకు స్వచ్ఛ ఆంధ్ర మిషన్ లక్ష్యాలు, వాటి అమలు తీరుని ఆయన వివరించారు. పర్యావరణ అనుకూల ఉత్పత్తులను ప్రోత్సహించడం, వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో అవగాహన పెంచడం, హరిత ఆర్థిక వ్యవస్థలో ఎంఎస్ఎంఈలకు అవకాశాలను సృష్టించడం వంటి అంశాలపై నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. ప్లాస్టిక్ వాడకాన్ని కూడా తగ్గించాలని పట్టాభిరామ్ కోరారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లోని దాదాపు 40 వేల మంది వ్యాపారస్తులు ప్రతిరోజూ ఏదో ఒక రూపంలో ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తారని, పర్యావరణాన్ని కాపాడే విషయంలో సామాజిక బాధ్యతగా భవిష్యత్తులో అందరూ బయోడిగ్రేడబుల్ ఉత్పత్తులను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. బయో డిగ్రేడబుల్ ఉత్పత్తుల తయారీదారులకు ముడి పదార్థాలు స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ సరఫరా చేస్తామని, ఆ ఉత్పత్తుల మార్కెటింగ్ బాధ్యతను మెప్మా, సెర్ప్ ద్వారా డ్వాక్రా గ్రూపులు, మహిళా సంఘాలకు అప్పగిస్తామన్నారు. తద్వారా మహిళలు కూడా వ్యాపార మెళకువలు తెలుసుకుని, ఆర్థికంగా బలపడే అవకాశం ఉంటుందని చెప్పారు. 'స్వయం' అనే బ్రాండ్ పేరుతో వీటిని మార్కెట్‌లోకి విడుదల చేస్తామని చెప్పారు. ఇలా చేయడం వల్ల బయో డిగ్రేడబుల్ ఉత్పత్తులను వినియోగదారులకు తక్కువ ధరకు ఇవ్వగలుగుతామన్నారు. మెప్మాకు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతమైన మంచి నెట్ వర్క్ ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనలతోనే ఈ విధానాన్ని అనుసరిస్తున్నట్లు తెలిపారు. ఇది ఒక మంచి ప్రయత్నం అని, ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ వారి సహకారం, ప్రోత్సాహం కావాలని పట్టాభిరామ్ కోరారు. పర్యావరణ పరిక్షణ, సామాజిక బాధ్యత, మహిళలకు ఆదాయం, తక్కువ ధరకు బయోడిగ్రేడబుల్ ఉత్పత్తులు అందుబాటులోకి రావడం... వంటి విషయాలు ఇందులో ఇమిడి ఉన్నాయని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు త్వరలో ఈ 'స్వయం' బ్రాండ్ బయో డిగ్రేడబుల్ ఉత్పత్తులను మార్కెట్ లోకి విడుదల చేస్తారని పట్టాభిరామ్ చెప్పారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ వారిని కూడా ఆహ్వానిస్తామని, తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.

## గాలివాన బాధితులకు అండగా గద్దె క్రాంతి

**●ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదేశాలతో ఆర్థిక సహాయం**



విజయవాడ (చైతన్యరథం): మంగళవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు, వర్షాలకు 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్‌లోని రాయపాటి సత్తియ్య వీధి ఎదురు కాలువ కట్ట వెంబడి ఉన్న భారీ మర్రి చెట్టు కూలిపోవడంతో నాలుగు ఇళ్లు దెబ్బతిన్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ బుధవారం ఉదయం సంఘటనా స్థలాన్ని పరిశీలించి బాధిత కుటుంబాలకు తక్షణ సహాయం అందించాలని గద్దె క్రాంతి కుమార్‌ను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గద్దె క్రాంతి కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని నష్టపోయిన కుటుంబాలను పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాలుగు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున మొత్తం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని తన సొంత నిధుల నుంచి అందజేశారు. అలాగే కూలిపోయిన చెట్టును తొలగించేలా సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి కావలిసిన పరికరాలు అందించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ... గాలి వానల కారణంగా ఇళ్లకు నష్టం వాటిల్లిన కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదేశాల మేరకు తక్షణ సహాయం అందించామని, ప్రభుత్వం నుంచి కూడా బాధితులకు తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ ముందుండే నాయకత్వం ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌దని, విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని అన్నారు. వర్షాకాలంలో ఈదురు గాలులు, గాలి వానలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రమాదకర పరిస్థితులు కనిపించిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలను కాపాడుకోవాలని, ఆస్తి నష్టాన్ని ఏదో ఒక రూపంలో తిరిగి పూడ్చుకోవచ్చుగానీ ప్రాణ నష్టాన్ని ఎవరూ భర్తీ చేయలేరని అన్నారు.

## సంక్షేమాభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి : మంత్రి సుభాష్

**●కష్టపడే వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపు ఉంటుంది... కృష్ణా జల్లా టీడీపీ శ్రేణులతో సమావేశం**



పెనమలూరు (చైతన్యరథం): పెనమలూరులోని ఎమ్మెల్యే బోడెప్రసాద్ క్యాంపు కార్యాలయంలో బుధవారం టీడీపీ కృష్ణా జిల్లా సమావేశం జరిగింది. కృష్ణా జిల్లా పరిధిలోని టీడీపీ నేతలు, కార్యకర్తలు ఎమ్మెల్యేలతో మంత్రి సుభాష్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి సుభాష్ మాట్లాడుతూ... ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో అర్హులైన ఓటర్లందరిని చేర్పించాలని సూచించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. డూప్లికేట్, మరణించిన ఓటర్లను జాబితా నుంచి తొలగించాలని, ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలించాలని క్లస్టర్, యూనిట్ ప్రతినిధులకు సూచించారు. బీఎల్ఏలతో సమన్వయం చేసుకుని పారదర్శకంగా పనిచేయాలని కోరారు. టీడీపీ బలమైన బూత్ కమిటీలే పార్టీకి పునాదులని, ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూడటం ప్రతి కార్యకర్త బాధ్యత అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని నేతలకు ఈ సందర్భంగా మంత్రి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ఎప్పటికైనా గుర్తింపు ఉంటుందని, అన్ని సందర్భాల్లో అందరికి పదవులు కల్పించడం సాధ్యం కాదన్నారు. కార్యకర్తలంతా నిరుత్సాహం లేకుండా పనిచేయాలని, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి చేరే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మంత్రి ఎక్సైజ్ మరియు గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కృష్ణాజిల్లా టీడీపీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తి, కృష్ణాజిల్లా కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షుడు జిల్లా కమిటీ నాయకులు, రాష్ట్ర కమిటీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## హద్దులు దాటి మాట్లాడితే సమాధానం గట్టిగానే ఉంటుంది

**●ఎంపీ కావాలనే ఆశతో పేర్ని నాని అవాకులు చవాకులు పేలుతున్నారు : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): కృష్ణా జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పేర్ని నాని మర్యాదగా మాట్లాడితే మర్యాద దక్కుతుందని, అమర్యాదగా ప్రవర్తిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హెచ్చరించారు. బుధవారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ పేర్ని నాని తన స్థాయిని మరిచి జుగుప్సాకరమైన భాషలో మాట్లాడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని చెప్పిన నాని, మళ్లీ ఎంపీ కావాలనే ఆశతో అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. గతంలో గన్నవరంలో తాను అక్రమ కేసులు పెడుతున్నానంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ, తెలుగుదేశం పార్టీ కార్యాలయం తగలబెట్టిన సమయంలో తాను ఏ పార్టీలో ఉన్నానో నాని గుర్తు తెచ్చుకోవాలని, తానెప్పుడూ అక్రమ కేసులు పెట్టలేదని స్పష్టం చేశారు. పేర్ని నాని మాట్లాడే మాటతీరు సభ్య సమాజం తలదించుకునేలా ఉందని అన్నారు. తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని నాని అగౌరవపరుస్తున్నారని, ఆయన తండ్రి బ్రతికి ఉంటే ఇలాంటి భాషను ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించేవారు కాదని పేర్కొన్నారు. తాను వందల కోట్లు పన్నులు చెల్లించే స్థాయిలో ఉన్నానని, దివాళా తీసింది ఎవరో మై నేత వెబ్‌సైట్‌లో ఆస్తుల వివరాలు పరిశీలిస్తే అర్థమవుతుందని ఎద్దేవా చేశారు. దివాళా తీసింది తాను కాదని, బియ్యం కుంభకోణం చేసి దోచుకున్నది నువ్వేనంటూ పేర్ని నానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 ఎన్నికలకు ముందు తన వద్ద డబ్బులు లేవని, ఇల్లు తాకట్టులో ఉందంటూ డ్రామాలు ఆడి కార్యకర్తలతో ధర్నాలు చేయించిన చరిత్ర నానిదే కాదా అని ప్రశ్నించారు. బ్రిటిష్ కాలం నాటి పురాతన మున్సిపాలిటీ అయిన బందరును మంత్రిగా పని చేసినా అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. గన్నవరంలోని హెచ్‌సీఎల్ నుంచి వచ్చిన సీఎస్ఆర్ నిధులను బందరు కోసం వినియోగించుకున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 1994లో కాంగ్రెస్ టికెట్ రాకపోవడంతో బీఎస్‌పీ టికెట్ కోసం ఢిల్లీలో తిరిగిన విషయం నిజం కాదా అని నిలదీశారు. గతంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఆయన సతీమణిపై పేర్ని నాని చేసిన వ్యాఖ్యల వీడియోలు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయని గుర్తు చేశారు.

## అభివృద్ధిలో ప్రజల్ని భాగస్వాముల్ని చేయండి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**●ప్రజల సహకారం, ప్రత్యామ్నాయ వనరుల వినియోగంతోనే సమగ్రాభివృద్ధి సాధ్యం**

**●పట్టణాభివృద్ధిపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో మాజీమంత్రి ప్రత్తిపాటి సమీక్ష**



చిలకలూరిపేట (చైతన్యరథం): పట్టణాభివృద్ధిలో ప్రజల్ని భాగస్వాముల్ని చేయాలని, వారి ఆలోచనలు, అభిప్రాయాలకు అనుగుణంగా అభివృద్ధి జరగాలని, అదేవిధంగా వ్యర్థాల సేకరణ, నిర్వహణ... పరిసరాల పరిశుభ్రత, పచ్చదనంలోనూ వారి భాగస్వామ్యం ఉండేలా చూడాలని శాసనభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. బుధవారం ఆయన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణాభివృద్ధిపై అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి యంత్రాంగానికి పలు సూచనలు చేశారు. సమీక్ష అనంతరం ప్రత్తిపాటి పట్టణంలోని 38వ వార్డు, ఎన్టీఆర్ కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్ని స్వయంగా పరిశీలించారు.

**చేసే అభివృద్ధితో ప్రజల్లో గుర్తింపు.. ప్రభుత్వ కృషికి సార్థకత లభించాలి**

పట్టణ సమగ్రాభివృద్ధిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రభుత్వం అందించే నిధుల్ని సద్వినియోగం చేసుకోవడంలో, ప్రజల అవసరాలు తీర్చడంలో అన్ని విభాగాలు పోటీపడాలని ప్రత్తిపాటి సూచించారు. నివాసాలున్న చోటే రోడ్లు, కాలువల నిర్మాణం చేపట్టాలని, ప్రజలకు ఉపయోగపడితేనే అధికారుల కష్టం, ప్రభుత్వ కృషికి తగిన గుర్తింపు, సార్థకత లభిస్తాయన్నారు. రోడ్లు, డ్రైనేజ్ లు, పార్కులు, ఆటస్థలాలు, వీధిదీపాలు, తాగునీటి సరఫరా ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలు తెలుసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. అన్ని మతాల శ్మశాన వాటికల ఆధునీకరణ పనులు వేగంగా నిర్దేశిత గడువులోపే పూర్తి కావాలన్నారు. తాగునీటి సరఫరాలో తలెత్తే సమస్యలు పదేపదే పునరావృతం కావడానికి వీల్లేదని, ఆర్.డబ్ల్యూఎస్ విభాగం దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన తాగునీరు అందాలని, తదనుగుణంగా యంత్రాంగం నిబద్ధత, ముందుచూపుతో పనిచేయాలని ప్రత్తిపాటి సూచించారు.

# స్కాముల ప్రభుత్వం అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదం

● వైసీపీ పాలన, తీరుపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ధ్వజం

● బుచ్చిరెడ్డిపాళెంలో రూ.2 కోట్లతో సీసీ రోడ్లకు శంకుస్థాపన

● 'ఐ లవ్ బుచ్చిరెడ్డిపాళెం' లైటింగ్ సిస్టం ఆవిష్కరణ

● సీసీ డ్రెయిన్లను కూడా ప్రారంభించిన ఎమ్మెల్యే



కోవూరు (చైతన్యరథం): బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ స్పెషల్ గ్రాంట్ రూ.2 కోట్లతో మంజూరైన సిమెంటు రోడ్ల నిర్మాణానికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే, బైపాస్ రోడ్డు నుంచి శేషాద్రి నగర్ రోడ్డు వరకు రూ.50 లక్షల నుడా నిధులతో నిర్మించిన సీసీ డ్రెయిన్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద మున్సిపాలిటీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన 'ఐ లవ్ బుచ్చిరెడ్డిపాళెం' ఎల్ఈడీ లైటింగ్ సిస్టమ్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, ప్రస్తుత కూటమి ప్రభుత్వ విజయాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

**9 నెలల్లోనే మెగా డీఎస్సీ..**

**నిరుద్యోగులకు ఉద్యోగాలు**

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిరుద్యోగులకు 'డీఎస్సీ' అంటే ఏంటో తెలియకుండా చేశారని, జాబ్ క్యాలెండర్ల పేరుతో మోసం చేస్తూ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఎమ్మెల్యే విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే డీఎస్సీ ప్రకటించి, రాష్ట్రంలో 16 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పారు. నేడు ఏ మొహం పెట్టుకుని వైసీపీ నేతలు డీఎస్సీపై మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు.

**కోవూరు నియోజకవర్గంలో రికార్డు స్థాయి అభివృద్ధి**

కోవూరు నియోజకవర్గంలో ప్రతిపక్షాలు 'వెన్నుపోటు' కార్యక్రమాలు చేసే ముందు ఇక్కడ జరిగిన అభివృద్ధిని కళ్లారా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. బుచ్చిరెడ్డిపాళెంలో ఎన్నో ఏళ్లుగా దుస్థితిలో ఉన్న రోడ్లకు నేడు రూ.2 కోట్లు కేటాయించి అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు. మలిదేవి కాలువ, ముదివర్తి కాజ్‌వే, మైపాడు-నెల్లూరు రోడ్డు పనులతో పాటు పీఫోర్ విధానంలో బుచ్చిరెడ్డిపాళెం మార్కెట్‌ను అద్భుతంగా నిర్మించుకున్నామని తెలిపారు. పిఫోర్ పథకం ద్వారా ఎంతో మంది 'బంగారు కుటుంబాలను' దత్తత తీసుకుని లబ్ధి చేకూర్చామని, ఆ వివరాలను వెళ్లి పరిశీలించవచ్చన్నారు.



**గృహనిర్మాణ భారీ స్కామ్ బయటపెడతాం**

గత వైసీపీ ప్రభుత్వంలో గృహనిర్మాణాల పేరుతో అంతులేని అవినీతి జరిగిందని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. ఇళ్ల ప్లాట్ల కోసం భూసేకరణలో ఎకరా రూ.10 లక్షల విలువైన భూమిని రూ.30 లక్షలకు కొనుగోలు చేసి భారీ స్కామ్‌కు పాల్పడ్డారని, దానికి తోడు లెవలింగ్ పేరుతో మరో రూ.10 లక్షలు దోచుకున్నారని మండిపడ్డారు. నెల్లూరులో పెద్ద భవనాలు ఉన్నవారికి కూడా ఇళ్లు మంజూరు చేశారని, ఇళ్ల నిర్మాణాలు చేసే కాంట్రాక్టర్ల వద్ద కూడా డబ్బులు వసూలు చేశారని చెప్పారు. పేదల డబ్బులు నొకేసి కాంట్రాక్టర్లు ఇళ్లు కట్టకుండా వెళ్లిపోయారని, తీరా ఇప్పుడు చూస్తే ఆన్‌లైన్‌లో మాత్రం పేదల పేరిట ఇళ్లు పూర్తయినట్లు చూపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి స్కామ్‌లు చేసినందుకా వైసీపి నేతలు 'వెన్నుపోటు దినాలు' జరుపుకునేది అని ప్రశ్నించారు. కనీస పరిజ్ఞానం ఉన్న ప్రజలెవరూ ఇలాంటి వారిని నమ్మరని హితవు పలికారు.

**24 నెలల్లో రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు**

డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఇంటికో వ్యాపారవేత్తగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన పాలనలో, యువనేత, రాష్ట్ర ఐటీ అండ్ పరిశ్రమల శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చొరవతో ప్రభుత్వం వచ్చిన 24 నెలల్లోనే (రెండేళ్లలోనే) రాష్ట్రానికి రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చామని, తద్వారా 6 లక్షల ఉద్యోగాలను కల్పించామని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గంటాశ్రీనివాస్

భీమిలి : జోన్లోని 4 వార్డుల్లో రూ.6.20 కోట్లతో ప్రతిపాదించిన అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ వార్డు సంగివలస నుంచి పాంద్రంగి మధ్య శిథిలమైన కాజ్ వే స్థానంలో రూ.1.43 కోట్లతో బ్రిడ్జి నిర్మిస్తున్నామని, రూ.50 లక్షలు వెచ్చించి 3వ వార్డు పరిధిలోని గంట స్తంభాన్ని అందమైన డిజైన్తో పునరుద్ధరిస్తున్నామని వివరించారు. రూ.47 లక్షలతో ఆదర్శనగర్ లో చేపల మార్కెట్, వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు, పార్కులను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు పెడుతోందని, నియోజకవర్గంలోని 9 జీవీఎంసీ వార్డుల్లో రూ.200 కోట్ల విలువైన పనులు చేపట్టామన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభమైన తర్వాత భీమిలి జోన్లో అభివృద్ధి పరుగులు తీస్తుందని పేర్కొన్నారు. జోనల్ కమిషనర్ ఎం. విజయ్ కుమార్, ఈఈ వాసు, డీఈ సురేష్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నిరంతరం విద్యుత్ కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య



చీరాల (చైతన్యరథం): వేటపాలెం పంచాయతీ రామకృష్ణ థియేటర్, దేశపేట పంచాయతీ ఆనుములపేట, ఐటిఐ కాలనీ, అక్కయ్యపాలెం పంచాయతీ రామాపురం నందు 42 లక్షలతో నూతనంగా ఏర్పాటుచేసిన ఎలక్ట్రిక్ ట్రాన్స్ఫార్మర్‌ను బుధవారం చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ప్రజలకు నిరంతరాయమైన నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించే క్రమంలో కూటమి ప్రభుత్వం ఇటీవల బడ్జెట్‌లో సైతం పెద్ద ఎత్తున విద్యుత్ రంగానికి కేటాయిపులు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇదే క్రమంలో సోలార్ వినియోగంపైన ప్రజలు దృష్టి సారించాలని ఎమ్మెల్యే కొండయ్య సూచించారు. 2కే.వీ నుంచి 3కే.వీ సామర్థ్యం గల సోలార్ ప్యానెల్స్ పెట్టుకుంటే కేంద్ర ప్రభుత్వం రూ.60,000 నుంచి రూ.78,000 వరకు సబ్సిడీ ఇస్తుందన్నారు. సోలార్ ప్యానెల్స్ ద్వారా మన అవసరాలకన్నా ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి అయితే, ఆ విద్యుత్‌ను ప్రభుత్వానికి అమ్ముకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేయాలి

● ఓటర్ల పరిశీలనలో అప్రమత్తంగా ఉండాలి

● కార్యకర్తలకు అండగా ఉంటాం : టీడీపీ నేత ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి



గిద్దలూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి నెల బుధవారం నిర్వహించే యూనిట్ లెవెల్ సమావేశాల్లో భాగంగా మొదటి బుధవారం గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు పట్టణం, మరియు గిద్దలూరు మండలంలోని యూనిట్ల పరిధిలోని పార్టీ నాయకులు, బూత్ కన్వీనర్స్, కో కన్వీనర్స్, గ్రామ అధ్యక్షులు మరియు ఇతర బాధ్యులతో గిద్దలూరు నియోజకవర్గ టీడీపీ నాయకులు ముత్తుముల అశోక్‌రెడ్డి యూనిట్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ కిషోర్‌రెడ్డి మాట్లాడుతూ... కార్యకర్తలకు, నాయకులకు మధ్య సమన్వయ బంధం మరింత బలపడెందుకు పార్టీ ప్రతీ నెలలో ప్రతీ బుధవారం కార్యకర్తల సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో కార్యకర్తలు సమస్యలు ఏవి ఉన్న ఈ సమావేశాల్లో తమ దృష్టికి తీసుకురావచ్చని, కార్యకర్తలకు తాము అన్నీ విధాలుగా అండగా ఉంటామన్నారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, పార్టీ అధిష్టానం పిలుపునిచ్చిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజలతో ఎల్లపుడు మమేకమై కూటమి ప్రభుత్వం గ్రామాల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజలకు అందించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలన్నారు. స్థానిక సమస్యలను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



యర్రగొండపాలెం (చైతన్యరథం): నియోజకవర్గం, పుల్లలచెరువు మండలం, క్లస్టర్-4 నందు యూనిట్-15లో సమావేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా చేయాలని నాయకులందరూ కలిసి మాట్లాడటం జరిగింది. అదేవిధంగా ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమంలో పార్టీ బూతు లెవల్ ఏజెంట్లు బూతు అధికారులతో కలిసి పనిచేసి ఓట్లు పరిశీలన కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో యూనిటీ స్థాయి నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# పార్టీ ఆదేశాలను ప్రతి ఒక్కరూ పాటించాలి



ఒంగోలు (చైతన్యరథం): ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు ఆదేశాల మేరకు బుధవారం 29వ డివిజన్‌లో యూనిట్ కన్వీనర్ అయినాబత్తిన వెంకటేష్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర పర్యవేక్షణలో డివిజన్ సభ్యులతో సమావేశం నిర్వహించి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ దేశాల మేరకు సమస్యల గురించి చర్చించుకొని, తదుపరి నోట్‌బుక్‌లో తీర్మానాలు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ పాలూరి వెంకటేశ్వర రెడ్డి, ఒంగోలు పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు పెద్దిశెట్టి వరలక్ష్మి మరియు బూత్ కన్వీనర్లు, డివిజన్ ప్రధాన కార్యదర్శి, డివిజన్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# సైకిల్ తొక్కుదాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



కనిగిరి (చైతన్యరథం): ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖ, కనిగిరి డివిజన్ ప్రెస్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కనిగిరి ఎమ్మెల్యే, టీడీపీ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సైక్లింగ్ ఆరోగ్య, పర్యావరణ సంరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆధునిక జీవన శైలిలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను తగ్గించడంలో సైక్లింగ్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యువత రోజూవారీ జీవితంలో సైక్లింగ్ చేయడం అలవర్చుకోవాలని సూచించారు. ప్రజల్లో ఆరోగ్యంతోపాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.

# పీఏబిఆర్-హంద్రీనీవా కాల్వలను అనుసంధానం చేయండి

**●ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మలకు పరిటాల శ్రీరామ్, ఎంపీ పార్థసారధి విజ్ఞప్తి**

**●మంత్రులు నిమ్మల, బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసిన శ్రీరామ్, పార్థసారధి**

**●జిల్లేడుబండ ప్రాజెక్టులో మార్పులు, వంతెనల నిర్మాణాలపై వినతులు**



ధర్మవరం (చైతన్యరథం): పీఏబీఆర్ కుడి కాలువ- హంద్రీనీవా కాలువలను అనుసంధానం చేసి ధర్మవరం నియోజకవర్గంలో నీటీ సమస్యలను తీర్చాలని టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిశారు. ఎస్ఐఆర్ సమావేశంలో భాగంగా విజయవాడకు వెళ్లిన శ్రీరామ్ బుధవారం రోజు హిందూపురం ఎంపీ పార్థసారథితో కలిసి.. మంత్రి నిమ్మలతో భేటి అయ్యారు. అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల రైతాంగానికి సాగు, తాగునీటి భద్రత కల్పించాల్సిన అవసరం గురించి వివరించారు. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు, నీటి కొరత కారణంగా పీఏబీఆర్ కెనాల్ పరిధిలోని చెరువులు పూర్తిస్థాయిలో నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ కాలువ ద్వారా రెండు జిల్లాల్లో 49 మైనర్ ఇరిగేషన్ చెరువులకు నీరు అందించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం పీఏబీఆర్ ద్వారా వస్తున్న నీరు సరిపోవటం లేదని అందుకే హంద్రీనీవా కాలువ ద్వారా అనుసంధానం చేస్తే ఈ చెరువులకు పూర్తిస్థాయిలో నీరు అందించవచ్చన్నారు. 150 క్యూసెక్కుల నీటిని 70 రోజులపాటు విడుదల చేసే విధంగా 0.90 టీఎంసీ నీటి కేటాయింపు అవసరం ఉందని ఈ లింక్ ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ.4.50 కోట్ల వ్యయం అవసరమవుతుందన్నారు. ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగకరమైన హంద్రీనీవా ఫేజ్--2లో జిల్లేడు బండ రిజర్వాయర్ ప్రాజెక్టుకు సంబంధించిన మార్పులు చేయాల్సిన అవసరం గురించి కూడా శ్రీరామ్ మంత్రి నిమ్మలకు వివరించారు. ప్రస్తుతం ప్రతిపాదిత 2.41 టీఎంసీల సామర్థ్యం కారణంగా భారీ స్థాయిలో వ్యవసాయ భూములు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని రైతులు, భూ యజమానులు ఆందోళనలో ఉన్నారన్నారు. రిజర్వాయర్ సామర్థ్యాన్ని 1.0 నుంచి 1.5 టీఎంసీల మధ్య లేదా సాంకేతికంగా అనుకూలమైన స్థాయికి మార్చే అవకాశాలను పరిశీలించాలని కోరారు. ప్రాజెక్టు ప్రయోజనాలు కొనసాగుతూనే భూముల ముంపు, నిర్వాసితుల సంఖ్య గణనీయంగా తగ్గేలా ప్రత్యామ్నాయాలను పరిశీలించాలని కోరారు. మరోవైపు రోడ్లు భవనాలశాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కూడా శ్రీరామ్, ఎంపీ పార్థసారథి కలిశారు. ధర్మవరం నియోజకవర్గంలో రహదారి, వంతెనల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ధర్మవరం - ఎన్.హెచ్ 42 రహదారిపై దెబ్బతిన్న కాజ్‌వేకు అత్యవసర మరమ్మతులు చేపట్టాలని కోరారు. కాజ్‌వే పక్కనున్న చెక్‌డ్యామ్ ప్రతి వర్షాకాలంలో పొంగిపొర్లడం వల్ల కొన్ని రోజుల పాటు రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. గుట్టకిందపల్లి, గూడ్స్‌షెడ్ కొట్టాల, గొట్లూరు, సుబ్బారావుపేట, సంగమేశ్వరం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అందుకే ఇక్కడ కాజ్ వేకి మరమ్మతులు చాలా అవసరం అని.. ఇందు కోసం రూ.90 లక్షలు మంజూరు చేయాలన్నారు. ధర్మవరం-ధర్మపురి రహదారిలో గంగమ్మగుడి సమీపంలో చిత్రావతి నదిపై ఉన్న లో-లెవల్ కాజ్‌వే స్థానంలో హై లెవల్ బ్రిడ్జి నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ధర్మపురి, మల్లాకాలువ, దర్శనమల, వెంకటతిమ్మాపురం, రావులచెరువు, నేలకోట, నేలకోట తండా, ఏలుకుంట్ల గ్రామ పంచాయతీల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఈ హై లెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.6.30 కోట్లు అవసరం ఉంటుందని వివరించారు. శ్రీరామ్ ఇచ్చిన విజ్ఞప్తులపై మంత్రులు రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఈ అంశాలను కచ్చితంగా పరిశీలించి.. తగు నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పనితీరు అద్భుతం

**● ప్రశంసించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్ జవహర్**



పుట్టపర్తి (చైతన్యరథం): పుట్టపర్తి నియోజకవర్గంలో యువ మహిళా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజవర్గ అభివృద్ధిలోనే కాకుండా ప్రజల్లో మమేకమైన తీరు ఎంతో అద్భుతమని రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె.ఎస్ జవహర్ ప్రశంసించారు. బుధవారం పుట్టపర్తిలో పర్యటించిన ఆయన... మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పుట్టపర్తి నియోజవర్గ సమస్యలపై ప్రతి అసెంబ్లీ సమావేశాల్లో యువ మహిళా ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మాట్లాడిన తీరు ఎంతో అద్భుతంగా ఉందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పనితీరుపై ప్రజల్లో సంతృప్తి వ్యక్తమౌతుందని, ప్రజాప్రతినిధిగా పల్లె సింధూరరెడ్డికి ఎంతో భవిష్యత్తు ఉందని, అభివృద్ధిలోనూ, ప్రజల్లోనూ, ప్రభుత్వంలోనూ ఎంతో మంచి పేరు పొందారని అన్నారు. కూటమి ప్రభుత్వ ఆశీస్సులు ఆమెకు ఉంటాయని జవహర్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ కమిటీ సభ్యులు రామలక్ష్మి, గంగాధర్, జిల్లా అధికారులు ఆర్డీవో సువర్ణ, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడిన ఘనత టీడీపీదే



పుంగనూరు (చైతన్యరథం): పుంగనూరు పట్టణంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రరెడ్డి మహిళలతో కలిసి ట్రావెల్స్ బంగ్లా నుండి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. మహిళలను గుర్తించి చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పిస్తామని మహానాడులో హామీ ఇచ్చిన నారా లోకేష్ బాబుకి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకి కూటమి నేత పవన్ కళ్యాణ్‌కి మహిళలు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ఇన్‌ఛార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ మహిళలకు ఆది నుంచి తెలుగుదేశం పార్టీతోనే గుర్తింపు లభించిందని ఆస్తిలో పురుషులతో సమానంగా ఆస్తి హక్కు కల్పించిన ఘనత నందమూరి తారక రామారావుదేనని అన్నారు. డ్వాక్రా సంఘాలను స్థాపించి మహిళల ఆత్మ గౌరవాన్ని పెంపొందించిన ఘనత నారా చంద్రబాబునాయుడుదేనని తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలతో మహిళలను ప్రోత్సహించేలా, రాజకీయ నాయకులుగా తయారు చేసేందుకు 33% రిజర్వేషన్లను తెలుగుదేశం పార్టీ ఆంధ్ర రాష్ట్రంలో అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మహిళలకు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు కూటమి నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పలువురు మంత్రులతో ఎమ్మెల్యే పరిటాల సునీత భేటి

**●మంత్రులు ఆనం, గొట్టిపాటిని కలిసిన సునీత**

**●ఆలయాల మరమ్మతులు, పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి**

**●నూతన సబ్ స్టేషన్లు, రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు ఇవ్వాలని కోరిన సునీత**



రాప్తాడు (చైతన్యరథం): ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం పలువురు రాష్ట్ర మంత్రులతో భేటి అయ్యారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా విజయవాడకు వెళ్లిన ఆమె దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఆత్మకూరు మండలం, పంపనూరు సమీపంలో కొలువై ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవాలయం నూతన భవనాల నిర్మాణాలకు 6.70కోట్ల నిధులు కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రికి శాలువాతో సత్కరించి ప్రజలు, భక్తుల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాప్తాడు నియోజకవర్గంలోని నూతన దేవాలయాలకు మరియు అసంపూర్తిగా ఉన్న దేవాలయాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. ధూప దీప నైవేద్యం కోసం దరఖాస్తు చేసుకున్న అర్చకులకు అనుమతులు మంజూరు చేయాలన్నారు. భజన మందిరాలకు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో కూడా ఎమ్మెల్యే సునీత భేటి అయ్యారు. నియోజకవర్గంలో నూతన సబ్ స్టేషన్లు, దరఖాస్తు చేసుకున్న రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేయాలని కోరారు. విద్యుత్తు పోల్స్ కేబుల్స్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తులపై మంత్రులు సానుకూలంగా స్పందించారు. అన్ని అంశాలు పరిశీలించి.. సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తామన్నారు.

# ప్రజా మనిషిగా ఇచ్చిన మాట నెలబెట్టుకున్న ఎంపీ కేశినేని

**●రామచంద్రపురం ట్రాఫిక్ సమస్యకు ఎంపీ కేశినేని చిన్ని శాశ్వత పరిష్కారం**

**●ఎన్ హెచ్-30 విస్తరణకు ఆమోదం తెలిపిన ఎన్‌హెచ్ఏఐ**



తిరువూరు (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కృషికి మరో కీలక ఫలితం దక్కింది. ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న తిరువూరు-ఇబ్రహీంపట్నం ప్రధాన రహదారిలోని రామచంద్రాపురం ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. ఎంపీ చిన్ని ప్రత్యేక చొరవ, నిరంతర అనుసరణ ఫలితంగా జాతీయ రహదారి-30 విస్తరణకు భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారిక ఆమోదం తెలిపింది. సుమారు రూ.24 కోట్ల వ్యయంతో నాలుగు లైన్ల రహదారి నిర్మాణంతో పాటు ఇరువైపులా సర్వీస్ రోడ్లు అభివృద్ధి చేయనున్నారు. దీంతో రోజువారీ ట్రాఫిక్ రద్దీకి చెక్ పడటమే కాకుండా వేలాది మంది ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపార వర్గాలకు భారీ ఊరట లభించనుంది. రామచంద్రాపురం వద్ద రహదారి వెడల్పు లేకపోవడం, పెరిగిన వాహన రద్దీ కారణంగా గత కొన్నేళ్లుగా తీవ్ర ట్రాఫిక్ సమస్య నెలకొంది. కేవలం ఒక కిలోమీటర్ ప్రయాణానికి సైతం 20 నిమిషాలకుపైగా సమయం పట్టే పరిస్థితి ఉండేది. ప్రజల నుంచి వచ్చిన వినతులను సీరియస్‌గా తీసుకున్న ఎంపీ కేశినేని చిన్ని ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. ఈ అంశంపై పలుమార్లు NHAI ఉన్నతాధికారులతో సమావేశమై రహదారి విస్తరణ అత్యవసరతను వివరించడంతో పాటు, ప్రతిపాదనకు వేగంగా ఆమోదం లభించేలా ఢిల్లీలోనూ, స్థానిక స్థాయిలోనూ నిరంతరం అనుసరణ కొనసాగించారు. సాంకేతిక, పరిపాలనా అడ్డంకులను అధిగమిస్తూ ప్రాజెక్టుకు ఆమోదం వచ్చే వరకు పట్టుదలతో కృషి చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపడంలో ఎంపీ చిన్ని చూపుతున్న చొరవకు ఇది మరో నిదర్శనంగా స్థానికులు పేర్కొంటున్నారు. రోడ్డు విస్తరణ పూర్తయిన తర్వాత ఎన్ హెచ్ 30 పై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గడంతో పాటు ప్రయాణ సమయం గణనీయంగా ఆదా కానుంది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, “ప్రజా సమస్యల పరిష్కారమే నా ప్రధాన బాధ్యత అనీ, రామచంద్రాపురం ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించడం సంతోషంగా ఉందన్నారు. పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా నిరంతరం పర్యవేక్షిస్తాననీ, ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందేలా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువస్తాం” అని తెలిపారు. ప్రజల కష్టాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న నాయకుడిగా ఎంపీ కేశినేని చిన్ని మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు తిరువూరు, మైలవరం నియోజకవర్గాల ప్రజలు విద్య, వైద్యం, ఉపాధి, వ్యాపార అవసరాల కోసం నిత్యం విజయవాడకు రాకపోకలు సాగించేది ఈ ప్రధాన రహదారిపైనే. అయితే రామచంద్రాపురం వద్ద ఏర్పడే ట్రాఫిక్ సమస్య కారణంగా దశాబ్దాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకోవాల్సిన పరిస్థితి నెలకొనేది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎంపీ కేశినేని చిన్ని తీసుకున్న ప్రత్యేక చొరవ ఫలించి రహదారి విస్తరణకు ఆమోదం లభించడంతో తిరువూరు, మైలవరం ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తమ సమస్యకు పరిష్కార మార్గం చూపిన ఎంపీ చిన్ని పట్ల స్థానికులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.




# ఓస్లోలో రెండో రోజు ఎంపీల టూర్

**నార్వే పార్లమెంటరీ కార్యకలాపాల వీక్షణ...పరిపాలనా విధానాలపై అవగాహన**

**మాజీ ప్రధాని సోల్బెర్గ్‌తో టీడీపీ ఎంపీలు శ్రీభరత్, శబరి భేటీ**


**ఆర్థిక బంధాలే లక్ష్యంగా నార్వే-ఇండియా బిజినెస్ డేస్ ప్యానెల్‌లో చర్చలు**












**ఓస్లో (నార్వే):** నార్వే రాజధాని ఓస్లోలో జరుగుతున్న భారత-నార్వే నాలెడ్జ్ ఎక్స్ఛేంజ్ టూర్ రెండో రోజుకు చేరుకుంది. ఐక్యరాజ్య సమితి బృందంలోని ఎంపీలతో పాటు తెలుగుదేశం పార్టీ ఎంపీలైన మతుకుమిల్లి శ్రీభరత్, బైరెడ్డి శబరి నార్వే మాజీ ప్రధానమంత్రి ఎర్నా సోల్బెర్గ్ (2013-2021)ను కలుసుకున్నారు. నార్వే పార్లమెంట్-స్టోర్టింగ్‌ను సందర్శించారు. ఎంపీలు, కుటుంబ, సాంస్కృతిక వ్యవహారాల స్థాయీ కమిటీ చైర్ వారికి నార్వే పార్లమెంటరీ వ్యవస్థ, పరిపాలనా విధానాలపై అవగాహన కల్పించారు. స్టోర్టింగ్ పార్లమెంట్ గైడెడ్ టూర్‌లో భాగంగా ప్రజా గ్యాలరీ నుంచి పార్లమెంటరీ కార్యకలాపాలను వీక్షించి నార్వే శాసన ప్రక్రియలపై అవగాహన పొందారు. EFTA-భారత్ వాణిజ్య ఒప్పందం, ద్వైపాక్షిక సహకార బలోపేతంపై చర్చలు జరిగాయి. ఇటీవల నార్వేలో భారత ప్రధాని నరేంద్రమోదీ పర్యటన రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసిందన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. భారత సంతతికి చెందిన నార్వే ఎంపీలు హిమాంశు గులాటి, జోనాస్ ఆండర్సెన్ సయెడ్‌లను కలుసుకుని ఆనందం వ్యక్తం చేశారు. NICCI ఆధ్వర్యంలో లిట్టరాటుర్‌హుసెట్‌లో నిర్వహించిన నార్వే-ఇండియా బిజినెస్ డేస్-2026 ప్యానెల్‌లో ఎంపీలు పాల్గొన్నాను. భారత్-నార్వే మధ్య ఆర్థిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడం, విధానాలను వ్యాపారాలతో అనుసంధానిస్తూ అభివృద్ధి, సహకారానికి మరిన్ని అవకాశాలు సృష్టించడంపై చర్చలు జరిగాయి. సహ పార్లమెంట్ సభ్యులు, పరిశ్రమ ప్రముఖులు, పాల్గొన్న సంస్థల ప్రతినిధులతో వారు సమావేశమై ప్రజల మధ్య, వ్యాపార భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చించారు. రెండో రోజు ముగింపులో NICCI నిర్వహించిన గార్డెన్ నెట్‌వర్కింగ్ రిసెప్షన్‌లో పాల్గొని కొత్త సహకార అవకాశాలను పరిశీలించారు.

## ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఎక్స్‌టాన్‌లో

# రక్తదాన శిబిరం

**ఎక్స్‌టాన్ (మిడ్ అట్లాంటిక్):** విశ్వ విఖ్యాత నటసార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు 103వ జయంతిని పురస్కరించుకుని ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ టీమ్ ఎక్స్‌టాన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించింది. దీనిని ప్రారంభించిన 'తానా' బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి మాట్లాడుతూ ప్రాణాలను కాపాడే ఈ గొప్ప కార్యక్రమానికి 40 మందికి పైగా దాతలు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. రక్తదానం గొప్పతనాన్ని వివరించారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన తానా మిడ్-అట్లాంటిక్ బృందాన్ని, మిడ్ అట్లాంటిక్ రీజినల్ రిప్రజంటేటివ్ ఫణి కంతేటిని, స్వచ్ఛంద సేవకులను, దాతలను రవి అభినందించారు. 50సార్లకు పైగా రక్తదానం చేసి అరుదైన మైలురాయి అందుకున్న రంజిత్ కోమటిని ప్రత్యేకంగా అభినందించడంతో పాటు ఘనంగా సత్కరించారు. టీమ్ సేవలను 'తానా' అధ్యక్షుడు నరేన్ కొడాలి ప్రత్యేకంగా ప్రశంసించారు. శిబిర నిర్వహణకు వేదికను ఉచితంగా



అందించిన వేణు సంగనికి, తోడ్పాటు అందించిన బ్లడ్ బ్యాంక్ ఆఫ్ డెల్మార్వా బృందానికి 'తానా' నాయకులు ధన్యవాదాలు తెలిపారు. గ్రాండ్ స్పాన్సర్‌గా ట్రస్పస్ ఇన్ఫోటెక్ వ్యవహరించింది. ప్రీమియం స్పాన్సర్‌గా టెస్లా రియాల్టీ గ్రూపు, తనిష్క్ యూఎస్ఏ, చు ఫైనాన్షియల్ సర్వీసెస్, ఓక్వున్, స్ప్రింగ్ ఈగిల్స్, రియల్ ప్రాపర్టీ మేనేజ్‌మెంట్ వారణాసి కంపెనీలు స్పాన్సర్లుగా వ్యవహరించాయి. కార్యక్రమంలో సురేష్ యలమంచి, భవాని క్రొత్తపల్లి, శైలజ కస్తూరి, సరోజ పావులూరి, విశ్వనాథ్ కోగంటి, రంజిత్ మామిడి, శ్రీధర్ సాదినేని, శ్రీనివాస్ అబ్బూరి, హరి, గౌరి కర్రోతు, నాగరాజ్, కోటి యాగంటి, శ్రీకాంత్ గుడూరు, ప్రసాద్ కునారపు, రమణ కోత, మధు నల్ల పాల్గొన్నారు.



## ఐ ఫౌండేషన్ ఆఫ్ అమెరికాకు 'నాట్స్' భారీ విరాళం

**న్యూజెర్సీ:** పిల్లల్లో అంధత్వ నివారణే ధ్యేయంగా గత 50 ఏళ్లుగా నిరంతరాయంగా సేవలందిస్తున్న 'ఐ ఫౌండేషన్ ఆఫ్ అమెరికా' సంస్థకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం అండగా నిలిచింది. అంధత్వ రహిత సమాజ స్థాపనలో భాగంగా భారీ విరాళాన్ని అందజేసింది. 'నాట్స్' ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి, నాయకుల బృందం కలిసి ఈ విరాళానికి సంబంధించిన మొత్తాన్ని చెక్కు రూపంలో అధికారికంగా ఐ ఫౌండేషన్ ఆఫ్ అమెరికా బోర్డ్ ఆఫ్ ట్రస్టీ శ్యామ్ మద్దాళికి అందజేశారు. కార్యక్రమంలో నాట్స్ నాయకులు శేఖరం కొత్త, శ్రీనివాస్ గుత్తికొండ, శ్రీధర్ అప్పసాని, ప్రశాంత్ పిన్నమనేని, గంగాధర్ దేసు, బాపు నూతి, రాజ్ అల్లాడ, హరి బుంగటావుల, టీపీ రావు, బిందు యలమంచిలి, శ్యామ్ నాళం, శ్రీనివాస్ భీమినేని, కిరణ్ మందడి, వంశీ కొప్పురావూరి తదితరులు పాల్గొన్నారు. ఐ ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపకుడు వీకే రాజు, ప్రెసిడెంట్ వి.రాజు, బోర్డ్ ఆఫ్ ట్రస్టీలు శ్యామ్ మద్దాళి, శేఖర్ వెంపరాల, శ్రీను మద్దుల అంధత్వ నివారణకు చేస్తున్న కృషిని నాట్స్ నాయకులు ప్రత్యేకంగా ప్రశంసించారు.

పిల్లల కళ్లల్లో కాంతిని నింపే ఇలాంటి మహత్కార్యాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఎలాంటి లాభాపేక్ష లేని ఇలాంటి ఉచిత వైద్య సేవలను భారతదేశంలోని కంటి సమస్యలున్న పేదలందరికీ చేరేలా ప్రచారం చేయాలని నాట్స్ ప్రతినిధులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**రాజమహేంద్రవరంలో $20 మిలియన్లతో సరికొత్త క్యాంపస్..**

డాక్టర్ వీకే రాజు నేతృత్వంలోని గౌతమి ఐ ఇన్‌స్టిట్యూట్... 50ఏళ్ల మైలురాయి సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరంలో 20 మిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో సరికొత్త అంతర్జాతీయ స్థాయి భవనాన్ని నిర్మిస్తోంది. ఈ క్యాంపస్ ద్వారా దేశవ్యాప్తంగా ఎక్కడినుంచైనా వచ్చే పేద రోగులకు పూర్తి ఉచితంగా కంటి ఆపరేషన్లు, చికిత్స అందించనున్నారు. అలాగే భవిష్యత్తు అవసరాల కోసం అత్యుత్తమ ఆప్తమాలజిస్టులకు (కంటి వైద్యులకు) ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.



# ఆన్‌లైన్ బెట్టింగ్‌లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు

## రాజ్యాంగ రక్షణ ఉండదని స్పష్టం



ఢిల్లీ: ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్‌లపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నైపుణ్యంతో కూడిన ఆటలైనా సరే.. డబ్బులు పెట్టి బెట్టింగ్ కాస్తే రాజ్యాంగ రక్షణ ఉండదని న్యాయ స్థానం తేల్చిచెప్పింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను నిషేధిస్తూ తమిళనా డు, కర్ణాటక ప్రభుత్వాలు చేసిన చట్టాలు పూర్తిగా చెల్లుతాయని స్పష్టం చేసింది. ఆన్‌లైన్ జూదాలను నిషేధించే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉంటుందని వెల్లడించింది. బెట్టింగ్ వ్యాపా రం ఎవరికీ 'మౌలిక హక్కు' కాదని ధర్మాసనం తేల్చిచెప్పింది. దీంతో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిర్వాహకులకు, గేమింగ్ కంపెనీలకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆన్‌లైన్ రమ్మీ, పోకర్ వంటి యాప్‌లలో డబ్బులు పందెంగా పెట్టడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వాల నిషేధ చట్టాలను కొట్టివేస్తూ మద్రాస్, కర్ణాటక హైకోర్టులు ఇచ్చిన తీర్పులను సుప్రీంకోర్టు సమర్థించింది. రాజ్యాంగం ప్రకారం బెట్టింగ్, జూదం అంశాలపై చట్టాలు చేసే సర్వాధికారాలు రాష్ట్రాలకే ఉన్నాయని స్పష్టం చేసింది. ఆట ఆడటానికి నైపుణ్యం అవసరమైనప్పటికీ, దానిపై డబ్బుల పందేలు కాస్తే అది జూదం కిందకే వస్తుందని న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఆన్‌లైన్ వ్యసనాల వల్ల యువత అప్పులపాలై, ఆత్మహత్యలు చేసుకుం టున్న సామాజిక పరిస్థితులను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకుంది. సమాజ హితం, శాంతిభద్రతల దృష్ట్యా ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లపై నిషేధం విధించడం సరైనదేనని న్యాయస్థానం సమర్థించింది. సుప్రీంకోర్టు తాజా తీర్పుతో దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల నిషేధానికి మార్గం సుగమమైంది. జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం నుంచి ఈ చరిత్రాత్మక తీర్పు వెలువడింది.

# కర్ణాటక సీఎంగా శివకుమార్ ప్రమాణస్వీకారం



బెంగళూరు: కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో బుధవా రం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. డీకే శివకుమార్‌తో గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ ప్రమాణస్వీకారం చేయించారు. ఆయనతో పాటు మరో 13 మంది ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. సిద్ధరామయ్య ప్రభుత్వంలో హోం మంత్రిగా ఉన్న జి.పరమేశ్వర కర్ణాటక ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు వీడీ సతీశన్, ఎ.రేవంత్ రెడ్డి, సుఖ్వీందర్ సింగ్ సుఖు, డీకే శివకుమార్ భార్య ఉషా శివకుమార్, కుమార్తె, పలువురు ఆధ్యాత్మిక నేతలు, విద్యార్థి, పౌరకార్మిక, రైతు ప్రతినిధులు, దళిత నేతలు, కన్నడ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, డీకే శివకుమార్ క్యాబినెట్ మంత్రులు 13 మంది చేత గవర్నర్ గెహ్లాట్ తావర్‌చందర్ గెహ్లాట్ ప్రమాణ స్వీకారం చేయించారు. వీరిలో కేజే జార్జ్, జి.పరమేశ్వర, రామలింగా రెడ్డి, కృష్ణ బైరే గౌడ, యూటీ ఖాదెర్, ఎంబీ పాటిల్, సతీశ్ జార్కిహోళి, ప్రియాంక ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, లక్ష్మీ హెబ్బాల్కర్ ఉన్నారు.

### డీకే ఆస్తుల విలువ రూ.1,413 కోట్లు

కర్ణాటక ముఖ్యమంత్రిగా బుధవారం ప్రమాణస్వీకారం చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత డీకే శివకుమార్ రూ.1,413 కోట్ల విలువైన ఆస్తులతో దేశంలోనే అత్యంత సంపన్న ముఖ్యమంత్రిగా నిలిచారు. ఉత్తర భారతదేశంలోని హిందీ మాట్లాడే రాష్ట్రాలకు చెందిన 10 మంది ముఖ్యమంత్రుల మొత్తం ఆస్తి విలువను సైతం ఆయన అధిగమించినట్టు భారత ఎన్నికల కమిషన్ వద్ద దాఖలైన ఎన్నికల అఫిడవిట్‌ల ఆధారంగా తెలుస్తోంది.

# టీఎంసీలో తిరుగుబాటు..

## 59 మంది ఎమ్మెల్యేల సంతకాలతో స్పీకర్‌కు లేఖ



కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లోని విపక్ష తృణమూల్ కాంగ్రెస్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తనకు 59 మంది పార్టీ ఎమ్మెల్యేల మద్దతు ఉందంటూ ఇటీవల పార్టీ నుంచి బహిష్కరణ గురైన ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ క్లెయిమ్ చేసుకున్నారు. తన వర్గం ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన లేఖను అసెంబ్లీ స్పీకర్ రథీంద్ర బోస్‌కు బుధవారం అందజేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా రితబ్రత బెనర్జీని, డిప్యూటీ లీడర్లుగా సెయిలీ సాహా, అహ్మద్ ఖాన్ పేర్లను ఈ లేఖలో ప్రతిపాదించారు. దీనికి ముందు టీఎంసీ తిరుగుబాటు ఎమ్మెల్యేలు బస్సులో అసెంబ్లీకి వచ్చారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నందున తమ బలం చాటు కునేందుకు వారంతా కలిసికట్టుగా వచ్చారు. రెబల్ ఎమ్మెల్యేల కు రితబ్రత నాయకత్వం వహిస్తున్నారు. కాగా, లేఖపై సంతకా లు చేసిన ఎమ్మెల్యేలలో రితబ్రత బెనర్జీ (ఉలుబేరియా పూర్బ), సందీపన్ సహా (ఎంటల్లీ), సబీనా యాస్మిన్ (సుజాపూర్), చంద్రనాథ్ సిన్హా (బోల్పూర్), నియామత్ షేక్ (హరిహర్‌పార), సెయిలీ సాహా (కేశ్‌పూర్), తపస్ మైతీ (దోమ్‌జూర్), అరూప్ రాయ్ (హౌరా మధ్య), ఎండీ గులామ్ రబ్బాని (గోల్పోఖర్), ఉషారాణి మోండల్ (మినాఖాన్), ప్రియాల్ పాల్ (సంక్రయిల్), గుల్షన్ ముల్లిక్ (పాంచ్లా), రతిన్ ఘోష్ (మధ్యంగ్రామ్), సుభాశిష్ దాస్ (మహేష్‌తాల), ముస్తాఫిజుర్ రెహమాన్ (భరత్‌పూర్), అఖ్రుజ్జామన్ (రఘునాథ్‌గంజ్), సమీర్ ముఖర్జీ (రతువా), ప్రసూన్ బెనర్జీ (చంచల్) ఉన్నారు. మరోవైపు, 59 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందంటూ పార్టీ నుంచి సస్పెండైన రితబ్రత బెనర్జీ క్లెయిమ్ చేసుకోవడం, సంతకాలతో కూడిన లేఖను స్పీకర్‌కు అందజేయడంపై మమతా బెనర్జీ అధికారింగా ఇంకా స్పందించలేదు. అయితే పార్టీ లెజిస్లేటివ్ విభాగం కీలక నియామకాల వివరాలను టీఎంసీ సీనియర్ నేత కల్యాణ్ బెనర్జీ అసెంబ్లీ స్పీకర్‌కు తెలియజేశారు. శోభన్‌దేవ్ ఛటోపాధ్యాయ్‌ను అసెంబ్లీలో విపక్ష నేతగా, ఆషిమా పాత్ర, నయన బందోపాధ్యా య్ డిప్యూటీ లీడర్లుగా, చీఫ్ విప్‌గా ఫర్హాద్ హాకీమ్‌ను పార్టీ నియమించినట్టు తెలియజేశారు.

# ఢిల్లీ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం



## 21 మంది దుర్మరణం

ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని ఓ హోటల్‌లో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిప్రమాదం కారణంగా 21 మంది చనిపోగా.. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. మల్వియా నగర్‌లోని, హౌజ్ రాణీ లైన్‌లో ఐదంతస్తుల భవనం ఉంది. భవనం బేస్‌మెం ట్‌లో 'లెమన్ గ్రీన్ రెస్టారెంట్' ఉంది. బుధవారం ఉదయం 8 గంటల ప్రాంతంలో రెస్టారెంట్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసు కుంది. మంటల్లో చిక్కుకుని 21 మంది ప్రాణాలు కోల్పోయారు. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందు కున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో 40 మందికి పైగా జనం ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో ఎక్కువ మంది మధ్య ఆసియా, ఆఫ్రికాకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరగడానికి గల కారణాలు తెలియరావాల్సి ఉంది.

### అగ్నిప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

హోటల్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఇస్తామని తెలిపారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

### బిల్డింగ్ మీద నుంచి దూకిన మహిళ

ఢిల్లీ, మల్వియా నగర్‌లోని 'లెమన్ గ్రీన్ రెస్టారెంట్'లో బుధవారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ అగ్నిప్రమాదంలో 21 మంది చనిపోగా.. 20 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో 40 మందికి పైగా ఉన్నట్లు తెలు స్తోంది. వీరిలో ఎక్కువ మంది మధ్య ఆసియా, ఆఫ్రికాకు చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ఐదంతస్తుల భవనంలోని బేస్‌మెంట్‌లో ఉన్న రెస్టారెంట్‌లో ప్రారంభమైన మంటలు అతి వేగంగా పై అంతస్తులకు పాకాయి. పై అంతస్తులోని హోటల్‌లో బస చేసిన వారు మంటల్లో చిక్కుకున్నారు. కొంతమంది మంట ల్లో కాలి బూడిదయ్యారు. ఈ నేపథ్యంలోనే ఓ మహిళ తన ప్రాణాలను రక్షించుకోవటం కోసం బిల్డింగ్‌పైనుంచి కిందకు దూకేసింది. తీవ్రంగా గాయపడ్డ ఆమెను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. మహిళ బిల్డింగ్ మీద నుంచి కిందకు దూకిన దృశ్యాల తాలూకా వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.



# కాలేజీ రూమ్‌లో

## చెదలు పట్టిన నోట్ల కట్టలు

కోల్‌కతా: ఓ కాలేజ్ యూనియన్ రూములో చెదలు పట్టిన నోట్ల కట్టలు కోల్‌కతాలో వెలుగు చూశాయి. రెండు సూట్ కేసుల్లో దాచిన 100, 500 నోట్ల కట్టలను పనివారు గుర్తించారు. చెదలు పట్టిన ఆ డబ్బుల విలువ రూ.లక్ష వరకు ఉంటుందని అంచనా. ఇంతకీ ఏం జరిగిందంటే.. వర్షాకాలం సమీపిస్తుండ టంతో మున్సిపల్ అధికారులు సురేంద్ర నాథ్ కాలేజీ యజమాన్యానికి ఓ సూచన చేశారు. వీలైనంత త్వరగా కాలేజీని శుభ్రం చేయాలని చెప్పారు. ఈ నేపథ్యంలోనే యజమాన్యం కాలేజీని శుభ్రం చేసే పనులు మొదలెట్టింది. పనివారు కాలేజీని శుభ్రం చేస్తుండగా యూనియన్ రూములోని అల్మారా లో రెండు పెద్ద సూట్ కేసులు కనిపించాయి. పని వారు కాలేజీ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. రూము దగ్గరకు వచ్చిన కాలేజీ సిబ్బంది వాటిని తెరిచి చూడగా.. చెదలు పట్టిన రూ.100, 500 నోట్ల కట్టలు బయట పడ్డాయి. చెదలు కారణంగా నోట్ల కట్టలు చాలా దారు ణంగా పాడై పోయి ఉన్నాయి. సమాచారం అందుకు న్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకు న్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోలీసు అధికారులు ఈ సంఘటనపై మాట్లాడుతూ 'చాలా వరకు నోట్లు పాడైపోయి ఉన్నాయి. పూర్తిస్థాయి దర్యాప్తు జరుగుతోంది' అని అన్నారు. బీజేపీ ఎమ్మెల్యే సజల్ ఘోష్ మాట్లాడుతూ 'తృణమూల్ కాంగ్రెస్ లీడర్స్ అవినీతికి పాల్పడ్డారు. ఎవ్వరికీ తెలియకుండా అంత పెద్ద మొత్తం డబ్బు లు కాలేజీ యూనియన్ రూములోకి ఎలా వచ్చాయో దర్యాప్తు జరగాలి. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

# కోపంతో కాదు..కలత చెందే అన్నా




అమెరికా: ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో ఫోన్ సంభాషణ సందర్భంగా కాస్త ఆందోళనకు గురై మాట తూలానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం పేర్కొన్నారు. నీకేమైనా మెంటలా అని నెతన్యాహుతో కాస్త గట్టిగా మాట్లాడినట్టు చెప్పారు. ఒక అంతర్జాతీయ మీడియా సంస్థ పాడ్‌కాస్ట్‌లో ఈ వివరాలను వెల్లడించారు. 'అవును నిజమే.. కానీ అది కోపంతో మాత్రం కాదు. నెతన్యాహు నిత్యం లెబనాన్‌పై దాడులను చేయడంనాలో కాస్త ఆందోళనను పెంచింది. దీంతో..బీబీ (నెతన్యాహు) నువ్వు ఇక ఆగాలి. మనం దీనికి ఫుల్ స్టాప్ పెట్టాలి' అని అన్నా' అని ట్రంప్ చెప్పుకొచ్చారు. తామిద్దరం ఐకమత్యంగా ఎంతో సాధించామని, బీబీ అంటే తనకు ఎంతో ఇష్టమని కూడా ట్రంప్ చెప్పుకొచ్చారు. అయితే, ఇజ్రాయెలీ మీడియా మాత్రం ఈ కథనాన్ని కొట్టిపారేసింది. ఇక యాక్సియోస్ మీడి

### ❑ స్పందించిన ట్రంప్

యా కథనం ప్రకారం, 'నువ్వు జైలు పాలు కాకుండా కాపాడింది నేనే' అని కూడా ట్రంప్ నెతన్యాహుతో అన్నారు. 'నీకు మతి చెలించినట్టు ఉంది. నేను జోక్యం చేసుకోకపోయి ఉంటే నువ్వు ఈపాటికి జైలు పాలై ఉండేవాడివేమో. నిన్ను కాపాడింది నేనే. నిన్ను అందరూ ద్వేషిస్తున్నారు. నీ వల్ల ఇజ్రాయెల్ అంటే జనాలకు కోపం పెరిగింది' అని ట్రంప్ అన్నట్టు యాక్సియోస్ పేర్కొంది. ఇరాన్ మద్దతున్న మిలిటెంట్ సంస్థ హెజ్‌బొల్లాను టార్గెట్ చేస్తున్న నెతన్యాహు పరిస్థితిని అంతకంతకూ దిగజారుస్తున్నారని ట్రంప్ భావిస్తున్నట్టు అంతర్జాతీయ మీడియాలో వార్తలు వెలువడ్డాయి. ఇక నెతన్యాహుతో పాటు తాను హెజ్‌బొల్లా ప్రతినిధులతో కూడా మాట్లాడానని ట్రంప్ తెలిపారు. ఇజ్రాయెల్, వారి సైన్యంపై కాల్పులను కట్టిపెడతామని వారు తనతో అన్నారని ట్రంప్ చెప్పారు.

# రూ.5 లక్షల కోట్లతో లక్షలాది డ్రోన్ల కొనుగోలు

### అమెరికా కీలక నిర్ణయం



వాషింగ్టన్: యుద్ధరంగంలో డ్రోన్లకు ప్రాధాన్యం పెరుగుతున్న వేళ అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. తమ రక్షణ వ్యూహాన్ని సమూలంగా మార్చేలా ఏకంగా రూ.5లక్షల కోట్ల(54బిలియన్ డాలర్లు)తో లక్షలాది సంఖ్యలో డ్రోన్లను కొనుగోలు చేయనుంది. ఈ మేరకు వాషింగ్టన్ పోస్ట్ ఓ కథనాన్ని ప్రచురించింది. ఈ కథనం ప్రకారం.. యుద్ధానికి అవసరమైన డ్రోన్లను అతి తక్కువ ధరలో తయారు చేసేందుకు గాను అమెరికా ప్రభుత్వం ఇప్పటికే స్టార్టప్‌లు, డ్రోన్ల కంపెనీలకు 'డ్రోన్ డామినెన్స్' పేరుతో పోటీలు నిర్వహిస్తోంది. ఇప్పటికే మొదటి రౌండ్ పూర్తి అయింది. ఇందులో 26 కంపెనీలు పాల్గొన్నాయి. వీటిల్లో బ్రిటన్‌కు చెందిన స్కైకట్టర్ సంస్థ మొదటి స్థానంలో నిలిచింది. దీంతో, అమెరికా ఈ కంపెనీకి 2,500 డ్రోన్లను తయారీ కాంట్రాక్టును అప్పగించింది.

# 12.5 శాతం సుంకం తప్పదన్న ట్రంప్



అమెరికా: సుంకాల విధింపుపై వెనక్కు తగ్గని డొనాల్డ్ ట్రంప్ మరో కొత్త అస్త్రాన్ని తెరపైకి తెచ్చారు. ఈసారి యూఎస్ ట్రేడ్ యాక్ట్ -1974 సెక్షన్ 301ను ప్రయోగించారు. కార్మికుల వెట్టి చాకిరీతో ఉత్పత్తి చేసే వస్తువుల దిగుమతులను అడ్డుకునే నిబంధనలను సరిగా అమలుచేయని దేశాలపై 12.5 శాతం సుంకాన్ని విధించాలని ప్రతిపాదించారు. ఈ నిబంధనలు సరిగా లేని 60 దేశాల (భారత్ సహా) నుంచి అమెరికాకు దిగుమతయ్యే వస్తువులపై 12.5 శాతం సుంకం విధిస్తామని చెప్పారు. ఈ పరిణామంపై భారత్ తాజాగా స్పందించింది. అమెరికాతో చర్చలు జరుపుతున్నామని చెప్పింది. సుంకాలతో పాటు ఇతర అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయని భారత్ పేర్కొంది. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక ఒప్పందానికి సంబంధించిన చర్చలు కూడా జరుగుతున్నాయని చెప్పింది. ఈ మేరకు వాణిజ్య శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఫిబ్రవరి 7 నాటి సంయుక్త ప్రకటన ప్రకారం ఇరుదేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయని చెప్పింది. ప్రభుత్వ వర్గాల ప్రకారం, సెక్షన్ 301 సుంకానికి సంబంధించి అమెరికా వాణిజ్య ప్రతినిధి ఇప్పటికే పలు దేశాల పరిస్థితులను పరిశీలించారు. అయితే, ఈ సెక్షన్ పరిధిలోని కొన్ని భారత ఉత్పత్తులపై ఇప్పటికే అమెరికా మరో చట్టంలోని సెక్షన్ 232 కింద సుంకం విధిస్తోంది. దీంతో, వీటిపై మరోసారి సుంకం విధించే అవకాశం ఉండదు. ఇక వస్త్ర పరిశ్రమకు సంబంధించి మినహాయింపుల కోసం మరో వ్యవస్థ ఏర్పాటుపై కూడా చర్చలు జరుగుతున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రతిపాదన ప్రకారం, అమెరికా దిగుమతి చేసుకునే వస్త్రాల్లో కొన్నింటిపై తక్కువ సుంకం విధించే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రతిపాదనపై ఇంకా చర్చలు జరుగుతున్నాయని కూడా ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఈ అంశాలపై సంబంధిత వ్యక్తులు, సంస్థలు తమ అభిప్రాయాలను జూన్ 22 వరకూ అమెరికాతో పంచుకునే అవకాశం ఉంది. అనంతరం అమెరికా వాణిజ్య ప్రతినిధి మరోసారి ఈ అంశాలను పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటారు.

# సోషల్‌మీడియా కంటే ధూమపానం బెటర్

### డెన్మార్క్ ప్రధాని మెట్టే ఫ్రెడ్రిక్సన్




డెన్మార్క్: సోషల్ మీడియా ప్రభావంతో టీనేజర్లు, యువత పెడదారి పడుతున్న తీరుపై ఐరోపాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో డెన్మార్క్ ప్రధాని మెట్టే ఫ్రెడరిక్సన్ కీలక వ్యాఖ్యలు చేశారు. యువతకు సోషల్ మీడియాతో ఎంత నష్టం జరుగుతోందో సమాజం గుర్తించలేకపోతోందని ఆమె అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పిల్లల భద్రతపై జరిగిన ఒక సమావేశంలో తాజాగా ఆమె ఈ వ్యాఖ్యల చేశారు. 'సోషల్ మీడియా కంటే ధూమపానంతో ప్రమాదం తక్కువని నాకు అనిపిస్తుంటుంది. నేను ఈ కాలంలో పిల్లల్ని పెంచాల్సి వస్తే ఇదే చెబుతా' అని ఆమె అన్నారు. కానీ తాను ప్రస్తుతం ప్రధానిగా ఉన్నాను కాబట్టి ఇలాంటి వ్యాఖ్యలు చేయకూడదని కూడా చెప్పారు. 'మన తీరులో ఏదో తప్పు ఉంది. మనం ఇంకా పాత సమస్యలను తలుచుకుని భయపడుతున్నాం. ఇప్పుడు కొత్త సమస్య వచ్చి పడింది' అని సోషల్ మీడియాను ఉద్దేశిస్తూ ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, సోషల్ మీడియాతో ధూమపానాన్ని పోలిస్తే సమాజంలో తప్పుడు సంకేతాలు వెళతాయని కూడా అనేక మంది ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాతో పిల్లల జీవితాలు మారుతున్న తీరును పెద్దలు అర్థం చేసుకోలేకపోతున్నా రని డెన్మార్క్ ప్రధాని అన్నారు. పిల్లలు గంటలకు గంటలు సోషల్ మీడియాలో గడిపేసేలా కంపెనీలు ఒక వ్యవస్థను రూపొందించాయని అన్నారు. ఇది వారి ఎదుగుదల, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వినియోగంపై డెన్మార్క్ ఇప్పటికే కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. 15 ఏళ్లు దాటాకే సోషల్ మీడియాను వినియోగించేందుకు అక్కడ అనుమతిస్తారు.

### పశ్చిమాశియా ఉద్రిక్తతలతో

## చమురు ధరలకు రెక్కలు!

కువైట్: అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య ఘర్షణలు తీవ్రరూపం దాలుస్తూనే ఉన్నాయి. కువైట్‌లోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ఇటీవల క్షిపణి దాడులు జరగ్గా.. వాటికి తామే బాధ్యులమని ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ తాజాగా ప్రకటించింది. ఇరాన్‌లోని ఖేష్మ్ ద్వీపంపై ఇటీవల అమెరికా జరిపిన దాడులకు ప్రతీకారంగా ఈ చర్యలు చేపట్టినట్లు టెహ్రాన్ పేర్కొంది. అయితే ఇరాన్ చేపట్టిన దాడులతో తమకు పెద్ద నష్టమేమీ జరగలేదని అమెరికా, కువైట్ దేశాలు తెలిపాయి. ఇరాన్ నుంచి దూసుకొస్తున్న క్షిపణులు, డ్రోన్‌లను తమ వాయుసేన అడ్డు కుందని కువైట్ పేర్కొంది. అలాగే ఇరాన్ క్షిపణుల్లో ఏ ఒక్కటీ తమను చేరలేదని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. మరో వైపు ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య ఘర్షణలూ మరింత తీవ్రమయ్యాయి. దక్షిణ లెబనాన్‌లోని అల్-మర్వానియేపై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇద్దరు పిల్లలు సహా ఆరుగురు మృతిచెందినట్టు సమాచారం. ప్రతిగా సరిహద్దు సమీపంలో హెజ్‌బొల్లా చేపట్టిన డ్రోన్ దాడిలో నలుగురు ఇజ్రాయెల్ సైనికులు గాయపడ్డారు. గల్ఫ్‌లో పెరుగుతున్న అనిశ్చితి కారణంగా చమురు ధరలు మరో సారి ఎగబాకాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 97 డాలర్లకు పైగా పెరగగా, యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ బ్యారెల్‌కు 95 డాలర్లకు చేరువైంది.

# జపాన్‌లో మసీదు నిర్మాణం



జపాన్: జపాన్‌లోని కవాగోయి నగరంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఒక మసీదు వివాదానికి కారణమైంది. ఈ మసీదు ప్రారంభోత్సవానికి జపాన్‌లోని పాకిస్థాన్ రాయ బారి అబ్దుల్ హమీద్ హాజరుకావడం చర్చనీయాంశంగా మారింది. స్థానిక చట్టాల ప్రకారం అవసరమైన అనుమతులు లేకుండా మసీదు నిర్మాణం జరిగిందని జపాన్ అధికారులు స్పష్టం చేశారు. వివాదం నేపథ్యంలో జపాన్‌లోని పాకిస్థాన్ రాయబార కార్యాలయం ఆ ప్రాజెక్టుతో తమకు సంబంధం లేదని స్పష్టం చేసింది. దీనిపై స్పందించిన జపాన్ లోని పాకిస్థాన్ ఎంబసీ.. నిర్వాహకులు తమకు అన్ని అనుమతులు ఉన్నాయని తప్పుడు సమాచారం ఇచ్చి రాయబారిని నమ్మించారని స్పష్టం చేసింది. ఈ అక్రమ

### పాక్ కమ్యూనిటీకి రాయబార కార్యాలయం హెచ్చరిక

ప్రాజెక్ట్‌తో తమకు ఎలాంటి సంబంధం లేదని ప్రకటిస్తూ, జపాన్‌లోని పాకిస్థాన్ పౌరులందరూ స్థానిక చట్టాలను కచ్చితంగా గౌరవించాలని, ప్రార్థనా స్థలాల నిర్మాణంలో నిబంధనలు పాటించాలని కఠిన ఆదేశాలు జారీ చేసింది. కాగా, సైతామా ప్రిఫెక్చర్‌లోని కవాగోయిలో ఉన్న ఈ మసీదు, పర్వత అటవీ భూమిగా పరిగణించిన 4,500 చదరపు మీటర్ల స్థలంలో ఉంది. ఈ ప్రదేశం పట్టణీకరణ నియంత్రణ ప్రాంతం పరిధిలోకి వస్తుంది. ఇక్కడి స్థానిక అధికారుల నుంచి ప్రత్యేక అనుమతి మంజూరు చేస్తే తప్ప సాధారణంగా నిర్మాణం నిషిద్ధం.

### అమెరికాలో రోడ్డు ప్రమాదం..

## మధుయాష్కీ సతీమణికి గాయాలు



అమెరికా: కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ సతీమణి సుచి కారు ప్రమాదంలో గాయపడ్డారు. అమెరికాలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం. మధుయాష్కీ దంపతులు తమ కుమార్తె డా. గగనను ఎండీ కోర్సులో చేర్పించారు. అనంతరం వారిద్దరూ వేర్వేరు కార్లలో న్యూయార్క్‌కు వెళ్తుండగా సుచి ప్రయాణి స్తున్న కారు ప్రమాదానికి గురైంది. వర్షం కారణంగా ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో సుచి గౌడ్‌కు పక్క టెముకలు విరిగాయని వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె చికిత్స పొందుతూ కోలు కుంటున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ మధుయాష్కీ గౌడ్‌ను ఫోన్‌లో పరామర్శించారు.

# చరిత్ర సృష్టించిన ప్రజ్ఞానంద

## నార్వే చెస్ 2026 టోర్నీలో విజయం - ప్రపంచ నెం.1 కార్ల్‌సన్‌కు మరో షాక్



నార్వే: భారత యువ గ్రాండ్ మాస్టర్ ఆర్.ప్రజ్ఞానంద మరో సారి ప్రపంచ నెంబర్ వన్ చెస్ దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్‌కు షాకిచ్చాడు. నార్వే చెస్ 2026 టోర్నీలో క్లాసికల్ విభాగంలో కార్ల్‌సన్‌ను రెండోసారి ఓడించి చరిత్ర సృష్టించాడు. దీంతో ఈ ప్రతిష్టాత్మక టోర్నీలో ప్రపంచ నంబర్‌వన్ కార్ల్‌సన్‌ను రెండుసార్లు క్లాసికల్ గేమ్‌లో ఓడించిన తొలి భారత ప్లేయర్‌గా ప్రజ్ఞానంద అరుదైన ఘనత సాధించాడు. స్వదేశం లో వరుసగా రెండోసారి ఓటమి చవిచూడటంతో కార్ల్‌సన్ తీవ్ర నిరాశకు గురయ్యాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రజ్ఞానందతో కరచాలనం చేసి.. నిరాశతో అక్కడి నుంచి వెళ్లిపోయిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజా విజయంతో ప్రజ్ఞానంద 12 పాయింట్లతో మూడో స్థానానికి ఎగబాకి నార్వే చెస్ టైటిల్‌కు అత్యంత చేరువలో నిలిచాడు.

మరోవైపు టోర్నీలో ఇంకా రెండు రౌండ్లు మిగిలి ఉన్నప్పటికీ.. డిఫెండింగ్ ఛాంపియన్ కార్ల్‌సన్ టైటిల్ రేసులో వెనకపడ్డాడు. ఈ టోర్నీలో కార్ల్‌సన్ ఇప్పటివరకు నాలుగు క్లాసికల్ మ్యాచ్‌ల్లో ఓడిపోయాడు. అందులో రెండు ఓటములు ప్రజ్ఞానంద చేతిలోనే కావడం గమనార్హం. నార్వే చెస్ 2026 టోర్నీ పట్టికలో అమెరికా గ్రాండ్ మాస్టర్ వేస్లీ సో 14 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఫ్రాన్స్ స్టార్ ప్లేయర్ అలీరెజా ఫిరౌజా 13 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. భారత్‌కు చెందిన మరో ప్రపంచ ఛాంపియన్ గుకేశ్‌పై అలీరెజా క్లాసికల్ గేమ్‌లో గెలిచాడు. కాగా గుకేశ్‌కు ఇది టోర్నీలో మూడో క్లాసికల్ ఓటమి. ప్రస్తుతం అతడి ఖాతాలో 8 పాయింట్లు మాత్రమే ఉన్నాయి. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలిచినా గరిష్ఠంగా 14 పాయింట్లకే చేరుకోగలడు. దీంతో టైటిల్ ఆశలు దాదాపు ముగిసినట్లే అయితే ప్రజ్ఞానందకు మాత్రం టైటిల్ అవకాశాలు సజీవంగానే ఉన్నాయి. కార్ల్‌సన్‌ను అతడి సొంతగడ్డపై రెండుసార్లు ఓడించిన భారత యువ గ్రాండ్‌మాస్టర్ ఇప్పుడు నార్వే చెస్ కిరీట పోరులో బలమైన పోటీదారుడిగా అవతరించాడు. కాగా చివరి రెండు రౌండ్లు ఉత్కంఠభరితంగా మారనున్నాయి.

# ప్యాట్ కమిన్స్ సంచలన నిర్ణయం

## ఎస్ఆర్‌హెచ్ ఫ్యాన్స్‌కు బిగ్ షాక్



హైదరాబాద్: ఐపీఎల్ 2026లో సన్ రైజర్స్ హైదరాబాద్ చక్కటి ప్రదర్శన చేసింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో రాజస్థాన్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ క్రమంలో తదుపరి సీజన్ కోసం తమ ప్రణాళికలను సిద్ధం చేసుకోవడం ప్రారంభిం చింది. అయితే ఈ లోపే ఎస్ఆర్‌హెచ్ జట్టుకు భారీ షాక్ తగల నున్నట్లు తెలుస్తోంది.

ఆ జట్టు కెప్టెన్, ఆస్ట్రేలియా స్టార్ పేసర్ ప్యాట్ కమిన్స్ ఐపీఎల్ 2027 సీజన్ నుంచి తప్పుకునే అవకా శాలు ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై కమిన్స్ స్వయంగా చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఓ అంతర్జాతీయ మీడియాతో ప్యాట్ కమిన్స్ మాట్లాడుతూ 'వచ్చే ఏడాది నేను కచ్చితంగా ఒక టోర్నీకి దూరం కావాల్సి ఉంటుంది. అయితే అది నా దేశం తరపున ఆడే టెస్ట్ మ్యాచ్‌లు లేదా వన్డే ప్రపంచకప్ మాత్రం కాదు. సమయం వచ్చినప్పుడు నేను నా ఐపీఎల్ ఫ్రాంచైజీతో మాట్లాడి సరైన నిర్ణయం తీసుకుంటాను. ప్రస్తుతానికైతే నేనే ఏ విషయాన్ని ధ్రువీకరించలేను, ఎందుకంటే పరిస్థితులు మారవచ్చు లేదా గాయాల బారిన పడవచ్చు' అని కమిన్స్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. కమిన్స్ చేసిన ఈ వ్యాఖ్యలపై క్రికెట్ నిపుణులు పలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు 2027 అత్యంత కీలకం కానుంది. ఆ ఏడాది ఆస్ట్రేలియా జట్టు ప్రతిష్టాత్మకమైన యాషెస్ సిరీస్, బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ, వన్డే ప్రపంచకప్ 2027 ఆడాల్సి ఉంది. ఆస్ట్రేలియా టెస్ట్, వన్డే జట్లకు కెప్టెన్‌గా ఉన్న ప్యాట్ కమిన్స్.. దేశం తరపున ఈ పెద్ద టోర్నమెం ట్లన్నింటికీ అందుబాటులో ఉండటం కోసం ఐపీఎల్ 2027కు దూరం కావాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఆ ఉద్దేశంతోనే పై వ్యాఖ్యలు చేశాడని క్రీడా నిపుణులు అంటున్నారు.

## మూడో టీ20లో భారత్ ఓటమి

### సిరీస్ ఇంగ్లండ్ కైవసం

ఇంగ్లండ్: మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా భారత మహిళలతో జరిగిన నిర్ణయాత్మక ఆఖరి మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఘన విజయం సాధించింది. 6వికెట్ల తేడాతో టీమిండియాను చిత్తు చేసింది. దీంతో 2-1 తేడాతో ఇంగ్లండ్ సిరీస్ కైవసం చేసుకుంది. తొలుత టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. హర్మన్ ప్రీత్ కౌర్(56) హాఫ్ సెంచరీ తో చెలరేగింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ 18.3 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి ఆటను ముగించింది. ఇంగ్లండ్ బ్యాటర్లు అలిస్ క్యాప్సీ(82), హీథర్ నైట్(70) అదరగొట్టారు. వీరిద్దరూ కలిసి నాలుగో వికెట్‌కు 76 బంతుల్లో ఏకంగా 137 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దీంతో మ్యాచ్ పూర్తిగా ఏకపక్షంగా మారింది. భారత బౌలర్లలో అరుంధతీరెడ్డి 2, క్రాంతి గౌడ్ 2 వికెట్లు పడగొట్టారు. అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత మహిళలు.. నిర్ణీత 20 ఓవర్లలో 180 పరుగులు చేశారు. షెఫాలీ వర్మ(11), స్మృతి మంధాన(8) విఫల మయ్యారు. యాస్తిక భాటియా(32), జెమీమా రోడ్రిగ్స్(29), దీప్తి శర్మ(32) పర్వాలేదనిపించారు. కెప్టెన్ హర్మన్ ప్రీత్(56), రిచా ఘోష్(6) నాటౌట్‌గా నిలిచారు. ఇంగ్లండ్ బౌలర్లలో లారెన్ బెల్ 2, లిన్సీ స్మిత్, డీన్ తలొక వికెట్ పడగొట్టారు.

## 40 రోజులు.. 12 మ్యాచ్‌లు..

## న్యూజిలాండ్ పర్యటనకు టీమిండియా

ఢిల్లీ: భారత క్రికెట్ అభిమానులకు క్రేజీ న్యూస్. న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు 2026-2027అంతర్జాతీయ హోం సీజన్ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇందులో భారత్‌తో జరిగే సిరీస్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. అక్టోబర్ 22 నుంచి డిసెంబర్ 1 వరకు టీమిండియా.. న్యూజిలాండ్‌కు వెళ్లనుంది. ఇందులో భాగంగా ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టెస్ట్ మ్యాచ్‌ల్లో ఇరుజట్లు తలపడనున్నాయి. మొత్తం 3 ఫార్మాట్లు.. 40 రోజులు.. 12 మ్యాచ్‌లు.. భారత అభిమానులకు పండుగే పండుగ! అయితే న్యూజిలాండ్ చరిత్రలోనే ఇది అతిపెద్ద పర్యటన కావడం విశేషం. గతంలో ఏ దేశ క్రికెట్ జట్టు కూడా న్యూజిలాండ్ పర్యటనలో ఇన్ని మ్యాచ్‌లు ఆడలేదు. టీ20 సిరీస్‌లో భాగంగా అక్టోబర్ 22న తొలి టీ20, రెండో టీ20- అక్టోబర్ 24, క్రైస్ట్‌చర్చ్, మూడో టీ20- అక్టోబర్ 27, వెల్లింగ్టన్, నాలుగో టీ20- అక్టోబర్ 30, ఆక్లాండ్, ఐదో టీ20- నవంబర్ 1, హామిల్టన్‌లో జరుగుతాయి. వన్డే సిరీస్‌లో భాగంగా నవంబర్ 4న తొలి వన్డే, నవంబర్ 7న రెండో వన్డే- వెల్లింగ్టన్, నవంబర్ 10న మూడో వన్డే- హామిల్టన్, నవంబర్ 13న నాలుగో వన్డే- మౌంట్ మాంగనూయి, నవంబర్ 15న ఐదో వన్డే- మౌంట్ మాంగనూయి జరుగుతాయి. నవంబర్ 19 నుంచి టెస్టు సిరీస్‌లు ప్రారంభం కానున్నాయి.





## ఆ మ్యాచ్‌కే కాదు..

## టోర్నీ మొత్తానికి హైప్ తీసుకురండి

ఢిల్లీ: మరికొన్ని రోజుల్లో మహిళల టీ20 ప్రపంచ కప్2026 సంగ్రామం జరగనుంది. జూన్ 12 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో జూన్ 14న బర్మింగ్‌హామ్‌లో భారత్, పాకి స్థాన్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌పై క్రికెట్ అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేప థ్యంలో టీమిండియా వుమెన్స్ వైస్ కెప్టెన్ స్మృతి మంధాన అభిమానులు, మీడియాకు కీలక విజ్ఞప్తి చేసింది. కేవలం భారత్, పాక్ మ్యాచ్‌కే హైప్ క్రియేట్ చేయొద్దని, ఈ ప్రపంచ కప్ మొత్తానికి ఆదరణ దక్కేలా ప్రచారం చేయాలని కోరింది. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మూడవ టీ20ఐ అనంతరం జరిగిన పోస్ట్ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మంధాన మాట్లాడారు. 'కామన్వెల్త్ గేమ్స్ 2022లో భాగంగా బర్మింగ్‌హామ్ వేదికగా భారత్, పాక్ తలపడ్డాయి. ఆ మ్యాచ్ టిక్కెట్లన్నీ వేగంగా అమ్ముడయ్యాయి. కేవలం భారత్-పాకిస్థాన్ మ్యాచ్ గురించే కాకుండా ఈ టీ20 ప్రపంచకప్‌నకు కూడా ప్రచారం కల్పించా లని ఆశిస్తున్నాను. కేవలం ఒక మ్యాచ్‌కే మనం ప్రచారం కల్పిం చాల్సిన అవసరం లేదు. దానికి ఇప్పటికే చాలా ప్రచారం జరిగిం ది. చాలా మంది క్రికెట్ ప్రియులు ముందుకు వచ్చి మాకు మద్దతు ఇస్తారని నేను కచ్చితంగా అను కుంటున్నాను. వారి కోసం మేం మంచి ప్రదర్శన ఇవ్వగలమనే నమ్మకం ఉంది" అని మంధాన పేర్కొంది. టీ20 ప్రపంచ కప్ 2026లో గ్రూప్-ఎలో ఉన్న భారత్.. లీగ్ దశలో తొలి మ్యాచ్ పాకిస్థాన్‌తో ఆడనుంది. 17న నెదర్లాండ్స్, 21న దక్షిణాఫ్రికా, 25న బంగ్లాదేశ్, 28న ఆస్ట్రేలియాతో టీమిండియా తలపడనుం ది. ఇక, భారత జట్టు విషయానికొస్తే.. ఇటీవల ఇంగ్లాండ్‌తో జరిగిన మూడు టీ20ల సిరీస్‌ను 2-1తో చేజార్చుకుంది. అంత కుముందు, టీమిండియా దక్షిణాఫ్రికాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 4-1 తేడాతో ఓటమి చవిచూసింది.

# బోర్లా పడ్డ రోహిత్ శర్మ

ముంబై: ఇటీవల ఐపీఎల్ 2026 ముగిసింది. దీంతో టీమిండియా దృష్టి ఇప్పుడు అంతర్జాతీయ క్యాలెండర్‌పైకి మళ్లింది. భారత జట్టు అఫ్గనిస్తాన్‌తో మల్టీ ఫార్మాట్ సిరీస్‌లో తలపడనుంది. ఈ సిరీస్‌తో దాదాపు ఆరు నెలల తర్వాత స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు భారత జట్టు తరఫున పునరాగమనం చేయనున్నారు. ఇది ఇలా ఉంటే తాజాగా రోహిత్ శర్మకు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఈ వీడియోలో రోహిత్ శర్మ నడుస్తూ బ్యాలెన్స్ కోల్పోయి నేలపై బోర్లా పడ్డాడు. ఈ వీడియో ఇప్పటిదా లేక పాతదా అన్న విషయంపై మాత్రం స్పష్టత లేదు. అయినప్పటికీ రోహిత్ అభిమానులు మాత్రం ఆందోళన చెందుతున్నారు. ఈ ఘటనతో తమ అభిమాన ఆటగాడు అఫ్గనిస్థాన్ సిరీస్‌కు అందు బాటులో ఉంటాడా లేదా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోహిత్ ఐపీఎల్ 2026లో హ్యామ్‌స్ట్రింగ్ గాయంతో పలు మ్యాచ్‌లకు దూరంగా ఉన్నాడు. అయితే ఆడిన మ్యాచ్‌ల్లో మాత్రం తనదైన క్లాస్‌ను ప్రదర్శించి మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్‌లు ఆడాడు. రోహిత్, విరాట్ 2027 వన్డే ప్రపంచకప్ దృష్ట్యా అంతర్జాతీయ వన్డేల్లో కొనసాగుతున్నారు. ఆ సమయం వరకు ఫామ్‌లో ఉండి, ఫిట్‌నెస్ కాపాడుకుంటూ ఉంటేనే జట్టులో ఉంటారని సెలెక్టర్లకు వారిద్దరికి స్పష్టం చేశారు. ఈ మేరకే రో-కో అడుగులు వేస్తున్నా రు. అఫ్గనిస్థాన్, భారత్ మధ్య వన్డే మ్యాచ్‌లు ఈనెల 13, 17, 20 తేదీల్లో ధర్మశాల, లక్నో, చెన్నై వేదికలుగా జరుగనున్నాయి.

చైతన్య రథం సినిమా

గురువారం 4 జూన్ 2026 IX



మళ్లీ పెళ్లిపీటలెక్కనున్న

# ఆమిర్ ఖాన్

బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమిర్ ఖాన్ మరోసారి కొత్త జీవితాన్ని ప్రారంభించబోతున్నారు. 61 ఏళ్ల ఆమిర్ తన భాగస్వామి 47 ఏళ్ల గౌరీ స్ప్రాట్‌ను జులై 5న వివాహం చేసుకోబోతున్నట్లు సమాచారం. ముంబైలోని ఆమిర్ నివాసంలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలోఈ వేడుక చాలా సైలెంట్‌గా, ప్రైవేట్ రిజిస్టర్ మ్యారేజ్ రూపంలో జరగబోతోంది. తమ బంధాన్ని అధికారికం చేసుకోవాలని ఈ జంట ఇటీవలే నిర్ణయించుకుందని, ఇరు కుటుంబాల మద్దతుతో ఇప్పటికే వివాహ ఏర్పాట్లు కూడా ప్రారంభమయ్యాయని వారి సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఎలాంటి హంగు ఆర్భాటాలు లేకుండా కేవలం కుటుంబ సభ్యులు, కొద్దిమంది స్నేహితుల మధ్యే ఈ వేడుకను ముగించాలని వారు భావిస్తున్నారు. ఈ ప్రైవేట్ వివాహ వేడుకకు ఆమిర్ ఖాన్ మిత్రులైన బాలీవుడ్ సూపర్ స్టార్స్ సల్మాన్‌ఖాన్, షారుఖ్‌ఖాన్ కూడా హాజరయ్యే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాల్లో గట్టిగా ప్రచారం జరుగుతోంది.

గౌరీ స్ప్రాట్‌కు గత వివాహం ద్వారా క్విన్ అనే ఏడేళ్ల కుమారుడు ఉన్నాడు. ఆమె తాతగారైన ఫిలిప్ స్ప్రాట్ బ్రిటన్ సంతతికి చెందిన కమ్యూనిస్ట్. ఆయన 1920ల్లో భారతదేశానికి వచ్చి ఇక్కడి స్వాతంత్ర్య పోరాటంలో కూడా పాల్గొన్నారు. గత ఏడాది ముంబైలో జరిగిన తన ప్రీ-బర్త్‌డే వేడుకలో ఆమిర్ ఖాన్ మొదటిసారిగా గౌరీని మీడియాకు పరిచయం చేశారు. ఆమిర్ ఖాన్‌కు ఇది మూడో వివాహం కానుంది. ఆయనకు గతంలో రీనా దత్తాతో వివాహం జరగ్గా... వారికి జునైద్, ఇరా అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆ తర్వాత ఆయన దర్శకురాలు కిరణ్‌రావును వివాహం చేసుకోగా ఆజాద్ అనే కుమారుడు జన్మించాడు. ఆమిర్, కిరణ్‌రావు జంట 2021లో తమ విడాకులను ప్రకటించారు. ఇప్పుడు జులై 5న జరగబోయే రిజిస్టర్ మ్యారేజ్, చిన్న ఫ్యామిలీ గెట్-టుగెదర్ ద్వారా ఆమిర్, గౌరీ తమ వైవాహిక జీవితాన్ని ప్రారంభించనున్నారు.



# 'పెద్ది'కి పవన్ విషెస్

## బాబాయ్ పోస్ట్‌పై రామ్‌చరణ్ భావోద్వేగం

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ అభిమానులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న 'పెద్ది' చిత్రం మరికొద్ది గంటల్లో థియేటర్లలో గ్రాండ్ ప్రీమియర్స్‌తో సందడి చేయనుంది. ఈ క్రమంలో చిత్ర యూనిట్‌కు సినిమా పరిశ్రమతో పాటు రాజకీయ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ 'పెద్ది' చిత్ర బృందానికి ప్రత్యేకంగా ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఆయన తన సొంత నిర్మాణ సంస్థ 'పవన్‌కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్' అధికారిక సోషల్ మీడియా ఖాతా ద్వారా ఒక ప్రత్యేక వీడియోను పంచుకున్నారు. కొండగట్టు అంజనేయ స్వామి దివ్య ఆశీస్సులతో 'పెద్ది' సినిమా అన్ని ఆటంకాలను అధిగమించి బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించాలని పవన్‌కళ్యాణ్ ఆకాంక్షించారు. ఈ వీడియోలో రామ్‌చరణ్ చిన్నతనంలో బాబాయ్ పవన్‌కళ్యాణ్ ఆయన్ను ఆశీర్వదిస్తున్న ఒక అపురూపమైన ఫొటోను చేర్చడం మెగా అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. పవన్ సతీమణి అన్నా కొణిదెల కూడా 'పెద్ది' టీమ్‌కు బెస్ట్ విషెస్ తెలియజేస్తూ, ఈ చిత్రం భారీ విజయాన్ని అందుకోవాలని కోరుకున్నారు.

**మీ మద్దతు ఎంతో విలువైనది: రామ్‌చరణ్ కృతజ్ఞతలు**

బాబాయ్ పవన్‌కళ్యాణ్ పెట్టిన పోస్ట్‌పై రామ్‌చరణ్ అత్యంత భావోద్వేగంగా స్పందించారు. ఆ వీడియోను రీ-షేర్ చేస్తూ.. "మీ మాటలు నాకు, మా 'పెద్ది' చిత్ర బృందానికి కొండంత బలాన్నిచ్చాయి. మాపై మీకున్న అపారమైన ప్రేమకు, నిరంతర మద్దతుకు ప్రత్యేక కృతజ్ఞతలు" అంటూ చరణ్ ట్వీట్ చేశారు.

**ఢిల్లీ ఎపిసోడ్ మైండ్ బ్లోయింగ్.. జానీ మాస్టర్**

'పెద్ది' చిత్రంలో వచ్చే 'ఢిల్లీ ఎపిసోడ్' సినిమాకే ప్రధాన హైలైట్‌గా నిలుస్తుందని మొదటి నుంచీ టాక్ నడుస్తోంది. దీనిని నిజం చేస్తూ ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ సోషల్ మీడియా వేదికగా ఒక ఆసక్తికరమైన పోస్ట్‌ను షేర్ చేశారు. ఢిల్లీ నేపథ్యంలో సాగే ఈ ఎపిసోడ్ అద్భుతమైన ఎమోషన్స్, హై-వోల్టేజ్ మాస్ యాక్షన్ సీక్వెన్స్‌లతో ప్రేక్షకులకు పూనకాలు తెప్పించడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. డైరెక్టర్ బుచ్చిబాబు ఈ సన్నివేశాలను స్క్రీన్‌పై ఎంతో అద్భుతంగా, పవర్‌ఫుల్‌గా విజువలైజ్ చేశారని కొనియాడారు. ఈ భారీ ప్రాజెక్ట్‌లో భాగం కావడం తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తూ.. షూటింగ్ సమయంలో రామ్‌చరణ్‌తో కలిసి దిగిన లొకేషన్ ఫొటోలను జానీమాస్టర్ అభిమానులతో పంచుకున్నారు.







## 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు' నుంచి రెండో పాట

వడ్డే జిష్ణు సమర్పణలో వడ్డే క్రియేషన్స్ బ్యానర్ మీద వడ్డే నవీన్ హీరోగా, నిర్మాతగా రూపొందించిన చిత్రం 'ట్రాన్స్‌ఫర్ త్రిమూర్తులు'. కమల్ తేజ నార్ల దర్శకుడు. రీసెంట్‌గా విడుదలైన టీజర్, టా టా అనే సాంగ్‌తో సినిమాపై మంచి బజ్ క్రియేట్ అయ్యింది. అది బ్లాక్ బస్టర్ తర్వాత మేకర్స్ ఈ సినిమా నుంచి 'నువ్వే కదా..' అనే మరో సాంగ్‌ను ఎఫ్‌ఎం రేడియో స్టేషన్‌లో విడుదల చేశారు. కళ్యాణ్ నాయక్ సంగీత సారథ్యం వహిస్తున్న సినిమాలోని ఈ పాటను భాస్కరభట్ల రాయగా.. పీవీఎన్ఎస్ రోహిత్, హరిణి ఇవటూరి పాడారు. దినేష్‌కుమార్ కొరియోగ్రఫీ అందించారు. హీరో, హీరోయిన్ మధ్య ఉన్న ప్రేమ, అనురాగం, అనుబంధాలను తెలియజేసేలా ఈ పాట ఉంది.

## 'ది హార్ట్ ఆఫ్ ఇరుముడి' గ్లింప్స్ రిలీజ్



*కమర్షియల్ యాక్షన్‌కు భావోద్వేగాలను జోడిస్తూ రూపొందుతున్న 'ఇరుముడి' చిత్రానికి సంబంధించిన 'ది హార్ట్ ఆఫ్ ఇరుముడి' గ్లింప్స్‌ను తాజాగా విడుదల చేశారు. తండ్రీ-కూతుళ్ల మధ్య ఉన్న అనుబంధాన్ని ఎంతో సహజంగా, హృదయానికి హత్తుకునేలా ఈ గ్లింప్స్‌లో ఆవిష్కరించారు. మరో ప్రత్యేక ఆకర్షణ రవితేజ పాత్రలో కనిపించే ట్రాన్స్ఫర్మేషన్. అయ్యప్ప దీక్ష స్వీకరించిన తర్వాత ఆయన పాత్రలో చోటుచేసుకునే మార్పు ఎంతో హృద్యంగా చూపించారు. చివర్లో కనిపించే ఇరుముడి విజువల్స్ భావోద్వేగాన్ని మరింత పెంచి ప్రేక్షకుల మనసులను తాకాయి. రవితేజ తన మాస్ ఇమేజ్‌కు భిన్నంగా ఈ చిత్రంలో కనిపిస్తున్నారు. మాస్ స్వాగ్‌ను పక్కనపెట్టి ఎంతో అద్భుతంగా నటించారు. ఆయన బాడీ లాంగ్వేజ్, హావభావాలు పాత్రకు ప్రామాణికతను తీసుకొచ్చాయి. గ్లింప్స్‌లో కనిపించిన యాక్షన్ ఎలిమెంట్స్ మాస్ ప్రేక్షకులకు కూడా మంచి ట్రీట్ ఇవ్వనున్నాయని సూచిస్తున్నాయి.*




## "పెళ్ళైంది కాని NO కహాని"

శ్రీహరి హీరోగా నటిస్తున్న సినిమా "పెళ్ళైంది కాని NO కహాని". స్మిత హీరోయిన్‌గా నటిస్తోంది. మై3 సినిమాస్ బ్యానర్ నిర్మిస్తోంది. ఏడుకొండలు తాడిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్ర పోస్టర్‌ను హీరో రాజ్‌తరుణ్ లాంచ్ చేశారు. డైరెక్టర్ ఏడుకొండలు తాడిశెట్టి మాట్లాడుతూ.... మా "పెళ్ళైంది కాని NO కహాని" మూవీ షూటింగ్ కంప్లీట్ అయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. రెండు, మూడు రోజుల్లో సెన్సార్‌కు వెళ్తోంది. వచ్చే నెలలో చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. తెలుగు వారికి సంక్రాంతి పండుగ ఎంత సరదాగా ఉంటుందో, ఈ సినిమా కథాంశం కూడా అంతే సరదాగా ఉంటుంది. ఫ్యామిలీ ఆడియెన్స్ అంతా కలిసి మూవీ చూడొచ్చ'న్నారు.